

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మహబూబ్‌నగర్ fb.com/vaartha

Published from Mahabubnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

28-3-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 57 పేజీలు: 10+4 వెల: 6.50



సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల కేసులో హరీష్‌రావు మాజీ పిఎ సహా నలుగురు అరెస్టు 3లో

థాకరే శివసేన.. 16 మంది అభ్యర్థులు ప్రకటన 5లో


## కాంగ్రెస్ 8వ జాబితా విడుదల..

# 4 స్థానాలకు అభ్యర్థులు



న్యూఢిల్లీలో బుధవారం జరిగిన సిఇసి సమావేశంలో ఖర్గే, సోనియా, సిఎం రేవంత్, డిప్యూటీ సిఎం భట్టి తదితరులు

భువనగిరి: చామల కిరణ్ కుమార్‌రెడ్డి, నిజామాబాద్ జీవన్‌రెడ్డి, మెదక్: నీలం మధు, ఆదిలాబాద్ (ఎస్టీ): ఆత్రం సుగుణ

ఖమ్మం నుంచి ప్రియాంకగాంధీ పోటీ చేయాలని ప్రతిపాదన

ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి27:** తెలంగాణలో పోటీ చేసే కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థుల తుది జాబితాపై ఢిల్లీలో కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ బుధవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు తీవ్ర కసరత్తు చేసింది. ఈ సమావేశం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లి ఎఐసిసి జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ సీఈసీ సమావేశంలో పాల్గొన్నారు. దాదాపు నాలుగుస్థానాలకు అభ్యర్థులను ఎంపిక చేశారు. ఆదిలాబాద్(ఎస్టీ) నుంచి ఆత్రం సుగుణ, భువనగిరి నుంచి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, నిజామాబాద్ నుంచి ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి, మెదక్ నుంచి నీలం మధు పోటీ చేసేందుకు కేంద్ర ఎన్నికల కమిటీ ఒకే చేసింది. కాగా సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే లోక్‌సభ అభ్యర్థుల 8వ జాబితాను కాంగ్రెస్ అధిష్ఠానం బుధవారం రాత్రి ప్రకటించింది. 14 మందితో కూడిన జాబితాను



చామల కిరణ్ కుమార్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, నీలం మధు, ఆత్రం సుగుణ

విడుదల చేసింది. అందులో తెలంగాణలోని నాలుగు స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. మరో నాలుగు స్థానాలపై ఇంకా ఏకాభిప్రాయం రాలేదు. ప్రధానంగా ఖమ్మం స్థానంలో జిల్లాకు చెందిన మంత్రుల మధ్య మధ్య ఏకాభిప్రాయం రాకపోవడంతో అక్కడి నుంచి ప్రియాంక గాంధీ పోటీ చేయడమే పరిష్కారమని రాష్ట్ర అగ్ర నేతలు అధిష్ఠానం ముందు ప్రతిపాదన పెట్టినట్లు సమాచారం. ప్రియాంక >>2



బుధవారం హైదరాబాద్‌లో నూతన హైకోర్టు భవనానికి శంకుస్థాపన చేస్తున్న సుప్రీం సిజెఐ జస్టిస్ చంద్రచూడ్. చిత్రంలో హైకోర్టు సిజె అలోక్ ఆరాధే, తదితరులు

## ప్రజలకు మరింత చేరువగా న్యాయం

హైకోర్టులోన్లూ మౌలిక సౌకర్యాల కొరత

న్యాయవ్యవస్థ విలువలు పెంపొందించేలా సీనియర్లు కృషి చేయాలి

నూతన హైకోర్టు భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సిజెఐ జస్టిస్ చంద్రచూడ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి27:** ప్రజలకు న్యాయ సేవలు మరింత చేరువయ్యేలా మార్పులు రావాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ఆకాంక్షించారు. రాజేంద్రనగర్‌లో తెలంగాణ నూతన హైకోర్టు భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. నూతన హైకోర్టు భవనానికి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. >>2

## ఫోన్ ట్యాపింగ్‌లో చీకటి కోణం



ఓటుకు నోటు కేసు నుంచే ప్రముఖుల ఫోన్లు ట్యాపింగ్ అయినట్లు పోలీసులకు ఆధారాలు

కర్ణాటక నేతల ఫోన్లనూ వదలని వైనం

తెరవెనుక సూత్రధారుల్లో మాజీ డిజిపి సహా మరికొందరు నేతలు

విశ్రాంత అధికారులతో ట్యాపింగ్ యూనిట్

ప్రణీత్‌రావు ధ్వంసం చేసిన హార్డ్ డిస్కులలోని సమాచారాన్ని వెలికితీసేందుకు డిస్కులను అమెరికా, ఇజ్రాయిల్‌లకు పంపాలని నిర్ణయం?

రంగంలోకి సిబిఐ.. వెలుగులోకి వచ్చిన అక్రమాస్తులపై ఇడి నజర్!

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్‌ఐబి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మరిన్ని చీకటి కోణాలు వెలుగు చూడసాగాయి. ఎస్‌ఐబిలో మావోయిస్టులతో పాటు సంఘ విద్రోహకులను కట్టడి చేసేందుకు వున్న ఫోన్ ట్యాపింగ్ విభాగం ఓటుకు నోటు కేసు నుంచి ప్రముఖుల ఫోన్‌లను ట్యాపింగ్ చేసినట్లు ఈ కేసును విచారిస్తున్న పశ్చిమ మండల పోలీసులకు ఆధారాలు లభించినట్లు తెలిసింది. ఇదే సమయంలో ఎన్నికల వేళ కర్నాటకకు చెందిన కాంగ్రెస్ నాయకుల ఫోన్‌ల ను సైతం ఎస్‌ఐబి ఫోన్ ట్యాపింగ్ యూనిట్ అధికారులు ట్యాపింగ్ చేసి, రాజకీయ లబ్ధికి వాడుకున్నట్లు విచారణాధికారులకు ఆధారాలు లభించినట్లు తెలిసింది. ఈ గోల్‌మాల్ వెనుక మాజీ డిజిపి సహా మరికొందరు నేతల హస్తం వుందని విచారణాధికారులు భావిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ యూనిట్‌లో కొందరు మినహాయించి మెజారి టటీ అధికారులు పదవీ విరమణ చేసిన వారేనని పశ్చిమ మండల పోలీ సులు గుర్తించారు. మరోవైపు ఈ కేసులో కుట్రదారుగా అరెస్టయిన మాజీ డిఎస్‌పి దుగ్యాల ప్ర ణీత్‌రావు అలియాస్ ప్రణీత్ కుమార్ ధ్వంసం చేసిన హార్డ్ డిస్కులను, ఇత ర కంప్యూటర్ల ఉపకరణాలను సరిచేసి వాటిలోని సమాచారాన్ని తిరిగి రాబట్టేందుకు అమెరి కా, ఇజ్రాయిల్‌కు పంపాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఇక ఈ కేసు ను సిబిఐ నిశితంగా పరిశీలించసాగింది. ఇదే సమయంలో ఫోన్ ట్యాపింగ్ కేసులో కొందరు అధికారులు వందల కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించినట్లు తేలడంతో దీనిపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) సమాచారం సేకరిస్తోంద ని తెలిసింది. ఒకవేళ అవసరం అయితే అక్రమాస్తులపై సొంతంగా విచారించి నిందితులపై కేసులు నమోదు >>2

లిక్కర్ స్కాం కేసు:

## కేజ్రీవాల్‌కు హైకోర్టులో చుక్కెదురు

మధ్యంతర బెయిల్ నిరాకరణ



**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** లిక్కర్ స్కాంలో అరెస్టయి ఈడీ కస్టడీలో వున్న ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టులో ఊరట లభించలేదు. తన ను ఈడీ అరెస్టు చేయడాన్ని కేజ్రీవాల్ సవాల్ చేయడం తెలిసిందే. తన పిటిషన్‌ను అత్యవసరంగా విచారించి, వీలైతే కేసును కొట్టివేయాలని, అలా కుదరకుంటేవెంటనే మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని కేజ్రీవాల్ హైకోర్టును కోరడం విదితమే. దీనిపై ఈడీ తరపున అభ్యంతరాలువ్యక్తం అయ్యాయి. >>2








ఘటనా స్థలంలో దొరికిన డంప్

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

ఇద్దరు మహిళలు సహా ఆరుగురు మావోయిస్టులు మృతి

మృతులపై రూ.16లక్షల రివార్డు

అణిచివేతకు నిరంతర కూబింగ్: బస్తర్ రేంజ్ డిఐజి

**చర్ల, ప్రభాతవార్త:** ఛత్తీస్‌ఘడ్‌లో దండకారణ్యంలో మరోసారి తుపాకీ మోతలతో దద్దరిల్లింది. అక్కడి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి మావోయిస్టుల అణచి వేతనే లక్ష్యంగా పనిచేస్తుంది. అందులో భాగంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో నిత్యం కూంబింగ్ జరుగుతుంది. ఈ క్రమంలో అక్కడక్కడ ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. బీజాపూర్ జిల్లా బాసగూడ >>2

రుణమాఫీపై బ్యాంకులతో

## చర్చించాం

14 లక్షల రైతు కుటుంబాలకు మోసం

రుణమాఫీ గందరగోళం చేసిన బిఆర్‌ఎస్: సిఎం రేవంత్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి27:** గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం రుణమాఫీ పేరుతో రాష్ట్రంలో దాదాపు 14లక్షల రైతు కుటుంబాలను మోసం చేసిందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఇప్పుడు అధికారం పోయాక రైతులపై వల్లమాలిన ప్రేమను ఒలకబోస్తోందని తప్పుపట్టారు. గతంలో లక్ష రూపాయల వరకు పంట రుణాలు మాఫీ చేస్తామని చెప్పి అధికారం చేపట్టిన బిఆర్‌ఎస్ రుణమాఫీపై రకరకాల కొర్రీలు పెట్టిందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. అయిదేండ్ల పాటు మాటలతోనే మభ్యపెట్టిందని, తొలి ఏడాది రూ.25వేల వరకు,రెండో ఏడాది రూ.50వేల వరకు నాలుగో ఏడాది రూ.75వేల వరకు ఎన్నికలకు ముందు రూ.9999 వరకు నాలుగు విడతలుగా రుణమాఫీకి అప్పుడప్పుడు నిధులు విడుదలచేసి రైతులను ఊరించిందన్నారు. రాష్ట్రంలో మొత్తం 40.66 లక్షల మంది రైతులకు రూ.25,916 కోట్లు మాఫీ చేయాల్సి ఉండగా, కుటుంబ సభ్యుల్లో ఒకరికి మాత్రమే వర్తిస్తుందని కొర్రీ పెట్టి లబ్దిదారుల సంఖ్యను కుదించిందన్నారు. దీంతో 36.68లక్షల మంది రైతులకు రూ.20,141 కోట్లు మాఫీ చేయాలని బ్యాంకర్లు లెక్కలు తేల్చారని తెలిపారు. అయిదేండ్ల పాటు వంతుల వారీగా రుణమాఫీ నిధులు విడుదల చేసిన అప్పటి ప్రభుత్వం చివరకు కేవలం 23లక్షలమంది రైతులకు రుణమాఫీ చేసింది. లక్ష రూపాయలు రుణం ఉన్న రైతులందరినీ మోసం చేసిందని, ఒకరిద్దరు కాదు దాదాపు 14లక్షల మంది రైతులకు రుణమాఫీ సొమ్ము ఎగవేసిందన్నారు. దాదాపు రూ.7,140.49 కోట్లు రైతుల రుణమాఫీ డబ్బును ఇతర పనులకు,కాంట్రాక్టర్లకు మళ్లించుకుందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన మాట >>2



కేజ్రీవాల్ అరెస్టుకు నిరసనగా బుధవారం న్యూఢిల్లీలో ఆందోళన చేస్తున్న ఆప్ ఎమ్మెల్యేలు, నాయకులు

# ప్రజలకు మరింత చేరువగా న్యాయం

>> బ్రిటీష్ కాలంలో కోర్టు లు సార్వభౌమత్వాన్ని కలిగి ఉండేవని, మారిన కాలంతో పాటు కోర్టుల్లోనూ మార్పులు వస్తు న్నాయన్నారు. యువత వేగంగా మార్పులు కోరుకుంటోందన్నారు. కింది కోర్టుల్లోనే కాదు, హైకోర్టుల్లోనూ మౌలిక సౌకర్యాల కొరత ఉందన్నారు. కొత్త హైకోర్టు కోసం చొరవ తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం, హైకోర్టు సీజేను అభినందిస్తున్నానని తెలిపారు. నూతన భవనంలో స్త్రీలు,దివ్యాంగుల వంటి విభిన్న వర్గాలకు సౌకర్యాండాలని పేర్కొన్నారు. న్యాయవ్యవస్థ విలువలు పెంపొందించేలా సీనియర్లు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సాంకేతిక యుగంలో కోర్టు కార్యకలాపాలకు ఇంటర్నెట్‌ను వాడుకోవాలని, ఇటీవల ఈ-కోర్టు పథకంలో భాగంగా పలు చోట్ల ఈ-సేవా కేంద్రాలు ఏర్పాటయ్యాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి.ఎస్.నర్సింహా, జస్టిస్ పివి సంజయ్ కుమార్, హైకోర్టు సీజే అలోక్ అరాధే పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు పేర్కొన్నారు. ప్రస్తుత హైకోర్టు భవనం శిథిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో సకల హంగులతో 100 ఎకరాల్లో రాజేంద్రనగర్‌లో భవన నిర్మాణం చేపట్టనున్నారు. హైకోర్టుకు కేటాయించిన స్థలంలోఆధునిక వసతులతో హైకోర్టు భవనంతో పాటు జడ్జీలకు నివాసాలను కూడా నిర్మించనున్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పాటైన తర్వాత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధేతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా హైకోర్టు కొత్త భవనానికి భూమిని కేటాయించేందుకు రేవంత్‌రెడ్డి అంగీకరించారు. ఆ వెంటనే అధికారులు రంగంలోకి దిగారు. ఈ క్రమంలోనే న్యాయశాఖ,హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ భూమి కేటాయింపు కోరుతూ లేఖ రాశారు. ఇందులో భాగంగా కొత్త హైకోర్టు నిర్మాణం కోసం ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం బుద్వేల్‌లోని వ్యవసాయ,ఉద్యాన విశ్వవిద్యాలయానికి చెందిన 100 ఎకరాలను కేటాయిస్తూ ప్రభుత్వం డిసెంబర్‌లో ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టును నూతన భవనంలోకి తరలించిన తర్వాత పాత కోర్టు భవనాన్ని చారిత్రక కట్టడంగా పరిరక్షిస్తూ సివిల్ కోర్టు అవసరాలకు వినియోగించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. పాతబస్తీలోని ప్రస్తుత భవనంలో 104 ఏళ్లుగా హైకోర్టు కొనసాగుతోంది. ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ నిర్మించిన ఈ భవనంలో 2009లో అగ్నిప్రమాదం జరిగింది. అప్పటి నుంచే కొత్త భవనం నిర్మాణం కోసం చర్చ,ప్రతిపాదనలు మొదలయ్యాయి. అప్పట్లో బుద్వేల్‌తో పాటు చంచల్‌గూడ సమీపంలోని ప్రింటింగ్ ప్రెస్,సోమాజిగూడ,హైటెక్ సిటీ తదితర ప్రాంతాల్లో స్థలాల పరిశీలన జరిగింది. అయితే ప్రస్తుతం కేటాయించిన స్థలంలో ఆధునిక వసతులతో హైకోర్టు భవనంతో పాటు న్యాయమూర్తులకు నివాస సముదాయాన్ని కూడా నిర్మించనున్నారు. మరోవైపు వ్యవసాయ,ఉద్యాన విశ్వవిద్యాలయాల భూముల్లో హైకోర్టు భవనం నిర్మించడానికి జారీ చేసిన జీవోను వెంటనే రద్దు చేయాలని వ్యవసాయ వర్సిటీ విద్యార్థులు,ఆందోళనలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. వర్సిటీ భూముల్లో కోర్టు భవనం నిర్మించడం ద్వారా అరుదైన వృక్షసంపద, బయోడైవర్సిటీ,పక్షులు,జంతువుల ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుదంని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ప్రభుత్వం అవేమీ పట్టించుకోకుండా వ్యవసాయ,ఉద్యాన విశ్వవిద్యాలలయ పరిధిలోనే 100ఎకరాల భూమి కేటాయించగా, నూతన హైకోర్టు భవన నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది.

# ఎన్‌కౌంటర్

>> పోలీసు స్టేషన్ పరిధిలోని చీపురుబట్టి గ్రామ అటవీ ప్రాంతంలో బుధవారం మధ్యాహ్నం మావోయిస్టులకు భద్రతా బలగాల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురు కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు ఉండగా అందులో ఇద్దరు మహిళలు ఉన్నారు. మృతిచెందిన మావోయిస్టు మృతదేహాలను పోలీసులు గుర్తించారు.

మృతుల్లో పిఎల్‌జిఎ 10వ నెంబర్ ప్లాటూన్ డిప్యూటీ కమాండర్ పూనెం నగేష్ ఉన్నాడు. ఇతని తలపై రూ.5 లక్షల రివార్డు ఉంది. వెట్టి సోని(నగేష్ భార్య) ఆమె తలపై రూ.2 లక్షల రివార్డు ఉంది.

కొవాసి గంగి ఏరియా కమిటీ సభ్యుడు సిఎన్ఎం అధ్యక్షుడు అతని తలపై రూ.5 లక్షల రివార్డు ఉందని పూనెం అయితు పిఎల్‌జిఎ పదవ ప్లాటూన్ సభ్యుడు ఇతని తలపై రూ.2 లక్షల రివార్డు, ఒయం సుక్కా స్మాల్ యాక్షన్ టీం కమాండర్ ఇతని తలపై రూ.లక్ష రివార్డు, మోకా నుప్పో మిలీషియా సెక్షన్ కమాండర్ రూ.లక్ష రివార్డు ఉంది. మృతులపై మొత్తం రూ.16 లక్షల రివార్డు ఉందని ఛత్తీస్ ఘడ్ పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. ఇంకా 9ఎంఎం పిస్టల్ రెండు, కార్బన్ ఒకటి 12, బోర్ గన్ ఒకటి, లోడెన్ గన్ రెండు, వైర్ లెస్ సెట్లు, మావోయిస్టులు రోజువారి ఉపయోగించే సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని, ఎన్ కౌంటర్ ఘటనకు సంబంధించి బాధ్యతలు నిర్వహిస్తున్న దంతెవాడ రేంజి డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కమ్లోచన్ కస్యప్, ఇంచార్జి డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్(సిఆర్‌పిఎఫ్) వికాష్ కటారియా, బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్‌లు మీడియా వెల్లడించారు.

బస్తర్ ప్రాంత ప్రజలకు శాంతి భద్రతలతో పాటు మెరుగైన జీవనం అందించడమే తమ లక్ష్యం అని బస్తర్ రేంజ్ డీఐజీ సుందర్‌రాజ్ అన్నారు.

బీజాపూర్ ఎన్‌కౌంటర్ తరువాత మీడియాతో మాట్లాడారు. ఆదివాసీ ప్రజలకు విద్యా, వైద్యంతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని అన్నారు. ఈ ప్రాంతంలో హింసాత్మక సంఘటనలు ఆగే వరకు పోరు నిరంతరం సాగుతుందని ఇక్కడి ప్రజల ప్రాణ ఆస్తులు కాపాడి వారికి మెరుగైన శాంతి భద్రత సమగ్ర అభివృద్ధి పర్యావరణాన్ని కాపాడుతామని ఆయన వెల్లడించారు.

# ట్యాపింగ్‌లో చీకటి కోణం

>> చేయాలని ఈడీ భావిస్తున్నట్లు సమాచారం. రాష్ట్రంలో రాజకీయంగా ప్రకంపనలు రేపుతోన్న ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ప్రముఖుల మెడకు ఉచ్చులా బిగుసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ కేసు లో ఇప్పటి వరకు ఎస్ఐబి మాజీ డిఎస్‌పి ప్రణీత్‌రావుతో పాటు అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నలను పోలీసులు అరెస్టు చేయడం తెలిసిందే. ఇందులో ప్రణీ త్‌రావు నుంచి అతను ధ్వంసం చేసిన కంప్యూటర్ల ఉపకరణాలతో పాటు హార్డ్ డిస్క్‌లను జప్తు చేయడం విదితమే. ప్రణీత్‌రావును వారం రోజుల పాటు కస్టడీలోకి తీసు కుని విచారించగా ఇతనితో కలిసి భుజంగరావు, తిరుపతన్నలను ఐదు రోజుల పాటు విచారించాలని పోలీసులు భావించి దీనిపై కోర్టులో కస్టడీ పిటిషన్ వేశారు. ఈ కే సులో ఎ1గా నాటి ఎస్ఐబి బాస్ ప్రభాకర్‌రావును సహ నిందితులుగా అప్పటి టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు, మీడయా అధిపతి శ్రవణ్, అదనపు ఎస్‌పిలు భుజంగరావు, తిరుపతన్నలను చేర్చారు. వీరితో పాట మరికొందరు నిందితులుగా వున్నారని చెబుతున్నారు. ఈ మరికొందరిలో ఇప్పుడు మాజీ డిజిపితో పాటు అప్పట్లో బి ఆర్ఎస్ సర్కారులో చక్రం తిప్పిన కొందరు మంత్రులు, ఇతర ముఖ్యులు వుండే అవకాశాలున్నాయి. ఇక ఈ కేసును విచారిస్తున్న పశ్చిమ మండల పోలీసులకు తవ్వుతు న్న కొద్దీ కొత్త విషయాలు వెలుగు చూడసాగాయి. వాస్తవానికి ఎస్ఐబిలోని ఫోన్ ట్యాపింగ్ విభాగం కేవలం మావోయిస్టులతో పాటు సంఘ విద్రోహకుల ఫోన్‌లను ట్యా పింగ్ చేయాల్సి వుంది. అదికూడా దీనిపై నియమించబడిన కమిటీ ముందస్తు అనుమతితోనే చేయాల్సి వుంది. కానీ ఎస్ఐబి అధికారులు ఎవరి అనుమతి లేకుండా ఇ ష్టానుసారం వ్యవహరించి వేలాది ఫోన్‌లను ఏళ్ల తరబడి ట్యాపింగ్ చేసినట్లు పోలీసుల విచారణలో తేలిందని సమాచారం. ఓటుకు నోటు కేసు కూడా ఫోన్ ట్యాపింగ్ వల్లే వెలుగుచూసిందని పోలీసులు గుర్తించారని తెలిసింది. అప్పట్లో టిడిపి నేతగా వున్న రేవంత్ రెడ్డి ఈ కేసులో ఎసిబికి పట్టుబడడం తెలిసిందే. ఈ కేసుపై అప్పట్లో నే అనుమానాలు రాగా ఇదంతా ఫోన్ ట్యాపింగ్ కారణంగానే పోలీసులు పక్కా సమాచారం సేకరించి రేవంత్ రెడ్డి కదలికలపై నిఘా వుంచి పట్టుకున్నట్లు తాజా విచా రణలో తేలిందని సమాచారం. దీంతో పాటు ఆ తరువాత ఎన్నికల వేళ, అనంతర కాలంలో హవాలా నగదు పట్టుబడడం, ప్రతిపక్షల నేతల ఇళ్లలో దొరికిన డబ్బులన్నీ ఫోన్ ట్యాపింగ్ వల్లే సాధ్యమయ్యిందని, ఇందులో అప్పటి పోలీసుల ఘనత ఏమీలేదని ఈ కేసును విచారిస్తున్న పశ్చిమ మండల పోలీసులకు ఆధారాలు లభించినట్లు తెలిసింది. దీని తరువాత అసెంబ్లీ ఎన్నికలకు ఏడాది ముందుగానే ప్రతిపక్ష నేతల ఫోన్‌లతో పాటు అధికార పార్టీతో విబేధించిన నేతలు, బ్యూరోక్రాట్ల నంబర్లను ఎస్ఐ బి ఫోన్ ట్యాపింగ్ యూనిట్ ట్యాపింగ్ చేసినట్లు పోలీసులకు ఆధారాలు లభించాయని తెలిసింది. వీరితో పాటు బడా వ్యాపారులను జిరో వ్యాపారం చేసే కొందరి ఫో న్‌లను పక్కాగా ట్యాపింగ్ చేసి వారిని బెదిరించి వందల కోట్ల రూపాయలు దండుకున్నట్లు పోలీసులు గుర్తించారని తెలిసింది. ఇలా సంపాదించిన సంపాదనతో ఎస్ఐ బికి చెందిన నాటి కొందరు అధికారులు దండిగా అక్రమాస్తులను కూడ బెట్టినట్లు తెలిసింది. వీటిని ఈ కేసును విచారిస్తున్న పశ్చిమ మండల అధికారులు గుర్తించారని తెలిసింది. ఈ క్రమంలోనే కర్నాటకకు చెందిన రాజకీయ నాయకుల ఫోన్‌లను కూడా ట్యాపింగ్ చేసినట్లు తేలింది.

**తెరవెనుక సూత్రధారుల్లో మాజీ డిజిపి సహా మరికొందరు నేతలు**

ఇదిలావుండగా ఈ గోల్‌మాల్ వెనుక ఒక మాజీ డిజిపి హస్తం వుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే విషయాన్ని బిజెపి నేత రఘునందన్‌రావు బుధవారం డిజి పి రవి గుప్తాకు ఫిర్యాదు చేస్తూ ఫోన్ ట్యాపింగ్‌లో ఎవరు వున్నా వదల కూడదని కోరారు. రఘునందన్ రావు ఫిర్యాదు ఎలావున్నా ఈ కేసుపై విచారణ చేస్తున్న పో లీసులు దీని వెనుక అప్పట్లో కీలక హోదాలో వున్న కొందరు ఉన్నతాధికారులతో పాటు నాటి మంత్రులు, ఇంకొందరు కీలక నేతలు వున్నట్లు ఆధారాలు సేకరించినట్లు తెలిసింది. ఈ క్రమంలో గోల్‌మాల్ వ్యవహారంలో వీరికి కూడా ప్రతిఫలం ముట్టి వుంటుందని విచారణాధికారులు భావిస్తున్నారు. దీనిపై మరింత సమాచారం సేకరిం చసాగారు. మరోవైపు ఎస్ఐబిలో పదవిలో వున్న అధికారులకంటే పదవీ విరమణ చేసిన వారే అధికంగా వుండడం గమనార్హం. ఇందులో గతంలో పదవీ విరమణ చే సిన ఒక డిఐజి, ముగ్గురు ఎస్‌పిలు, ఐదుగురు అదనపు ఎస్పీలు, ఐదుగురు డిఎస్‌పిలు వుండేవారని సమాచారం. వీరంతా నాటి ఎస్ఐబి బాస్ ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకు ప్రణీత్ రావు టీంలో వుండేవారని తెలిసింది. ఈ బృందంలో మొత్తం 38 మంది వుండేవారని తెలిసింది. ప్రణీత్‌రావు వెంట నిరంతరం పది మంది అధికా రులు వుండేవారని తెలిసింది. వీరి హయాంలోనే ఫోన్ ట్యాపింగ్ యూనిట్ పనిచేసేదని తెలిసింది. కాగా ఈ కేసులో ప్రణీత్‌రావు ధ్వంసం చేసిన హార్డ్ డిస్క్‌లతో పా టు ఇతర ఉపకరణాలు తిరిగి పనిచేసేలా చూసి, వాటిలోని సమాచారాన్ని వెలికి తీసేందుకు డిస్క్‌లను అమెరికా, ఇజ్రాయిల్‌లకు పంపాలని ఉన్నతాధికారులు నిర్ణయి ంచారు. మరోవైపు ఈ కేసును సిబిఐ నిశితంగా పరిశీలిస్తోందని తెలిసింది. ఇదే సమయంలో ఈ కేసులో వందల కోట్ల రూపాయలు అక్రమాస్తుల అంశం తెరమీదకు రావడంతో ఈడీ కూడా సమాచారం సేకరిస్తోందని తెలిసింది. ఈ కేసులో ఇప్పటికే ఎసిబి రంగంలో దిగగా సిబిఐ, ఈడీ కూడా ప్రవేశిస్తే విచారణలో మరిన్ని కొత్త వి షయాలు వెలుగుచూసే వీలుంది.



నాగపూర్‌లో బుధవారం ఎంపి అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు ర్యాలీగా వెళ్తున్న కేంద్ర మంత్రి గడ్కరి. చిత్రంలో మహారాష్ట్ర డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ తదితరులు

# 4 స్థానాలకు అభ్యర్థులు

>> గాంధీని తెలంగాణ నుంచి గెలిపించుకోవడం వల్ల తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు రుణం తీర్చుకున్నట్లు అవుతుందని నేతలు అభిప్రాయపడుతున్నారు. కాగా ఈనెల 30న కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం ఉన్నందున ఆ రోజు భువనగిరి నుంచి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని పోటీ చేయించాలని సిఎం రేవంత్‌రెడ్డి పట్టుబడుతుండగా, కోమటిరెడ్డి బ్రదర్స్ అభ్యంతరాలు చెబుతున్నట్లు తెలుస్తోంది. గతంలో కోమటిరెడ్డి వెంకటర్‌రెడ్డి(మంత్రి), కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి భువనగిరి నుంచి ప్రాతినిధ్యం వహించిన వారే.

చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి టిక్కెట్ ఇస్తే, రాజగోపాల్‌రెడ్డికి రాష్ట్ర మంత్రి పదవి ఇవ్వాలని కోమటిరెడ్డి బ్రదర్స్ నుంచి వత్తిడి ఉన్నట్లు సమాచారం. కోమటిరెడ్డి బ్రదర్స్‌తో చర్చించిన తర్వాతే చామల కిరణ్‌రెడ్డి పేరును ఒకే చేసినట్లు సమాచారం. వరంగల్ నుంచి దొమ్మాట సాంబయ్య పేరు ఇంకా ఒకే కాలేదని తెలుస్తోంది. కరీంనగర్ నుంచి పోటీకి అభ్యర్థుల ఎంపికలో తుది నిర్ణయానికి రాలేదని సమాచారం. హైదరాబాద్ నుంచి టెన్నీస్ స్టార్ సానియా మిర్జా పేరును ప్రతిపాదించే అవకాశం ఉందని సమాచారం.

ఆమె పేరును ప్రముఖ క్రికెటర్,మాజీ ఎంపీ అజారుద్దీన్ సూచించారని తెలుస్తోంది. మొత్తంగా ఖమ్మం,కరీంనగర్,వరంగల్,హైదరాబాద్ స్థానాలకు అభ్యర్థిత్వాలు పెండింగ్‌లో ఉన్నాయి. కాంగ్రెస్ ఇప్పటి వరకు ప్రకటించిన మూడు జాబితాల్లో తెలంగాణలో తొమ్మిది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. కాగా, సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డి ఢిల్లీ నుంచి తిరిగి హైదరాబాద్‌కు చేరుకున్నారు.

## వారం - వర్జ్యం

తేది: 28-03-2024,గురువారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం,
శిశిర ఋతువు, బహుళ పక్షం,
తదియ సా 6:58 , స్వాతి సా 6:37,
వ,రా 12:41 -2:25,
దు:ఉ 10:19 -11:08,2) మ 3:12-4:01,
శుభసమయం ఉ.7:45-8:20,
రాహుకాలం - మ . 01:30-3:00 వరకు.

## వార్తాఫలం

**మేషం**:సన్నిహితుల నుంచి ముఖ్య విషయాలను గ్రహిస్తారు. కొత్త పెట్టుబడులు లాభిస్తాయి.

**వృషభ**:పనులు సకాలంలో పూర్తిచేస్తారు.పరీక్షల్లో విజయం సాధిస్తారు.

**మిథునం**: ఋణవత్తిడుల నుండి బయటపడటానికి తగిన ప్రయత్నాలు చేస్తారు.

**కర్కాటకం**: రాజకీయాల వైపు ఆలోచన మారుతాయి. కొత్త పరిచయాలు పెరుగుతాయి.

**సింహం**:కళల పట్ల ఆకర్షణ కలుగుతుంది.పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు.

**కన్య**: చర్చాగోష్ఠిలో పాల్గొంటారు. ఆరోగ్యం మందగిస్తుంది. ధన లాభం

**తుల** : మీలోని నైపుణ్యం వెలుగులోకి వస్తుంది. క్రయవిక్రయాలలో స్వల్ప లాభాలు .

**వృశ్చికం**:ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తి చేస్తారు.వాహన కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు**: శ్రమ మీది ఫలితం వేరొకరిది. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**మకరం** :ఋణాలు కొంత వరకు తీరుస్తారు. కాలనీకి అనుగుణం పని చేస్తారు.

**కుంభం**:సంతానం నుండి కీలక సమాచారం అందుతుంది. వాళ్ళ అభివృద్ధి మీదిగా భావిస్తారు .

**మీనం**: అధిక ఆలోచనలు శ్రయస్కరం కాదు. యోగ చేయండి. పోటీ పరీక్షల్లో విజయం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# హైకోర్టులో చుక్కెదురు

>> లిక్కర్ స్కాంలో కేజ్రీవాల్ కుట్రదారుగా ఈడీ అధికారులు కోర్టుకు తెలిపారు. కేజ్రీవాల్ పిటిషన్‌ను విచారణకే అర్హతకాదని, ఆయనకు మధ్యంతర బెయిల్ కూడా ఇవ్వకూడదని వారు కోరారు. దీని పై విచారించిన హైకోర్టు కేజ్రీవాల్‌కు ఇప్పటికిప్పుడు మధ్యంతర బెయిల్‌ను ఇవ్వడం కుదరదని పేర్కొనడంతో పాటు ఈ కేసులో ఈడీ అధికారులకు నోటీసులు జారీ చేసి ంది. ఈ అంశంపై ఏప్రిల్ రెండవ తేదీలోగా కౌంటర్ దాఖలు చేయాలని ఈడీ అధికారులను ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. దీనిపై తదుపరి విచారణను ఏప్రిల్ మూడవ తేదికి వాయిదా వేసింది. ఈ కేసులో ఈడీ తరపున సోలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు, కేజ్రీవాల్ తరపున సుప్రీం కోర్టు సీనియర్ అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు.

# బ్యాంకులతో చర్చించాం

>> ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2లక్షల వరకు పంట రుణాల మాఫీకి కట్టుబడి ఉందన్నారు. గతంలో జరిగిన తప్పులు జరగకుండా అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేసే ప్రతిపాదనలపై మొదటి వంద రోజుల్లోనే కసరత్తు మొదలు పెట్టామన్నారు. ఫిబ్రవరి 23న మేడారం సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న సందర్భంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి త్వరలోనే రైతులకు శుభవార్త చెపుతామని ప్రకటించిన విషయం సిఎం కార్యాలయం గుర్తు చేసింది. రూ.2లక్షల రుణమాఫీపై బ్యాంకర్లతో చర్చలు జరుగుతున్నాయని సిఎం రేవంత్ పేర్కొన్న విషయం తెలిసిందేనని సిఎం కార్యాయం పేర్కొంది.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:27/03/24

DAY - SINGAM SERIES Dr No:232
1st Prize Rs.100000/- 268834
2nd Prize Rs.7000/- 81171
3rd Prize Rs.3500/-
24241 43397 53636 53754 54678
58844 59107 64592 94005 99777
4th Prize Rs.200/-
1936 2791 3997 4063 4543 4657 5808
6660 7799 9971
5th Prize Rs.100/-
0883 0976 3184 5736 5797 5903 6360
7019 7525 8405
6th Prize Rs.50/-
0035 1457 3037 4559 6244 8039 9273
0348 1616 3175 4577 6488 8102 9274
0425 1687 3187 4584 6498 8154 9347
0667 1719 3217 4653 6537 8226 9413
0687 1780 3250 4699 6791 8279 9487
0737 1834 3261 4758 6878 8432 9555
0847 1861 3510 4773 6953 8499 9614
0889 1935 3563 4904 7283 8648 9708
0970 2093 3572 4931 7479 8861 9772
1074 2213 3829 5263 7696 8886 9894
1082 2513 4052 5340 7753 8889
1101 2528 4242 5378 7832 8934
1117 2552 4305 5398 7920 9056
1238 2610 4347 5491 7968 9144
1398 2940 4416 5943 7991 9214

DAY - KUIL SERIES Dr No:232
1st Prize Rs.100000/- 168775
2nd Prize Rs.7000/- 00399
3rd Prize Rs.3500/-
08437 11213 17109 21765 22374
45926 67985 71223 89689 97792
4th Prize Rs.200/-
1465 1807 4573 4703 5258 5836 6937
6986 7464 7817
5th Prize Rs.100/-
1025 1266 4177 5221 5781 6332 7542
9273 9428 9750
6th Prize Rs.50/-
0045 1631 2889 4272 5532 7201 8786
0416 1683 2906 4308 6018 7288 8911
0421 1733 3135 4329 6131 7423 9183
0655 1993 3250 4353 6300 7597 9220
0834 2001 3404 4367 6361 8157 9355
0854 2126 3424 4478 6406 8230 9419
0888 2205 3522 4702 6636 8327 9490
0928 2296 3652 4764 6658 8383 9604
0962 2350 3663 4791 6850 8474 9620
0967 2373 3930 4927 6974 8565 9820
1217 2404 3997 5156 6987 8570
1249 2409 4140 5244 7031 8619
1287 2470 4141 5306 7104 8632
1531 2847 4165 5336 7151 8665
1621 2872 4199 5356 7169 8777

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:27/03/24

DAY - ROSA SERIES Dr No:232
1st Prize Rs.100000/- 487685
2nd Prize Rs.7000/- 96481
3rd Prize Rs.3500/-
10543 17607 21389 39852 46969
64282 65901 82739 83101 85706
4th Prize Rs.200/-
1280 2073 2094 2501 8214 8223 8562
8771 9240 9754
5th Prize Rs.100/-
0217 0924 1304 2125 2340 2648 5305
6546 7249 9576
6th Prize Rs.50/-
0060 1521 3253 4979 6551 7680 9537
0113 1764 3266 5096 6735 7697 9593
0317 1849 3274 5125 6746 7716 9619
0336 1856 3307 5180 6762 7846 9656
0508 2138 3440 5422 6821 7911 9662
0646 2203 3496 5544 7138 8217 9672
0711 2312 3536 5574 7288 8321 9695
0767 2360 3997 5584 7289 8338 9722
0791 2367 4109 5878 7312 8424 9730
1041 2399 4293 6106 7332 8458 9985
1102 2513 4522 6113 7399 8528
1109 2549 4636 6239 7406 8715
1158 2813 4684 6265 7484 9145
1300 2866 4806 6320 7487 9187
1354 3234 4948 6479 7663 9432

DAY - DEAR SERIES Dr No:232
1st Prize Rs.100000/- 631987
2nd Prize Rs.7000/- 00946
3rd Prize Rs.3500/-
11571 12947 19311 19382 22586
24848 34733 38277 78862 93393
4th Prize Rs.200/-
1765 3255 4795 5574 6163 6511 7441
8242 8886 9444
5th Prize Rs.100/-
1119 1352 1410 2720 4958 5071 6958
7284 7886 9072
6th Prize Rs.50/-
0000 1051 3286 5164 6228 7396 9127
0001 1163 3485 5249 6299 7469 9134
0082 1246 3608 5310 6302 7511 9404
0213 1477 3641 5341 6317 7542 9719
0287 1712 3760 5446 6424 8015 9743
0354 1780 3799 5562 6649 8159 9865
0436 2023 3847 5695 6749 8203 9893
0530 2039 4198 5745 6811 8217 9895
0617 2240 4336 5769 6830 8311 9947
0649 2246 4535 5779 6934 8508 9964
0737 2451 4578 5941 6970 8601
0775 2735 4973 6024 7041 8820
0836 2800 5077 6130 7171 8852
0895 2960 5104 6136 7342 9037
1009 3041 5131 6204 7392 9103

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:27/03/24

DAY - THANGAM SERIES Dr No:232
1st Prize Rs.100000/- 849593
2nd Prize Rs.7000/- 24869
3rd Prize Rs.3500/-
16361 34972 64961 65947 67457
73183 76464 89119 89819 92031
4th Prize Rs.200/-
1994 2946 3048 3787 5267 5704 7543
7740 8075 8492
5th Prize Rs.100/-
0399 1711 1989 2828 3019 4882 7774
8910 9780 9996
6th Prize Rs.50/-
0014 1410 2816 4924 6847 7770 8902
0039 1456 2882 4985 6857 7935 8949
0144 1470 2888 5058 6880 8027 8973
0167 1606 2986 5608 6935 8078 9088
0193 1800 3054 5708 6949 8081 9171
0258 1814 3179 5760 7034 8224 9549
0319 1964 3254 5828 7202 8246 9585
0341 2085 3685 5945 7217 8368 9590
0348 2242 3813 5987 7356 8378 9961
0812 2243 3816 6252 7388 8421 9993
0818 2268 3875 6370 7410 8439
1112 2433 4378 6444 7417 8481
1298 2496 4591 6463 7451 8697
1348 2521 4796 6528 7588 8706
1379 2746 4838 6605 7646 8880

DAY - VAIRAM SERIES Dr No:91
1st Prize Rs.50000/- 965972
2nd Prize Rs.7000/- 45974
3rd Prize Rs.3500/-
32192 39305 40601 43892 59688
85056 85370 86224 90423 93294
4th Prize Rs.200/-
0057 0891 1316 1591 1756 3961 4619
4728 8766 8988
5th Prize Rs.100/-
0944 2306 2318 2768 2975 3292 5133
6333 6493 9093
6th Prize Rs.50/-
0019 1900 3438 5257 6451 7786 9020
0109 2065 3484 5285 6462 7854 9132
0126 2198 3528 5479 6467 7976 9354
0253 2274 3577 5486 6621 8129 9401
0497 2398 3823 5635 6719 8189 9413
0563 2409 4077 5659 6907 8231 9620
0612 2661 4279 5706 6918 8378 9696
0865 2692 4345 5707 7054 8590 9896
1376 2737 4439 5977 7131 8630 9918
1455 2826 4716 6107 7220 8674 9982
1484 2960 4810 6109 7442 8778
1500 3034 4868 6146 7567 8886
1551 3064 4882 6230 7640 8897
1581 3323 4978 6282 7651 8919
1601 3346 5089 6444 7699 8972

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:27/03/24

DAY - NALLANERAM SERIES Dr No:232
1st Prize Rs.50000/- 117116
2nd Prize Rs.7000/- 79884
3rd Prize Rs.3500/-
25486 28460 44660 45682 51577
68843 74348 84720 95327 97035
4th Prize Rs.200/-
0887 1580 2666 3741 5439 5462 7451
8070 8968 9080
5th Prize Rs.100/-
1712 1780 1993 2182 4206 4385 4952
5927 6093 8712
6th Prize Rs.50/-
0350 1719 3303 5113 6328 7814 9280
0389 1809 3305 5120 6582 7845 9309
0496 1837 3551 5151 6683 7864 9353
0595 2156 3662 5304 6688 7941 9376
0747 2304 3746 5318 6712 7996 9456
0891 2566 3783 5506 6875 8041 9532
0952 2586 3925 5513 6979 8271 9635
1141 2656 3996 5748 7011 8418 9694
1145 2721 4302 5864 7052 8538 9879
1299 2805 4421 5956 7259 9032 9948
1311 2810 4540 5974 7290 9070
1334 2819 4635 6010 7363 9166
1522 2832 4779 6053 7479 9213
1588 2980 4984 6059 7632 9238
1713 3179 5047 6225 7807 9277

DAY - MANI SERIES Dr No:91
1st Prize Rs.50000/- 735551
2nd Prize Rs.7000/- 75269
3rd Prize Rs.3500/-
15028 17045 17972 20474 23425
31152 35682 38217 70782 86864
4th Prize Rs.200/-
5286 5807 5819 5982 6732 7295 7863
8019 8392 8662
5th Prize Rs.100/-
0062 1286 1307 1672 1736 2867 6293
6639 8333 8757
6th Prize Rs.50/-
0196 2489 3635 4716 5526 7244 8983
0243 2552 3882 4728 5619 7482 9058
0439 2586 4043 4749 5640 7621 9109
0463 2799 4114 4806 5785 7787 9485
0614 2813 4123 4855 5834 7852 9492
0806 2862 4258 4905 5877 8064 9775
1065 2866 4340 4920 6086 8222 9862
1289 2964 4435 4969 6172 8351 9879
1297 3045 4457 5014 6230 8363 9958
1609 3286 4473 5096 6570 8372 9968
1632 3366 4538 5221 6608 8423
1671 3378 4542 5394 6793 8454
1706 3481 4573 5439 6820 8657
1921 3497 4629 5506 6878 8721
2126 3566 4687 5519 7190 8807

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:27/03/24

DAY - KUMARAN SERIES Dr No:232
1st Prize Rs.50000/- 443360
2nd Prize Rs.7000/- 34411
3rd Prize Rs.3500/-
05560 07808 22731 22824 37822
70136 71117 75724 88920 97115
4th Prize Rs.200/-
0668 1632 1805 1929 2000 4598 6468
7887 8382 9391
5th Prize Rs.100/-
0492 1266 1480 2358 3686 4405 6441
7644 9251 9677
6th Prize Rs.50/-
0045 1458 2691 5120 6544 7443 8540
0138 1665 3266 5189 6661 7490 8679
0195 1686 3334 5301 6685 7541 8696
0242 1747 3401 5499 6689 7588 8705
0311 1778 3812 5634 6697 7695 8865
0414 2029 3887 5659 6748 7700 8917
0487 2058 3920 5706 6775 7707 9316
0569 2146 4143 5806 6854 7771 9580
0633 2221 4295 5950 7122 7868 9886
0780 2232 4479 5990 7231 8034 9946
0824 2327 4509 6291 7239 8047
0908 2448 4527 6378 7244 8213
0915 2597 4634 6394 7251 8238
1020 2615 4871 6407 7290 8311
1072 2678 4996 6513 7345 8345

DAY - VISHNU SERIES Dr No:232
1st Prize Rs.50000/- 384722
2nd Prize Rs.7000/- 56845
3rd Prize Rs.3500/-
02091 08845 23434 32389 54536
68963 75257 76280 77807 79720
4th Prize Rs.200/-
1062 1216 4819 5733 5901 6148 7565
7614 8513 8553
5th Prize Rs.100/-
0054 0518 1400 2676 3099 4543 4591
8117 8893 9649
6th Prize Rs.50/-
0000 0942 2661 3832 5739 7131 8784
0021 0983 2695 4159 5749 7151 9285
0145 1311 2717 4532 5798 7421 9329
0231 1402 2954 4712 5925 7439 9396
0316 1697 3006 4736 5964 7490 9489
0331 1743 3084 4794 6041 7599 9731
0404 1886 3146 4877 6089 7690 9745
0600 2132 3288 4974 6245 7824 9793
0715 2263 3404 5082 6415 7845 9832
0725 2368 3416 5170 6492 7846 9923
0758 2436 3491 5269 6679 7952
0787 2498 3554 5373 6806 8122
0814 2553 3628 5492 7090 8151
0846 2558 3699 5643 7115 8356
0885 2597 3809 5728 7118 8643

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:27/03/24

SWARNALAXMI SERIES Dr No:232
1st Prize Rs.50000/- 735782
2nd Prize Rs.7000/- 79607
3rd Prize Rs.3500/-
13643 24148 24625 35144 46455
57347 68348 79196 81474 92468
4th Prize Rs.200/-
0406 0408 0902 1430 4953 5062 5459
6231 6619 7240
5th Prize Rs.100/-
1512 1811 4199 5214 5703 6183 6920
7342 7809 8916
6th Prize Rs.50/-
0095 1442 2142 3176 4470 6975 8520
0165 1542 2191 3208 4571 6987 8749
0263 1554 2373 3502 4586 6996 8809
0341 1654 2406 3574 5008 7088 8980
0386 1720 2594 3577 5043 7228 9044
0387 1885 2598 3629 5109 7543 9317
0583 1920 2630 3705 5160 7806 9551
0666 1945 2680 3772 5338 7892 9615
0834 1946 2727 4100 5435 7945 9743
0927 2003 2737 4262 5467 7997 9848
0946 2019 2754 4265 5572 8042
0992 2048 2797 4267 5742 8104
1165 2081 2804 4372 6384 8205
1219 2084 2806 4387 6664 8272
1361 2106 2922 4467 6668 8300

DAY - LION SERIES Dr No:91
1st Prize Rs.50000/- 967173
2nd Prize Rs.7000/- 56722
3rd Prize Rs.3500/-
12251 23295 34189 45154 56428
67403 78531 89635 89843 91110
4th Prize Rs.200/-
0459 1479 1834 5258 5828 5835 7671
7722 8609 9574
5th Prize Rs.100/-
0468 1032 3372 5541 5691 6267 7164
8532 9361 9975
6th Prize Rs.50/-
0010 1851 3294 5141 6717 7946 9323
0833 1938 3296 5172 6732 8104 9324
0907 2032 3305 5430 6764 8228 9374
0948 2235 3306 5460 6873 8258 9468
1029 2253 3401 5613 6904 8381 9511
1218 2280 3476 5654 6923 8408 9620
1276 2373 3818 6169 6928 8416 9796
1340 2405 3934 6170 7097 8618 9800
1524 2420 3936 6228 7107 8625 9901
1576 2889 4088 6256 7129 8759 9902
1593 2937 4659 6293 7184 8807
1636 3003 4738 6332 7651 8863
1639 3022 4909 6359 7779 8876
1788 3097 4968 6476 7786 8955
1792 3178 5011 6536 7876 9126

# పదేళ్ల నిజం బిఆర్ఎస్.. వందరోజుల అబద్ధం కాంగ్రెస్

## కాంగ్రెస్ పాలనలో అన్నదాతల్లో బాధ మొదలైంది

## మల్కాజ్‌గిరి లోక్‌సభ నియోజకవర్గ సమీక్షలో కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి27:** పదేళ్ల నిజం బిఆర్ఎస్, వంద రోజుల అబద్ధం కాంగ్రెస్ అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విమర్శించారు. తెలంగాణ భవన్‌లో బుధవారంనాడు మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో రుణమాఫీ లేదని, రైతుబంధు లేదన్నారు. అన్నదాతల్లో బాధ మొదలైందని, యువత ఆవేదనతో ఉన్నారని చెప్పారు. ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా అధికారంలోకి వచ్చిందో తెలియక హైదరాబాద్ ప్రజలు ఆలోచనల్లో పడ్డారని ఎద్దేవా చేశారు. డిసెంబర్ 9న విడుదల చేస్తామని చెప్పిన రూ.2లక్షల రుణమాఫీ ఏమైందని ప్రశ్నించారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించడం లేదన్నారు. కళ్యాణలక్ష్మీ చెక్కులు ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్‌పై ఆటోడ్రైవర్లు కోపంగా ఉన్నారని తెలిపారు. కెసిఆర్‌ను నోటికొచ్చినట్లు దూషిస్తుంటే బాధగా అనిపిస్తోందని, లోక్‌సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపే అరిచేవారికి సమాధానం కావాలన్నారు. మల్కాజిగిరిలో తేల్చుకుందామని రేవంత్‌కు సవాల్ విసుతున్నా ఇద్దరం ఇక్కడి నుంచి పోటీ చేద్దాం, ఎవరు గెలుస్తారో తేల్చుకుందామన్నారు. పెద్ద పెద్ద డైలాగ్‌లే తప్ప... రేవంత్‌కు ధైర్యం లేదన్నారు. బిజెపిలోకి పోవాలన్నదే ఆయన ఆలోచన, కొంత మంది కాంగ్రెస్,బిఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి బిజెపిలోకి పోతారని కెటిఆర్ సిఎం రేవంత్‌పై వ్యాఖ్యానించారు. అంతకు ముందు చేవెళ్ల లోక్‌సభ పరిధిలోని బిఆర్ఎస్ ముఖ్యనేతలతో కెటిఆర్ సమావేశమయ్యారు. అధికారం,ఆస్తుల కోసమే రంజిత్‌రెడ్డి పార్టీకి ద్రోహం చేసి కాంగ్రెస్‌కు వెళ్లారన్నారు. హస్తం పార్టీకి ఈ లోక్‌సభ నియోజకవర్గంలో కనీసం అభ్యర్థి కూడా దొరకలేదన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ తీవ్రమైన అయోమయంలో ఉందని, చేవెళ్ల ,మల్కాజిగిరి,సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ గెలవడం అసాధ్యమన్నారు. చేవెళ్లలో ఏప్రిల్ 13న జరిగే సభలో కెసిఆర్ పాల్గొంటారన్నారు. కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ బీసీల కోసం కొన్ని దశాబ్దాలుగా నిలబడిన వ్యక్తి అని కెటిఆర్ అన్నారు.

## పంజాగుట్ట దారిదోపిడిపై వీడిన మిస్టరీ

# ముగ్గురు కరుడుగట్టిన నేరగాళ్ల అరెస్టు

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** నగరంలోని పంజాగుట్ట పరిది లో ఈ నెల 24వ తేదీ అర్ధరాత్రి సమయంలో జరిగిన దారిదోపిడిపై మిస్టరీ వీడింది. ఈ దోపిడి కి పాల్పడ్డ ముగ్గురు కరుడుగట్టిన నేరగాళ్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా దోపిడి సొత్తుతో పాటు ఐదు సెల్‌ఫోన్లను, దోపిడి సమయంలో వాడిన యాక్టివా బైక్‌ను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రష్మీ పెరుమాళ్ బుధవారం మీడియాకు వెల్లడించారు. బాలానగర్‌కు చెందిన దుదాని సాగర్ సింగ్ (24) కరుడుగట్టిన నేరగాడు, ఇతనిపై రౌడీషీట్ వుంది. బాలానగర్ పరిధిలో ఒకసారి పిడి అమలై జైలుకు కూడా వెళ్లాడు. ప్రస్తుతం రాంకోఠిలోని ఓ బైక్ కంపెనీలో రికవరీ ఏజెంట్‌గా పనిచేస్తున్నాడు. ఇతని స్నేహితులు అదే ప్రాంతానికి చెందిన సలాం ఖాన్ (23), కోయడ నవీన్ కుమార్ (18)లు జులాయిలుగా తిరుతుగూ చెడు అలవాట్లకు లోనై మద్యం తాగడం, గంజాయి సేవించడం చేస్తుంటారు. ఇదే సమయంలో ముగ్గురు కలిసి అర్ధరాత్రి వేళ రోడ్లపై తిరుగుతూ ఒంటరిగా వచ్చే వారిపై దాడిచేస్తూ దోపిడీలకు పాల్పడుతుంటారు. ఈ నెల 24వ తేదీన రాత్రి ముగ్గురు కలిసి పంజాగుట్ట వద్ద తప్పతాగి యాక్టివా బైక్‌కు ఎల్లారెడ్డి గూడ వద్ద అ ర్థరాత్రి 12.20 గంటల సమయంలో రోడ్డుపై వేచివున్నారు. ఇదే సమయంలో ఓ ఆసుపత్రి వద్ద ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వెళుతుండగా ముగ్గురు కలిసి ఒకే బైక్‌పై వచ్చి రెప్పపాటులో వారిపై దాడిచేసి వారి వద్ద వున్న బ్యాగ్‌ను దోం గిలించుకుని పారిపోయారు. దీనిపై బాధితులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు న మోదు చేసుకుని విచారణ చేబట్టారు. ఘటనా స్థలంలోని సిసి కెమెరాలను పరిశీలించగా ఒక యాక్టివాపై ముగ్గురు రావడం, దోపిడి చేయడం వుంది. దీనిపై రంగంలో దిగిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు మరింత సమాచారం సేకరించగా ఈ దోపిడికి పాల్పడింది దుదాని సాగర్ సింగ్ ముఠాగా తేలింది. వీరి కోసం గాలించగా బుధవారం ఉదయం బాలానగర్ ప్రాంతంలో పట్టుబడ్డారు. వీరి వద్ద దోపిడి సమయంలో దోచుకున్న 200 రూపాయల నగదు, కొంతమేర బంగారు నగలతో పాటు నిందితులు వద్ద గతంలో దోపిడి చేసిన సమయంలో దోచుకున్న ఐదు సెల్‌ఫోన్లను, యాక్టివా బైక్‌ను జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం పంజాగుట్ట పోలీసులకు అప్పగించారు.

కాగా ఇందులో దుదాని సాగర్ సింగ్‌పై హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పరిధుల్లో మొత్తం 16 దోపిడి, దొంగతనాలకు సంబంధించిన కేసు లున్నాయి. కాగా ఈ కేసులో ముగ్గురు నిందితులను మరింతగా విచారించేందుకు పోలీసులు కస్టడీకి కోరనున్నారు.

## నేడే మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఉపఎన్నిక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి27:** మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక గురువారం జరగనుంది. ఇందుకోసం మొత్తం 10 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 1439 మంది స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు ఓటు వేయనున్నారు. కాంగ్రెస్ నుంచి మన్నె జీవన్‌రెడ్డి,బిఆర్ఎస్ నుంచి నవీన్ కుమార్‌రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా సుదర్శన్‌గౌడ్ బరిలో ఉన్నారు. ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే. గత కొన్ని నెలలుగా స్థానిక సంస్థలతో ఎన్నికైన వందలాది మంది ప్రజాప్రతినిధులు పార్టీలు మారుతుండటంతో మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గం ఎమ్మెల్సీ స్థానానికి క్రాస్ ఓటింగ్ జరుగుతుందనే భయం రాజకీయ పార్టీలలో నెలకొంది. మొత్తం 1439 మున్సిపల్ వార్డు సభ్యులు,జెడ్పీటీసీ,ఎంపీటీసీ సభ్యులు,మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు వంటి స్థానిక సంస్థలకు ఎన్నికైన సభ్యులైన ఓటర్లు ఉండగా, వీరిలో దాదాపు 1000మందిని కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలనేతలు గోవా,కర్ణాటక,కేరళ రాష్ట్రాలకు తరలించినట్లు సమాచారం. ఈఎన్నికల్లో మహబూబ్‌నగర్ నుంచి బిఆర్ఎస్‌సిట్టింగ్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి బంధువు మన్నె జీవన్‌రెడ్డిని కాంగ్రెస్ తన అభ్యర్థిగా నిలబెట్టగా, బిఆర్ఎస్ అభ్యర్థిగా మహబూబ్‌నగర్‌జిల్లా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ ఎన్.నవీన్‌కుమార్‌రెడ్డి పోటీ చేస్తున్నారు.



## అందరికీ మంచి జరగాలని ప్రార్థించా
### తెలంగాణ గవర్నర్ రాధాకృష్ణన్

**తిరుమల,మార్చి 27ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో ప్రజలకు మంచి జరగాలని, దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని తెలంగాణా రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్ ఆకాంక్షించారు. బుధవాం ఉదయం తిరుమలకు విచ్చేశారు. సాంప్రదాయ దుస్తులు ధరించి, స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనంతో మనసు ఆనందంగా ఉందన్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్ అరెస్టు

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** ఒడిషాకు చెందిన అంతరాష్ట్ర గంజాయి స్మగ్లర్‌ను సిటీ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఇతని వద్ద ను ంచి ఐదు కిలోల గంజాయిని జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రష్మీ పెరుమాళ్ బుధవారం మీడియాకు వెల్లడించారు. ఒడిషాలోని గంజాం జిల్లా కొడల గ్రామానికి చెందిన జితేంద్ర నాహక్ (27) కొంతకాలంగా గచ్చిబౌలిలోని కొత్తగూడలో తన స్నేహితులతో కలిసి వుంటూ స్విగ్గి డెలివరి బాయ్‌గా పని చేయసాగాడు. పదవ తరగతి వరకు చదివిన ఇతను స్విగ్గి డెలివరి బాయ్‌గా ఆశించినంతమేర సంపాదించలేక పోవడంతో పాటు జల్సాలకు అలవాటు పడడంతో గంజా యి స్మగ్లర్‌గా మారాడు. ఇతని స్నేహితుల్లో కొందరు కూడా గంజాయి స్మగ్లర్‌గా వుండడంతో వారి సూచనల మేరకు ఒడిషాలోని మారుమూల గ్రామాల్లో పండించే గం జాయిని తక్కువ ధరకు కొంటూ దానిని హైదరాబాద్‌లో తనకు తెలిసిన వారికి ఎక్కువ ధరకు అమ్ముతూ దండిగా సంపాదించసాగాడు. ఇటీవల ఒడిషాలోని బంజానగ రం అనే ప్రాంతం నుంచి ఐదు కిలోల గంజాయిని కొని రైలులో దానిని తీసుకుని సికింద్రాబాద్‌కు వచ్చాడు. రెండు రోజుల క్రితం సికింద్రాబాద్ స్టేషన్ పక్కనే గల పద్మ జ లాడ్జిలో మకాం చేసి తన వద్ద వున్న గంజాయిని అమ్మేందుకు కస్టమర్ల కోసం నిరీక్షిస్తుండగా దీనిపై సమాచారం అందుకున్న సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంగళవారం రాత్రి దాడిచేసి జితేంద్ర నాహక్‌ను పట్టుకున్నారు. ఇతని వద్ద ఐదు కిలోల గంజాయిని ఒక సెల్‌పోన్‌ను జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం గోపాలపురం పోలీసులకు అప్పగించారు.

## జూబ్లీహిల్స్ పోలీసుల అదుపులో హరీష్‌రావు మాజీ పిఎ

**హైదరాబాద్, మార్చి 27,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్ఎఫ్) చెక్కుల వ్యవహారంలో నలుగురు వ్యక్తులను జూబ్లీహిల్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిలో మాజీ మంత్రి హరీష్‌రావు పిఎ నరేష్‌కుమార్‌తో పాటు కొర్లపాటి వంశీ,వెంకటేష్‌గౌడ్,ఓంకార్ ఉన్నారు. సిఎం ఆర్ఎఫ్ చెక్కులు దుర్వినియోగమయ్యా యంటూ మెదక్‌జిల్లాకు చెందిన రవినాయక్ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై ప్రాథమిక విచారణ జరిపిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.ఈనేపథ్యంలో సిఎం ఆర్ఎఫ్ చెక్కులగోల్‌మాల్ వ్యవహారంపై మాజీ మంత్రి హరీష్‌రావు కార్యాలయం స్పందించింది. హరీష్‌రావు పిఏ..సిఎం ఆర్ఎఫ్ చెక్కులను కాజేశారని జరుగుతున్న ప్రచారాన్ని ఖండించింది. నరేష్ అనేవ్యక్తి హరీష్‌రావు వద్ద పిఏ కాదని కంప్యూటర్ ఆపరేటర్‌గా తాత్కాలిక ఉద్యోగిగా కార్యాలయంలో పనిచేశారని తెలిపింది. ఆర్థిక ,ఆరోగ్యశాఖ మంత్రిగా పదవీకాలం పూర్తయిన తర్వాత డిసెంబర్ 6న కార్యాలయం మూసివేసి సిబ్బందిని పంపించేశామని తెలిపారు. ఆక్రమంలో సమాచారం లేకుండా కొన్ని చెక్కులు నరేశ్ తనవెంట తీసుకువెళ్లినట్లు తమ దృష్టికి వచ్చిందని,నార్సింగి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు.ఒకవ్యక్తి చేసిన తప్పును మొత్తం కార్యాలయానికి వర్తింపజేయడం బాధాకరమన్నారు.

## టెట్ ఫీజులను వెంటనే తగ్గించండి
### సిఎం రేవంత్‌రెడ్డికి ఎంపి ఆర్.కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్, మార్చి 27,ప్రభాతవార్త:** టెట్‌ఫీజులను 2వేల నుంచి 200లకు తగ్గించాలని జాతీయ బిసిసంక్షేమసంఘం అధ్యక్షులు, ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం పలు అంశాలతో కూడిన లేఖను సిఎం రేవంత్‌రెడ్డికి రాశారు. గతంలో పేపర్‌కు రూ.100 ఉండేదని,రెండు పేపర్లకు కలిపి 200 ఉండేదన్నారు. కానీ ఇప్పుడు ఆఫీజున 2వేలు చేశారన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో ప్రవేశపరీక్షలకు ,పోటీపరీక్షలకు ఫీజులను తగ్గిస్తామని హామీ ఇచ్చిందని కావున సిఎం రేవంత్‌రెడ్డి చొరవ తీసుకుని గతంలో మాదిరిగా పేపర్‌కు రూ.100 చొప్పున నిర్ణయించాలని కోరారు. ఇప్పటికే ఈపెంపును నిరుద్యోగులు వ్యరేకిస్తున్నారని తగ్గించని పక్షంలో మరింత వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందన్నారు.

## బిసి హాస్టళ్ల అసౌకర్యాలపై పరిశీలన
### క్షేత్ర స్థాయిలో పర్యటించనున్న కమిషనర్

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** తెలం గాణ వ్యాప్తంగా ఉన్న బిసి హాస్టళ్లలో అసౌకర్యాలపై ఆ శాఖ అధికారులు దృష్టిసారించారు. అన్ని జిల్లాల్లో ఉన్న హాస్టళ్లలోని వసతులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి వాటిపై కమిషనర్ ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నారు. ఇప్పటికే కమిషనర్ 5 జిల్లాల్లో పర్యటించగా, ఎన్నికల కోడ్ ముగిసే నాటికి మిగిలిన అన్ని జిల్లాల్లో పర్యటిస్తారని అధికారులు వెల్లడించారు. ఈ పర్యటన అనంతరం దీనికి సంబంధించి కమిషనర్ నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నారు.

ఈ నివేదిక ఆధారంగా చేసుకుని దశల వారీగా సమస్యలను పరిష్కరించేందుకు పనుల నిమిత్తం టెండర్లను పిలవనున్నారు. బిసి స్కూళ్లు, కాలేజీలు, గురుకులాలు తదతర విద్యా సంస్థల హాస్టళ్లలో మేజర్, మైనర్ రిపేర్లు, టాయిలెట్స్, క్లాస్ రూంలు, తదితర వాటి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయనున్నారు.

కాగా రాష్ట్రంలో బిసి సంక్షేమ శాఖ నేతృత్వంలో 700 స్కూళ్లు, కాలేజీలు, హాస్టల్స్ ఉండగా వీటిలో 313 అద్దె భవనాల్లో ఉన్నాయి. అంతేకాకుండా పలు హాస్టళ్లకు కిటికీ తలుపులు, ప్రహారీ గోడలు, బాత్రూంలకు సరైన తలుపులు లేకపోవడం వంటి వాటితో ప్రధానంగా బాలికలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే తాగు నీటి సమస్యలు, శీతాకాలం వేడి నీళ్ల సౌకర్యం, దుప్పట్లు సరిపడా లేకపోవడం తదితర పలు కనీస సౌర్యాలు లేక హాస్టళ్ల పరిస్థితి దయనీయంగా తయారయింది.

## ఉగ్రరూపం దాల్చనున్న భానుడు
### వారం రోజుల్లో 45 డిగ్రీలకు చేరనున్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్,మార్చి 27, ప్రభాతవార్త:** తెలంగాణలో వచ్చే వారం రోజుల్లో భానుడు తన ఉగ్రరూపం దాల్చనున్నాడు. ఇప్పటికే వేసవి కాలం ఆరంభంలోనే రాష్ట్ర వ్యాప్తంగా తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. ఈ నేపథ్యంలో రానున్న వారం రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగి ఎండలు ముదిరే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ నేపద్యంలో రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల వరకూ నమోదయ్యే వీలుందని స్పష్టం చేసింది. అదేవిధంగా ఈ నెల 27వ తేదీ నుండి 30వ తేదీ వరకూ రాష్ట్రంలోని నిర్మల్, సిరిసిల్లా, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, జగిత్యాల, నిజామాబాద్, పెద్దపల్లి, నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు అధికారులు పలు సూచనలు చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలు దాటాయి. పగటిపూట ఉష్ణోగ్రతలు ఇలా ఉంటే, రాత్రిపూట కూడా అత్యధికంగా 28 డిగ్రీ వరకూ నమోదవుతున్నాయి. కాగా రాష్ట్రంలో ఈ నెల 28వ తేదీ నుండి వేడిగాలులు వీస్తాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది. కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట్, నల్లగొండ, మహబూబ్ నగర్, నారాయణ్‌పేట్ జిల్లాల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని పేర్కొంది.

## ఎస్‌బిఐ కార్పొరేట్ సామాజిక బాధ్యత కోసం ఐసిఎఆర్-ఐఐఆర్‌ఆర్‌తో ఒప్పందం
### మేనేజింగ్‌డైరెక్టర్ చల్లా శ్రీనివాస్ సమక్షంలో ఎంఓయుపై సంతకం

**హైదరాబాద్, మార్చి27,ప్రభాతవార్త:** ఎస్‌బిఐ మేనేజింగ్ డైరెక్టర్ ఇంటర్‌నేషనల్, బ్యాంకింగ్ గ్లోబల్ మార్కెటింగ్ టెక్నాలోజి చల్ల శ్రీనివాసులుశెట్టి సమక్షంలో కార్పొరేట్ సామాజిక




బాధ్యత (సిఎస్ఆర్) కోసం ఐసిఏఆర్ -ఐఊఆం ఆర్‌తో ఒప్పందంపై సంతాకలు జరిగాయి. బుధవారం స్థానిక కోటి ప్రధాన కార్యాలయంలో మంచికలలు స్వచ్ఛందసంస్థకు టాటా వింగర్ మినిబస్సును ఆయన ఈ సందర్భంగా విరాళంగా ఇచ్చి దానికి జెండా వూపి ప్రారంభించారు. చల్ల శ్రీనివాసులు శెట్టి మాట్లాడుతూ అనాథలు,పాక్షిక అనాథలు అత్యవసరపర్థితిలో వైద్యం లేదా ఇతర వైజ్ఞానిక అంశాల కోసం ఈ బస్సు ఉపయోగపడే విధంగా విరాళంగా ఇస్తున్నామని తెలిపారు. 112 సంచార ఆసుపత్రులను గిరిజన,మారుమూల ప్రాంతాలలో వైద్యసేవల విస్తరణకు సిఎస్ఆర్ కింద చేపడుతున్నామని తెలిపారు. దివ్యాంగులు, గ్రామీణాభివృద్ధి జీవనోపాధి సుస్థిరత పర్యావరణ అంశాలపై ఎస్‌బిఐ బాధ్యత తీసుకొంటుందని అన్నారు.హైదరాబాద్ సర్కిల్ ఎస్‌బిఐ చీఫ్‌మేనేజర్ రాజేశ్‌కుమార్ మాట్లాడుతూ స్ట్రీట్‌టూ సొసైటీకి అనేనినాదంతో పిల్లలకు నాణ్యమైన ఆరోగ్యకరమైన జీవనశైలిని నేర్పుతున్నారని ఆయన తెలిపారు. 48 మంది పిల్లలను రవాణా చేసే విధంగా బస్సు సామర్థ్యం ఉందని ఆయన తెలిపారు. మంచికలల వ్యవస్థాపకులు శరత్ కుమార్,సంజయ్ ప్రకాశ్ దేబాశిష్‌మిత్ర, విద్యారాజా, విప్రేమ్‌జి, తదితరులు పాల్గొన్నారు.

## రంగస్థలానికి శాశ్వత వేదికలు అవసరం

### విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి

### వైభవోపేతంగా ప్రపంచ రంగస్థల దినోత్సవ, రసరంజని 31వ వార్షికోత్సవ వేడుకలు



బుధవారం నాటక దర్శక రచయితలను సత్కరిస్తున్న రమణాచారి, సారిపల్లి, తనికెళ్ళభరణి, కామేశ్వరరావు, జయదేవ్ తదితర అతిథులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), మార్చి 27 ప్రభాతవార్త :** రంగస్థలానికి అన్ని అత్యాధునిక సాంకేతిక నిపుణతతో కూడిన శాశ్వత వేదికలు ఎంతో అవసరమని, రసరంజని 31 ఏళ్లుగా తెలుగు నాటక రంగ అభ్యున్నతికి అహర్నిశలు పాటుపడుతున్నా శాశ్వత వేదికను ఏర్పాటు చేసుకోలేకపోయామని, ఇకముందు ఆదిశగా కూడా దృష్టిసారించి నాటకరంగాభివృద్ధికి, ప్రోత్సాహానికి తమవంతు కృషిచేస్తామని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి, రసరంజని అధ్యక్షుడు డా. కె.వి.రమణాచారి అన్నారు. రసరంజని 31వ వార్షికోత్సవం, ప్రపంచ రంగస్థల దినోత్సవాలను పురస్కరించుకొని రవీంద్రభారతి ప్రధాన మందిరంలో జరుగుతున్న రసరంజని నాటకోత్సవాలలో మూడవ ఆఖరిరోజు బుధవారం సారిపల్లి కొండలరావు సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కె.వి.రమణాచారి విశిష్ట అతిథులు ప్రముఖ రంగస్థల సినీనటుడు తనికెళ్ళ భరణి, రంగస్థల ప్రయోక్త డా. డి.ఎస్.ఎన్.మూర్తి, ప్రముఖ ఫిల్మ్‌క్రిటిక్, రైటర్ డా. రెంటాల జయదేవ్, ప్రముఖ సాహితీవేత్త సుధామ, ఆకెళ్ళ శివప్రసాద్, ఆచార్య కోట్ల హనుమంతరావు, సంస్థ కార్యదర్శి ముట్నూరి కామేశ్వరరావు తదితరులతో కలిసి పాల్గొని ప్రసంగించారు. నాటకరంగాభివృద్ధికి ప్రతీజిల్లాలో వేదిక ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన నేటికీ కాగితాలకే పరిమితమైపోయిందని ఆవేదన వ్యక్తిపరుస్తూ ఇకముందైనా నెరవేరాలని రమణాచారి ఆక్షాంక్షిద్దామన్నారు. సారిపల్లి కొండలరావు అధ్యక్షోపన్యాసం చేయగా సాహిత్యంలో నాటకానిదే సర్వోన్నస్థితి అని, నాటకాలన్నీ సజీవమైనవేనని, మనుషులంతా పాత్రధారులేనని ప్రముఖ సాహితీవేత్త సుధామ అన్నారు. తెలుగునాటకరంగానికి గత 31ఏళ్లుగా రసరంజని చేస్తున్న సేవలు అనితరసాధ్యం, అపారమైనవని కొనియాడారు. తనికెళ్ళ భరణి మూడుదశాబ్దాలకుపైగా తెలుగు నాటకరంగ అభివృద్ధికి రసరంజని కార్యదీక్ష చరిత్రలో సువర్ణాక్షరాలతో లికించాల్సిందేనని, నాటకాల నుండి సినిమాలకు వెళ్లిన తనకు నాటకమే తృప్తి సంతృప్తినిచ్చిందని స్పష్టం చేశారు. సభానంతరం ఆకెళ్ళ శివప్రసాద్ రచన; ఆచార్య కోట్ల హనుమంతరావు దర్శకత్వంలో రసరంజని హైదరాబాద్ సమర్పణలో కఠోపనిషత్‌లోని నచికేతుడి కథ నాటకానికి ఆధారం... సాక్షాత్తు మృత్యుదేవత యముడే నచికేతుడికి బోధించిన మరణ రహస్యం ప్రధానాంశంగా నచికేత నాటకం అద్భుతంగా ప్రదర్శింపబడి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. చివరిగా నేటి నాటక రచయిత, దర్శకులను ఘనంగా సత్కరించారు.

## ఏప్రిల్ 1 నుంచి ఎక్సైజ్ కానిస్టేబుళ్ల శిక్షణ
### శిక్షణ ఇవ్వటం లేదన్నది అసత్య ప్రచారం: సిఎం కార్యాలయం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, మార్చి27:** తెలంగాణలో కొత్తగా ఎంపికైన ఎక్సైజ్ కానిస్టేబుళ్లకు శిక్షణ ఇవ్వటం లేదనేది అసత్య ప్రచారమని ముఖ్యమంత్రి కార్యాలయం ఖండించింది. ఈమేరకు శిక్షణ ఏర్పాట్లకు సంబంధించి బుధవారం వివరాలు తెలియజేసింది. ప్రభుత్వం మొత్తం 614 ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చింది. 555 మంది అభ్యర్థులు సెలెక్టయ్యారు. ఫిబ్రవరి 14న ఎంపికైన ఎక్సైజ్ కానిస్టేబుళ్లకు ప్రభుత్వం అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇచ్చింది. ఏప్రిల్ 13వ తేదీ వరకు జాయినింగ్ టైమ్ ఇచ్చింది. సెలెక్టయిన 555 మంది అభ్యర్థుల్లో ఇప్పటి వరకు 397మంది జాయినింగ్ రిపోర్టు ఇచ్చారు. వీరందరూ 3 నెలల పాటు శిక్షణ పొందాల్సి ఉంటుంది. 45రోజుల ఫీల్డ్ ట్రైనింగ్ ఉంటుంది. 120 మంది అభ్యర్థులకు ఎక్సైజ్ ట్రైనింగ్ అకాడమీలో శిక్షణ ఇచ్చేందుకు షెడ్యూల్ ఖరారైంది. మిగతా అభ్యర్థులను జిల్లా టాస్క్‌ఫోర్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్స్, ఎక్సైజ్ స్టేషన్స్,చెక్‌పోస్టుల వద్ద ఫీల్డ్‌ట్రైనింగ్‌కు పంపించటం జరుగుతుంది. జాయినింగ్‌కు ఏప్రిల్ 13వ తేదీ వరకు గడువు ఇచ్చినందున ఈలోపు కొత్తగా ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ ఇవ్వటం లేదనే ఆరోపణలు అర్థరహితమైనవి, ఇప్పటి వరకు జాయిన్ అయిన అభ్యర్థుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని ఏప్రిల్ 1వ తేదీ నుంచి శిక్షణ ప్రారంభించాలని నిర్ణయించటమైందని ప్రకటించింది. కాగా, నూతనంగా నియమితులైన ఎక్సైజ్ కానిస్టేబళ్లకు శిక్షణ ఇవ్వడం లేదంటూ బిఆర్ఎస్ నేత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ట్విట్టర్ వేదికగా ప్రభుత్వాన్ని తప్పుపట్టారు. 'ఎంతో ఆర్భాటంగా ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు తీసుకున్న 614 మంది ఎక్సైజ్ కానిస్టేబుళ్లు ట్రైనింగ్‌కు పోకుండా గత 40 రోజుల నుంచి త్రిశంకు స్వర్గంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నా చేతిలో ఏం లేదు, ప్రభుత్వాన్ని అడగమని బాధితులతో అంటున్నరంట, అసలు తెలంగాణలో ప్రభుత్వం ఉన్నదా? అది కనిపిస్తే దయచేసి దాని జాడ చెప్పండి అని వ్యాఖ్యానించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి కార్యాలయం నూతనంగా నియమితులైన ఎక్సైజ్ కానిస్టేబుళ్లకు శిక్షణ ఇవ్వటం లేదనే ఆరోపణలు అర్థరహితమని ఖండించింది.

## అమ్మో.. మేం బడికిపోం
### తప్పతాగి మమ్మల్ని కొడుతున్నాడు

### తల్లిదండ్రులకు మొరపెట్టుకున్న విద్యార్థులు

**చర్ల, ప్రభాతవార్త:** గురువు దైవంతో సమానం అంటారు పెద్దలు. అటువంటి గురువు స్థానంలో ఉన్న ఓ ప్రభుద్దుడు తప్పత్రాగి స్కూల్ వచ్చి పిల్లల్ని చితకబాదుతున్నాడు. రోజు త్రాగి వస్తూ పాఠాలు బోధించకుండా స్కూల్‌లో పడుకుంటున్నారు, పాఠశాలకు మద్యం సేవించి ఎందుకు వస్తున్నారని అడగటంతో ఆయన నుండి సరైన సమాధానం రాకపోవడం, ఆ సమయంలో మద్యం సేవించి ఉండటంతో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు ఉపాధ్యాయున్ని పాఠశాలలో బందించి తాళం వేసి విద్యశాఖ అధికారికి ఫిర్యాదు చేసారు.





టాడని, ఏం మాట్లాడలేక అలాగు ఉండిపోతామని పిల్లలు వాపోయారు. చర్ల మండల పరిధిలోని జిపి పల్లి ప్రాథమిక పాఠశాలలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న బానోత్ కృష్ణ రోజు విధులకు మద్యం సేవించి పాఠశాలకు హాజరుతున్నాడని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. బుధవారం మద్యం సేవించి పాఠశాలకు హాజరు కావడమే కాకుండా పిల్లలను బాగా కొట్టడంతో ఓ ఇద్దరు పిల్లలు బడి నుండి ఇంటికి చేరుకొని తల్లిదండ్రులకు విషయాన్ని తెలిపారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు పాఠశాలకు చేరుకొని నిలదీసారు. పిల్లలను ఎందుకు కొడుతున్నారు... స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయుడిని పాఠశాలకు పంపించి ఏం జరిగిందని తెలుసుకొని తనకు నివేదిక ఇవ్వాలని ఎంఈవో ఝుంకీలాల్ ఆదేశించారు. పాఠశాలకు చేరుకున్న ఆయన విద్యార్థులు వారి తల్లిదండ్రుల నుండి జరిగిన విషయంపై విచారించి ఎంఈఓ నివేదించారు. ఇక నుండి ఇటువంటి సంఘటనలు పున:రావృతం కాకుండా చూసుకుంటామని తెలపడంతో విద్యార్థుల తల్లిదండ్రులు వెనుదిరిగారు. సదరు ఉపాధ్యాయుడి ప్రవర్తనపై శాఖ పరంగా విచారించి తగిన చర్యలు తీసుకుంటామని ఎంఈవో అన్నారు.

## విహెచ్‌ని బుజ్జగించిన సిఎం రేవంత్
### మహేశ్ కుమార్ దౌత్యంతో కథ సుఖాంతం

**హైదరాబాద్, మార్చి 27,ప్రభాతవార్త :** కాంగ్రెస్ సీనియర్‌నేత వి.హనుమంతరావును ముఖ్యమంత్రి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బుధవారం ఇంటికి పిలిపించుకొని బుజ్జగించారు. టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ వి.హనుమంతరావు ఇంటికి వెళ్ళి ఆయన తీసుకొని ముఖ్యమంత్రి వెళ్ళారు. త్వరలో జరగబోయే లోక్‌సభ ఎన్నికలలో వి.హనుమంతరావు ఖమ్మం లోక్‌సభ స్థానం ఆశించారు. ఆయనకు టికెట్ లభించే అవకాశాలు దాదాపు కనుచూపుమేరకు లేకుండా పోయింది. ముఖ్యమంత్రి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇదే సమయంలో బిఆర్ఎస్ నాయకుల ఇంటికి వెళ్ళి పార్టీలోకి ఆహ్వానించి టికెట్ కూడా ఇస్తుండటంతో ఇటీవల గాంధీభవన్‌లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి నీ స్థాయిని తగ్గించుకోకనని సలహా కూడా ఇచ్చారు. ముఖ్యమంత్రిని కలుద్దామన్నా దొరకడలేదని కనీసం రెండోవైపు మా వైపు కూడా చూడాలని ఆయన ఆగ్రహం వ్యక్తం చేయడమే కాకుండా పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉండపోయారు.

విహెచ్ ఆగ్రహం విషయం తెలుసు కున్న సిఎం రేంత్‌రెడ్డి నాయకులందరని కలపు కొని పోవాలనే ఆలోచనతో టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌ను విహెచ్ ఇంటికి పురమాయించారు. ఇంటికి వచ్చిన విహెచ్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి చల్లతాగించి " మైహైనా...!" అని అభయం ఇచ్చాడట. అన్నివిధాలుగా అండగా వుంటానని అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే పార్లమెంట్ ఎన్నికలలో కూడా నియోజకవర్గాలలో ప్రచారం చేసి కార్యకర్తలకు ప్రేరణ ఇవ్వాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికలలో 93 నియోజకవర్గాలు నేనుప్రచారం చేస్తే దాదాపు 63 నియోజకవర్గాలు నా తరువాత హనుమంతన్న మాత్రమే తిరిగి ప్రచారం చేశాడని గతమెంతో ఘనకీర్తి ఉందో గుర్తుచేసి కూల్ చేశారు.

పార్టీనిర్ణయాలను ఎవరు ధిక్కరించిన కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరి కలు చేసిన టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంటే మహేష్ కుమార్‌గౌడ్ ఒక మెట్టుకు దిగి ఉడతబెదిరిం పులకు బయపకండని దౌత్యం చేయడంతో విహెచ్ కథసుఖాంతంగా మారింది.

# తెలంగాణ టెట్‌కు దరఖాస్తులు షురూ!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి27:** తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టిఎస్ టెట్-2024)కు దరఖాస్తుల ప్రక్రియ మొదలైంది.

అర్హులైన ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఏప్రిల్ 10వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. షెడ్యూల్ ప్రకారం ఆన్‌లైన్‌లో ఆధారిత టెట్ పరీక్ష మే 20 నుంచి జూన్ 3 మధ్య రెండు సెషన్లలో నిర్వహిస్తారు. ఈ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి 11-30 గంటల వరకు,అలాగే మధ్యహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4-30 గంటల వరకు ఉంటాయి. మే 15 నుంచి హాల్ టిక్కెట్లు అందుబాటులోకి వస్తాయి. టెట్ ఫలితాలు జూన్ 12న విడుదల చేస్తారు.

టెట్ ఒక పేపర్ రాసేందుకు రూ.1000,రెండు పేపర్లు రాసేందుకు రూ.2వేలు చొప్పున దరఖాస్తు రుసుం చెల్లించాల్సి ఉంటుంది. టెట్ పేపర్1 రాసేందుకు డీఈడీ,పేపర్2 రాసేందుకు డిగ్రీ,బీఈడీ పూర్తి చేసి ఉండాలి. సర్వీస్ టీచర్లు సైతం టెట్ రాయొచ్చు, సర్వీస్ టీచర్లు టెట్ రాసేందుకు ఎవరి అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదు.

వార్త

సంతృప్తే మనిషికి సహజమైన సంపద. భోగాలు, విలాసాలు కృత్రిమమైన దారిద్ర్యం వంటివి.

-సోక్రటీస్

# తెలుగును నిర్లక్ష్యం చేయొద్దు

తెలుగు భాష విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు కడుపు చించుకుంటే కాళ్లమీద పడ్డట్టుగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లోనే తెలుగు భాషకు జరుగుతున్న అన్యాయం,అందువల్ల సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకుంటే ఆవేదన కలగకతప్పదు. తెలుగు ప్రజల ప్రతినిధులమని గొప్పలు చెప్పుకుంటున్న నేతలు తెలుగుభాష వివాదానికి గురవుతున్నా పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఎక్కడో ఉన్న పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తెలుగు భాషను గుర్తించి ఆ రాష్ట్రంలో తెలుగువారిని భాషాపరమైన మైనార్టీలుగా గుర్తించి ఆ ప్రభుత్వం మూడేళ్ల క్రితమే ప్రకటించి ప్రోత్సహిస్తున్నది. ఇలాచేయడం వెనుక రాజకీయ ప్రయోజనాలు ఉన్నాయనే విమర్శలు ఉన్నా తెలుగు భాషకు ఒక గుర్తింపు ఇవ్వడం తెలుగు ప్రజలు సంతోషించదగ్గ పరిణామం. దేశవ్యాప్తంగా ఆమాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా కూడా తెలుగుభాష మాట్లాడేవారు అసంఖ్యాకంగా ఉన్నారు. కానీ తెలుగు భాష ప్రాముఖ్యత, మాట్లాడేవారి సంఖ్య రానురాను తగ్గిపోతున్నదేమోననిపిస్తున్నది. దేశభాషల్లో ప్రథమ స్థానం హిందీదే. రెండోస్థానంలో బెంగాల్ ఉంది. 2001లో 8.1 శాతం ప్రజలు బెంగాలీ మాట్లాడుతుండగా, 2011 నాటికి 8.3 శాతానికి చేరి దేశంలో రెండోస్థానాన్ని ప్రకటించుకున్నది. అప్పట్లో 7.19 శాతం మంది ప్రజలు మాట్లాడే తెలుగు భాష మూడోస్థానంలో ఉంది. కానీ 2011 నాటికి తెలుగు మాట్లాడేవారి సంఖ్య 6.93 శాతానికి పడిపోవడంతో మూడోస్థానాన్ని మరాఠి భాషదక్కించుకున్నది. 2001లో 6.99 శాతంతో ఉన్న మరాఠి భాష 2011 నాటికి 7.09 శాతానికి పెరగడంతో తెలుగు నాలుగోస్థానానికి తగ్గిపోయింది. ఇలా ఇతర భాషలు క్రమేపీ పెరుగుతుంటే తెలుగు మాత్రం తగ్గిపోతున్నదేమోననిపిస్తున్నది. తెలుగు భాషకు పుట్టినిల్లు అయిన తెలుగు రాష్ట్రాల్లోనే తెలుగును ఏమాత్రం అమలు చేస్తున్నారో పరిశీలిస్తే నేతల త్రికరణ శుద్ధి అర్థం అవుతుంది. ప్రపంచమే గ్లోబల్ విలేజ్‌గా మారిందని, సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంటే తెలుగు, తెలుగు అంటూ పరిమితులు గీసుకుంటే ఎలా అని ప్రశ్నించేవారు లేకపోలేదు.అభివృద్ధివైపు పరుగులీడాల్సిందే.అందుకు అనుకూలమైన అవసరమైన భాష నేర్చుకోవాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. కానీ మాతృభాషపై అభిమానం చంపుకోవడం ఏమాత్రం మంచిది కాదు. మాతృభాషగా విశేషస్థానం కలిగిన తెలుగును బలిపెట్టి మరో భాషకు అగ్రతాంబూలాలు ఇవ్వడం ఏమాత్రం క్షమించరాని నేరం. తెలుగు రాష్ట్రాల్లో అదే జరుగుతున్నది. ఇంగ్లీషులో చదివించడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. తెలుగు మాట్లాడేవారిని ప్రభుత్వ కార్యాలయాల్లో సైతం చిన్నచూపు చూడడం పరిపాటి అయింది. కొందరు తెలుగులో తమ భావాలను స్పష్టంగా వ్యక్తం చేయగలిగినా, ఆంగ్లంలో వ్యక్తం చేసే పరిజ్ఞానం లేకపోయినా వచ్చీరాని మాటలతో ప్రయత్నిస్తున్నారే తప్ప స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడటానికి నామోషిగా భావించే రోజులు దాపురించాయి. తెలుగుభాష అమలుకు ఎన్నో చట్టాలు చేశారు. మరెన్నో నిబంధనలువిధించారు. వాటి అమలు గూర్చి పట్టించుకోవడం లేదు.పేరుకు అధికార భాషా సంఘాన్ని ఏనాడో ఏర్పాటు చేశారు.విభజన తర్వాత రెండు రాష్ట్రాల్లో రెండు అధికారభాషాసంఘాలు ఏర్పడ్డాయి. తెలుగు రాష్ట్రాల్లో తెలుగును నిబంధనల ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకునే అధికారాన్ని అయినా కట్టబెట్టలేదు. తెలుగు భాషకు ఎంతో సుదీర్ఘమైన చరిత్ర ఉంది. క్రీ.పూ నాటికే తెలుగుభాష ఉన్నట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి. క్రీ.పూ 200 సంవత్సరాల నుంచి తెలుగు ఉనికిని చాటే శాసనాలు ఎన్నో ఉన్నాయి.కడపజిల్లా కులమల్ల ఎర్రగూడి పాడువద్ద లభించినశాసనాలు క్రీ.శ577కు సంబంధించినవి. వీటిని రేనాటి చోళవంశానికి చెందిన రాజు ఎరికల్ ముతురాజ్ ధనుంజయుడు చెక్కించాడని చరిత్ర చెబుతున్నది. అంతకుముందు కూడా శాతవాహన రాజుహాలుడు క్రీ.శ ఒకటో శతాబ్దంలో సేకరించిన గాథా, సప్తశతిలో ఎన్నో తెలుగు పదాలు ఉన్నట్లు చరిత్రకారులు చెబుతున్నారు. ఏ కోణంలో చూసినా తెలుగు భాషకు రెండువేల సంవత్సరాలకుపైగా చరిత్ర ఉన్నట్లు వెల్లడవుతున్నది. భారత్ నుంచి అరబ్‌లు, అఫ్ఘాన్‌లు, ఫ్రెంచి, డచ్,బ్రిటిష్ తదితర విదేశీయుల ద్వారా అపారమైన భారతీయ సంపద విదేశాలకు తరలిపోయింది. ఈ సంపదతో పాటు సాహిత్యానికి సంబంధించిన అనేక విషయాలు మరుగునపడిపోయాయి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా తెలుగు భాషకు సముచిత ప్రాధాన్యత ఇవ్వలేదని చెప్పొచ్చు. అలాని ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. తెలుగుభాషాభివృద్ధికి ఎన్నో సదస్సులు సమావేశాలు నిర్వహిస్తూనే ఉన్నారు. ప్రపంచ తెలుగు మహాసభలు కూడా ఎంతో ఘనంగా జరుపుతున్నారు. కానీ తెలుగు రాష్ట్రాల్లో తెలుగు అమలులోజరుగుతున్న నిర్లక్ష్యం అంతా ఇంతా కాదు. ఇందువల్ల సామాన్యులు కూడా ఇబ్బంది పడుతున్నారు. అటు అభివృద్ధిపైన, ఇటు శాంతిభద్రతలపైన ఈ ప్రభావం పడుతుందంటే ఆశ్చర్యం కలగకమానదు. పోలీసుస్టేషన్లలో నమోదవుతున్న కేసులు, న్యాయస్థానాల్లో వాదన,ప్రతివాదనలు, తీర్పులు ప్రభుత్వ కార్యాలయాల్లో ఉత్తరప్రత్యుత్తరాలు, ఉత్తర్వులు అన్నీ ఆంగ్లంలో ఉండడంతో సామాన్యులకు అర్థంకాకుండా పోతున్నాయి. కనీసం ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ తెలుగు అమలుకు త్రికరణశుద్ధిగా కృషి చేస్తే సామాన్యులకు ఎంతో మేలు చేసినవారవుతారు.

అత్యాశ దుర్గుణమే అయినప్పటికీ తరచుగా అది గొప్పతనానికి దోహదం చేస్తుంది.



జోసెఫ్ కన్రాడ్

పొగిడేవారు లేనప్పుడు, కష్టాలు చుట్టుముట్టినప్పుడు మనల్ని మనం బాగా తెలుసుకోగలం.



శామ్యూల్ జాన్సన్

# ప్రజావాక్కు



### ఉపయోగం లేని ప్రకటనలెందుకు?

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్నికలు సమీపిస్తున్న ఈ నేపథ్యంలో మెగాడిఎస్సీ ప్రకటన చేయడం వల్ల ఎవరికీ ఉపయోగం ఏమీలేదు.నిజానికి ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ల అవసరం ఈ రోజుల్లో లేదు. ఉన్న టీచర్లనే వాళ్ల కొన ఊపిరి ఉన్నంతవరకు కొనసాగిస్తే సరిపోతుంది. ఫిజికల్‌గా పనిచేసే ఆర్టీసీ డ్రైవర్లను, ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్లో పనిచేసే కఠినమైన పనులుచేసే ఉద్యోగులను, పాఠశాలల్లో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులను యాభైయేళ్లకే పదవీవిరమణ చేయిస్తేసరిపోతుంది. ఈ కాలంలో కేంద్ర ప్రభుత్వాలు అయితేనేమి,రాష్ట్ర ప్రభుత్వాలు అయితేనేమి ఒక యేడాదికి ఒకసారి ఉద్యోగాలు కాంటాక్టు బేసిస్ ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో చేసుకుంటూ ఉన్నారు. వారినే అలా కొనసాగిస్తూ ఉంటారు. ఒక సంవత్సరం పోయిన వెంటనే వారిని తీసివేసి కొత్తవారిని తీసుకుంటే ఇంకొకరికి ఉపాధి లభిస్తుంది.

-వి. భాస్కర్‌రావు, బొబ్బిలి

### తగ్గని అసమానతలు

పేదరికం తగ్గినా అసమానతలు తగ్గకపోవడం విచారకరం. దేశంలో 41 కోట్ల మంది పేదరికం నుండి బయటపడ్డారని అది గ్రామీణ ప్రాంతాలలో పేదరికం 55 శాతం నుండి 33 శాతానికి చేరుకుందని ముఖ్యంగా బీహార్,అసోం, మధ్యప్రదేశ్, రాజస్థాన్,ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాలలో ఆ పేదరికం ఎక్కువ మొత్తంలో తగ్గిందని గతదశాబ్దానికిపైగా లెక్కలలో తేలిన నేపథ్యంలో ఇప్పుడు ప్రభుత్వం చేయవలసింది అసమానతలు తగ్గింపునకు కార్యాచరణ చేపట్టడం ముందున్న అసలు సవాల్. ఈ అసమానతలను వెంటనే తగ్గించాలి.

-కె.రామారావు, హైదరాబాద్

### అతిథి గృహాలను నిర్మించాలి

కనీసం పాత మండల కేంద్రాలలో అతిథి గృహాలను నిర్మించడానికి ప్రభుత్వం చొరవచూపాలి. అతిథి గృహాల నిర్మాణం అవశ్యకతను గుర్తించాలి.జిల్లాస్థాయి అధికారులు, మంత్రులు వచ్చినప్పుడు వారు కాసేపు విశ్రాంతి తీసుకోవడానికి, సేద తీరడానికి ఈ అతిథి గృహాలు ఉపయోగపడతాయి. ఇలా అమాత్యులు అతిథిగృహాల దగ్గర ఉన్న సమయంలో ప్రజలు తమ సమస్యలు సైతం విన్నవించుకోవచ్చు. అతిథిగృహాల నిర్మాణం తప్పనిసరి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### పెరుగుతున్న అప్పులు

గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి కొత్తగా ఏర్పడిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ మెడలో మోయలేని అప్పుల పూలమాల వేసింది. అప్పుల ఊబి నుండి బయట పడే మార్గాలు అన్వేషించాలి. ప్రభుత్వ యంత్రాంగాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి. అప్పుడే ఆరు గ్యారంటీలకు గ్యారంటీ ఉంటుంది. సంక్షేమ పథకాలు అర్హత ఉన్నవాళ్లే లబ్ధి పొందాలి. గతంలో ప్రభుత్వం చేసిన తప్పులు చేయకుండా నిర్దిష్ట నిర్మాణాత్మక ప్రణాళికతో ఆచితూచి అడుగులు వేస్తూ సుపరిపాలన సాగించాల్సిన బాధ్యత కొత్త ప్రభుత్వంపై ఉంది. ప్రతిపక్షాలు వేలెత్తి చూపే అవకాశం ఇవ్వకుండా అన్ని కోణాల్లో రాష్ట్ర అభివృద్ధి సాధించినప్పుడే తీసుకున్న బాధ్యతకు న్యాయం చేకూర్చినవారవుతారు.

- పి. లక్ష్మిప్రియ, నెల్లూరుజిల్లా

### రైల్వేలైన్ల అనుసంధానం జరిగేనా?

గత సుమారు నాలుగు దశాబ్దాల కాలంగా కాకినాడ పోర్టు పిఠాపురం రైల్వేమెయిన్ లైన్ అనుసంధానం చేయాలని కోరిన ప్రయాణికుల కోరిక ఎండమావిగానే ఉన్నది. ప్రస్తుతం కాకినాడ ప్రాంతం స్మార్ట్‌సిటీగా ఎంతో అభివృద్ధి చెందుతున్నది. నిత్యం వేలాది ప్రయాణికులు తూర్పు ప్రాంతాలకు అనగా విశాఖపట్నం, ఒడిశా,బెంగాల్ ప్రాంతాలకు ప్రయాణం చేస్తున్నారు. కానీ కాకినాడ పోర్టుకు ప్రయాణికులు చేరుటకు రైళ్లు లేవు. సామర్ల కోట స్టేషన్‌లో రైళ్లు మారి దూర ప్రాంతాల నుంచి కాకినాడ చేరవలసి వస్తున్నది. కావున 2024 బడ్జెట్‌లో ఈ రైల్వేలైన్ల పునఃపరిశీలనకు హెచ్చు నిధులు కేటాయించాలి.

–జె.సుధాకర్ పట్నాయక్, కాకినాడ

### అన్నదాతలను ఆదుకోండి

అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పనిచేసి పంటలు పండించే పంటల మద్దతు ధరలను మాత్రం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచడం లేదు. పంట సాగు కోసం పెట్టిన పెట్టుబడిలో 50 శాతం కలిపి మద్దతు ధరను నిర్ణయించాలని 'స్వామినాథన్' కమిటీ సిఫార్సులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదు. దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కావునా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా కర్షకులు పండించే పంటలకి అయ్యే సాగు ఖర్చులను కూడా లెక్కల్లోకి తీసుకొని వారు నష్టపోకుండా అన్ని పంటల మద్దతు ధరలను పెంచాలి.

-ఎన్.రామకృష్ణ, వరంగల్‌జిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ప్రభుత్వ విద్యలో నాణ్యతను పెంచేదెలా?

*ప్రభుత్వం ద్వారా నేరుగా జీతభత్యాలు పొందుతున్న పాఠశాలలన్నింటిని 'ఆంధ్రప్రదేశ్ విద్యాసవరణ చట్టం'ద్వారా ఒకే గొడుగు కిందకు చేర్చి మున్సిపాలిటీ, ప్రభుత్వ,స్థానిక సంస్థ పాఠశాలలనే తేడా లేకుండా, అన్నిటిని ప్రభుత్వ పాఠశాలలుగానే పరిగణించి పరిపాలన కొనసాగాలి. సర్వశిక్ష అభియాన్ పూర్తిగా రద్దుచేసి డీఈఓ కంట్రోల్‌లోనే పరిపాలన జరిగే విధంగా, పేదపిల్లల పాఠశాలలను రక్షించాలి.ప్రభుత్వ పాఠశాలల్లో ఏవిద్యార్థులైయితే చదువుచున్నారో ఆవర్గాల నుండే ఉపాధ్యాయులు ఉన్నప్పుడేవారికి మనువాద ప్రభుత్వ పాల నలో సరైనన్యాయం చేకూర్చుతుంది.ప్రైవేటు యాజమాన్యంలో చదువుతున్న పిల్లలకు అమ్మఒడిని పూర్తిగా నిషేధించాలి. ఇప్పటికే 20లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలో చేరిఉన్నారు. ఉపాధ్యాయుల నియామకాలను చేపట్టాలి.*

బేతాళ సుదర్శనం

భారత మనువాద ప్రభుత్వాల పాలనలో న్యూ- ఎడ్యుకేషన్ పాలసీ ద్వారా పౌరుల విద్యను సామాజికంగా విధ్వంసం చేయడమే దిగ్భ్రాంది కలిగించే విషయం.ప్రభుత్వ పాఠశాలలు సక్రమంగా పనిచేస్తున్నట్టు సమాజానికి కనపడాలి గాని, అందులో విద్యను అభ్యసించే విద్యార్థులకు కనీస అభ్యాసన సామర్థ్యాలు ఉండకూడదనే విద్యాశాఖలోని పరిపాలన నిర్వహణ నిర్వహించే ఉన్నత ఉద్యోగుల లక్ష్యంగా కనబడుతుంది. ప్రభుత్వ విద్య ఉమ్మడి జాబితాలో ఉంది కనుక చాలా రాష్ట్రాలు మనువాద ప్రభుత్వాలు ప్రవేశ పెట్టి నూతన విద్యావిధానాన్ని వ్యతిరేకిస్తున్నాయి.మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, హర్యానా, గుజరాత్‌లలో ఎన్ఇపి ఎందుకు అమలు కావడం లేదోఆలోచించాలి. జాతీయ విద్యా విధానాన్ని బీహార్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, కేరళ, ఒడిశా, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలు అమలు చేయడానికి నిరాకరించాయి. తమిళనాడు ముఖ్యమంత్రి డిఎంకే స్టాలిన్ ఇటీవల రాజ్యాంగంలోని 7వ షెడ్యూల్‌లోని ఉమ్మడి జాబితా నుండి విద్యను తిరిగి రాష్ట్రజాబితాలోకి తీసుకురావాలని ఉద్వేగ భరితమైన విజ్ఞప్తిచేశారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలల నుండి మూడు, నాలుగు, ఐదు తరగతులను దూరంగా ఉన్న ఉన్నత పాఠశాలలో కలిపారు. రాష్ట్రంలో 5,900 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నత పాఠశాలలతో పాక్షికంగా విలీనం చేశారు. జాతీయ విద్యా విధానం మార్గదర్శకాల ప్రకారం విద్య నాణ్యతను మెరుగుపరచడం దీని ఉద్దేశ్యం. దాదాపు 2.4 లక్షల మంది విద్యార్థులను ఉన్నత పాఠశాలలకు తరలించారు. 63% తరగతి విద్యార్థులు ఎపిలో తరగతి వాక్యాన్ని చదవలేరు. ఎఎస్ఇఆర్ 2022 ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక పాఠశాలల నుండి ఉన్నత పాఠశాలలకు, తదుపరి తరగతులకు మారుతున్న విద్యార్థులలో అభ్యాసన స్థాయిల పరంగా వార్షిక విద్యాస్థితి నివేదిక 2022 భయంకరమైన సత్యాలను బహిర్గతం చేసింది.ఆంధ్రప్రదేశ్‌లోని 5వ తరగతి నుండి సర్వే చేయబడిన విద్యార్థులలో 36.3 శాతంమంది మాత్రమే క్లాస్ ॥ పాఠ్యాంశాలను చదవగలరు. 8వ తరగతి విద్యార్థులలో 33శాతం మంది క్లాస్ ॥ టెక్స్‌ట్ చదవలేరు. ॥। తరగతి నుండి మొత్తం విద్యార్థులలో 66 శాతం మంది తీసివేత (వ్యవకలనం) తెలియదు. 8వ తరగతి నుండి 48 శాతం కంటే ఎక్కువమంది విద్యార్థులు భాగహారం సాధారణ విభజనను పరిష్కరించలేకపోవడం ఇది విషాదకరమైన తీరు 5వ తరగతి పిల్లల్లో 70% మంది విభజన చేయలేరు.2018లో నిర్వహించిన అదే అధ్యయనంతో పోలిస్తే రాష్ట్రంలోని విద్యార్థుల అభ్యాస స్థాయిలో బాగా తగ్గుదల ఉంది.దీనికి పాక్షికంగా కోవిడ్-19 మహమ్మారి కారణమని చెప్పవచ్చు.ఉదాహరణకు, సర్వేచేయబడిన ఐదవ తరగతి పిల్లలలో 60 శాతం మంది 2018లో క్లాస్ ॥ వచనాన్ని చదవగలరు. 20022 అధ్యయనంలో ఇది 36.3%కి తగ్గింది. 8వ తరగతి విద్యార్థుల రీడింగ్ అసెస్ మెంట్ విషయానికొస్తే, ఇది 2018లో 78%కంటే 67% తగ్గింది. 2018తో పోలిస్తే అన్నితరగతులకు అంకగణిత మూల్యాంకనంలో ఇదేవిధమైన క్షీణత కనిపించింది.విద్య అనేది మూఢ నమ్మకాలు, ద్వేషం,హింస నుండి విముక్తమైన మనస్సులను సృష్టించాలి, జాతీయ ఐక్యత, సామాజిక ఐక్యత, మత



పరమైన సామరస్యం పెంపొదించడానికి ముఖ్యమైన వాహనంగా మారాలి. వ్యక్తులు, సమాజంలో నైతిక, మానవాతీత విలువలను పెంపొందించడమే సాధనంగా ఉండాలి. పౌర సమాజం నిర్లిప్తతతో ఉంటే మరల దేశంలో ఆధునిక మనువాద పాలేరు వ్యవస్థ పునరావృతం అవుతుంది. ఒక దేశ విద్యావ్యవస్థను పౌరులు సరిదిద్దుకోలేకపోతే, భవిష్యత్తులో తీవ్ర అంతర్యుద్ధం కూడా సంభవిస్తుంది.పేద పిల్లల ప్రభుత్వ విద్యను సరైన గాడిలో పెట్టాలంటే, ముందుగా (సెల్ఫోన్ను) చరవాణిని ఉపాధ్యాయులకు దూరం చేయాలి. నిర్బంధంగా ఉపాధ్యాయులు ఏ ఒక్కరూకూడా పాఠశాలలకు సెల్‌ఫోన్లను అనుమతించరాదు.నిరంతర గూగుల్ షీట్ రిపోర్ట్‌లు, అతి ముఖ్యంగా ప్రభుత్వదృష్టిలో ఉపాధ్యాయుల బోధన సామర్థ్యానికి ఉపయోగపడే యాప్స్‌మొత్తాన్ని కూడా తృణీకరించాలి. స్కూల్ కాంప్లెక్స్ నిర్వహణను పూర్తిగా విస్మరించాలి. దీక్ష, నిష్ఠ,ఫిర్కి, స్విఫ్ట్‌చార్ట్, యూట్యూబ్ ద్వారా ఉపాధ్యాయులను మానసికంగా హింసించడం పూర్తిగా ఆపివేయాలి. టొఫెల్, ఇంటర్నేషనల్ బాకలారియేట్ ఆర్గనైజేషన్ ప్రపంచ వ్యాప్త పాఠశాలల సంఘం కోసం నాలుగు ఉన్నత-నాణ్యత, సవాలుతో కూడిన విద్యాకార్యక్రమాలను అందిస్తుంది.మెరుగైన, మరింత శాంతియుత ప్రపంచాన్ని సృష్టించే లక్ష్యంతోఉంది. ఈ ప్రోగ్రామ్‌లకు మద్దతుగా రూపొందించిన మెటీరియల్‌ల శ్రేణిలో ఈ ప్రచురణ ఒకటి.దీనిని ప్రస్తుతం ఆపివేయాలి.అధికారుల కమిషన్ల కోసం కక్కుర్తిపడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల పనిదినాలకు నష్టం కలిగే విధంగా ప్రణాళికలు ఉన్నవి. విద్యాశాఖ ప్రవేశపెడుతున్న ఎపిపిఎస్ వలన ప్రయోజనం ఉన్నదా లేదా అనే అభిప్రాయాన్ని వ్యక్తిగతంగా తెలుసుకొన డానికి గూగుల్ షీట్‌ను నింపమని కోరుచున్నారు.ఉపాధ్యాయుల్లో ఉండే భయంతో కూడిన భక్తి,ఉదార స్వభావం వలన ప్రభుత్వంతో ఎందుకొచ్చిన గొడవఅని,ఆన్లైన్ పాఠాల వలన ఎంతో ప్రయోజనం ఉందని పేర్కొనడంతో మానసిక హింస పెద్దఎత్తున మొదలైంది.విద్యేతరపనుల్లో బిజీగాఉన్న బడి బయటఉన్న ఉపాధ్యాయులను పాఠశాలల్లో చేర్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నది. పాఠశాలలకు ఇస్తున్న మెయింటెనెన్స్ గ్రాంట్‌ను గత రెండు సంవత్సరాలుగా నిలిపివేశారు.వాటిని వెంటనేమంజూరు చేయాలి.మెటర్నటీ లీవ్, దీర్ఘకాలిక మెడికల్ లీవ్ ఉపయోగించుకుంటున్నా ఉపాధ్యాయుల స్థానంలో తాత్కాలికంగా పనిచేయుటకు విద్యావాలంటీర్లను నియమించుకునే హక్కును ప్రధానోపాధ్యాయులకు ఇవ్వాలి. ఒకటి నుండి ఐదు తరగతుల వరకు ప్రాథమిక పాఠశాలలో విద్యాబోధన జరిగేటట్లు ప్రతి ఐదు తరగతులకు ఐదుగురు ఉపాధ్యాయులను, ఒక పిఈటిని హెడ్మాస్టర్ పోస్టులు శాంక్షన్ చేయబడాలి.గతంలోప్రవేశపెట్టబడిన క్లాప్‌ప్రోగ్రాం మాదిరిగానే చదవడం,రాయడం, నాలుగు చతుర్విధ ప్రక్రియలు,సబ్జెక్టులపై విషయ జ్ఞానాన్ని పరిశీలించే ప్రోగ్రామును తిరిగిప్రవేశపెట్టబడాలి. ప్రభుత్వం ద్వారా నేరుగా జీతభత్యాలు పొందుతున్న పాఠశాలలన్నింటిని 'ఆంధ్రప్రదేశ్ విద్యా సవరణ చట్టం'ద్వారా ఒకే గొడుగు కిందకు చేర్చి మున్సిపాలిటీ, ప్రభుత్వ,స్థానిక సంస్థ పాఠశాలలనే తేడా లేకుండా, అన్నిటిని ప్రభుత్వ పాఠశాలలు గానే పరిగణించి పరిపాలన కొనసాగాలి. సర్వశిక్ష అభియాన్ పూర్తిగా రద్దుచేసి డీఈఓ కంట్రోల్‌లోనే పరిపాలన జరిగే విధంగా, పేదపిల్లల పాఠశాలలను రక్షించాలి.ప్రభుత్వ పాఠశాలల్లో ఏవిద్యార్థులైయితే చదువుచున్నారో ఆవర్గాల నుండే ఉపాధ్యాయులు ఉన్నప్పుడేవారికి మనువాద ప్రభుత్వ పాలనలో సరైనన్యాయం చేకూర్చుతుంది.ప్రైవేటు యాజమాన్యంలో చదువుతున్నపిల్లలకు అమ్మఒడిని పూర్తిగా నిషేధించాలి. ఇప్పటికే 20లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలో చేరిఉన్నారు. ఉపాధ్యాయుల నియామకాలను చేపట్టాలి. ●

# లేచి పడిన కెరటం కేజ్రీవాల్!

డాక్టర్ తిరునహరిశేషు

భారతదేశ రాజకీయాలలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో అరెస్టు కావడం దేశ రాజకీయాలలో సంచలనానికి కేంద్ర బిందువైందనే చెప్పాలి. ఖరగ్‌పూర్ ఐఐటి విద్యార్థిగా ఐఆర్ఎస్ అధికారిగా పనిచేసిన కేజ్రీవాల్ 2011లో అన్నాహజారే, ప్రశాంత భూషణ్, కిరణ్‌బేడీ,యోగేంద్ర యాదవ్‌లతో కలిసి అవినీతికి నల్లధనానికి వ్యతిరేకంగా జన్‌లోక్‌పాల్ బిల్లు కోసం జరిగిన పోరాటంతో వెలుగులోకి వచ్చి 2012లో దేశంలో ఉన్న అవినీతిని చీపురుతో ఊడ్చేస్తామనే నినాదంతో ఆమ్ ఆద్మీపార్టీని ఏర్పాటు చేసి ఒక సంవత్సరకాలంలోనే 2013లో ఢిల్లీ శాసనసభకి జరిగిన ఎన్నికలలో గెలిచి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టడం దేశరాజకీయాలలో సంచలనంగానే చెప్పాలి. దేశ రాజకీయాలలో మోడీ హవాకి ఎదురు నిలిచి 2015, 2020 ఢిల్లీ శాసనసభ ఎన్నికలలో ఆమ్‌ఆద్మీ పార్టీని గెలిపించడమే కాదు 2014 లోక్‌సభ ఎన్నికలలో వారణాసి లోక్‌సభ స్థానం నుండి మోడీ పైనే పోటీ చేసి మోడీకి తానే బలమైన ప్రత్యర్థిననే సంకేతం పంపినాడు. ఆమ్ ఆద్మీపార్టీని ఢిల్లీకి మాత్రమే పరిమితం చేయకుండా పార్టీని పంజాబ్‌కి విస్తరించి అధికారం దక్కించుకోవడం గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, గోవా లాంటి రాష్ట్రాలకు కూడాపార్టీని విస్తరించి దేశంలో ఆమ్ ఆద్మీ పార్టీని ఒక బలమైన జాతీయ పార్టీగా నిలబెట్టాడు. కేజ్రీవాల్ నాయకత్వంలో ఢిల్లీలో ఆమ్ ఆద్మీపార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పటివరకు ప్రాచుర్యం పొందిన గుజరాత్ మోడల్ స్థానే ఢిల్లీ మోడల్ దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నది. కేజ్రీవాల్ ముఖ్యమంత్రిగా ఢిల్లీ ప్రభుత్వం విద్య ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో, ఆరోగ్యం ప్రభుత్వ ఆస్పత్రిలో పేదలకు నాణ్యమైన వైద్యం, తాగునీరు, మురికివాడలో నివసించే ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో తీసుకువచ్చిన సంస్కరణలు కేజ్రీవాల్‌ని దేశంలో ఒక విలక్షణమైన నాయకుడిగా నిలబెట్టడమేకాదు అతని ప్రతిష్టను కూడా పెంచిందనే చెప్పాలి. కేజ్రీవాల్ ప్రభుత్వ విద్యలో ఆరోగ్యరంగాలలో తీసుకొచ్చిన సంస్కరణలు కానీ మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం పేద మహిళలకు ఆర్థిక నగదు సహాయం లాంటి పథకాలను ఇతర రాష్ట్రాలు కూడా అనుసరిస్తున్నాయంటే కేజ్రీవాల్ పనితీరుని అంచనా వేయవచ్చు. విద్య ఆరోగ్య సంస్కరణల ద్వారా కేజ్రీవాల్ ప్రభుత్వం ఎంత ప్రాచుర్యం పొందిందో ఢిల్లీ లిక్కర్ పాలసీలో చోటు చేసుకున్న అక్రమాల వలన ఢిల్లీ ప్రభుత్వం కేజ్రీవాల్ కూడా అంతే విమర్శల పాలయ్యారు అనేది కూడా వాస్తవం.2020లో కేజ్రీవాల్ మూడోసారి ఢిల్లీలో అధికారంలోకి వచ్చిన తర్వాత రూపొందించిన లిక్కర్ పాలసీ, ముడుపులు తీసుకొని ప్రైవేట్ వ్యక్తులకు ప్రైవేట్ లిక్కర్ వ్యాపారులకి అనుకూలంగా ముఖ్యంగా సౌత్ గ్రూపులోని ఇండోస్పిరిట్ నుండి 100 కోట్లరూపాయల ముడుపులు తీసుకొని తయారు చేశారనే ఆరోపణలతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్,సిబిఐ చేస్తున్న విచారణ సందర్భంగా ఆమ్ ఆద్మీపార్టీకి చెందిన విజయ్ నాయర్ అరెస్టుతో ప్రారంభమైన అరెస్టుల పరంపర ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా సంజయ్ సింగ్ అరెస్టుతోపాటు ఇప్పుడు కేజ్రీవాల్ వరకు అరెస్టులు కొనసాగడంతో ఆమ్ ఆద్మీ పార్టీ కేజ్రీవాల్ ప్రతిష్ట మసకబారిందనే చెప్పాలి. కంటోన్మెంట్ ఏరియాలో కేంద్రపాలిత ప్రాంతాలలో లిక్కర్‌వ్యాపారం ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఉండాలనే నిబంధనను తోసిరాజని ఢిల్లీ ప్రభుత్వం ప్రైవేట్ వ్యక్తులకి వ్యాపారులకి లిక్కర్ సేల్స్‌ని అప్పగించడం ఒక తప్పు అయితే లిక్కర్ పాలసీని ఆమోదించకముందే వ్యాపారులకు లీక్ చేయడంతో ఢిల్లీ ప్రభుత్వం వ్యాపారులతో లాలూచీ పడిందనేఅభిప్రాయం కలగకమానదు. ఢిల్లీ లిక్కర్‌పాలసీ ప్రైవేట్ మద్యం వ్యాపారులకి అనుకూలంగా తయారు చేసినందుకు సౌత్‌గ్రూప్ నుండి 100 కోట్ల రూపాయల ముడుపులు తీసుకొని ఆమ్‌ఆద్మీ పార్టీ పంజాబ్, గుజరాత్, గోవా,శాసనసభ ఎన్నికలలో ఖర్చు చేసిందనే ఆరోపణలు వస్తున్నాయి. మోడీకి బలమైన ప్రత్యర్థిగా ఎదుగుతున్నందుకే మాపై కక్షగట్టి లేని లిక్కర్ కుంభకోణాన్ని మాపై మోపుతున్నారని కేజ్రీవాల్ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. లిక్కర్ కుంభకోణంలో మనీ లాండరింగ్ జరిగిందనే ఆరోపణలు తప్పరెండు సంవత్సరాలుగాజరుగుతున్న దర్యాప్తులో దర్యాప్తు సంస్థలు సేకరించిన ఆధారాలేమిటని కేజ్రీవాల్ ప్రశ్నిస్తున్నారు. ఆమ్ ఆద్మీపార్టీపై రాజకీయ కక్షసాధింపు కోసం కేంద్ర ప్రభుత్వం దర్యాప్తుసంస్థలని దుర్వినియోగం చేస్తుందనేది కేజ్రీవాల్ ప్రధాన ఆరోపణ.ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో ఆరోపణలు ఎలా ఉన్నా అవినీతి వ్యతిరేక ఉద్యమం నుండి అధికారంలోకి వచ్చి అదేఅవినీతి ఆరోపణలలో చిక్కుకొని అరెస్టు కావడం విచిత్రంగా కనిపించకమానదు. రామన్ మెగాసేస్ అవార్డుపొందిన కేజ్రీవాల్ లాంటి వర్తమాన రాజకీయ నాయకులపై ఈవిధమైన ఆరోపణలురావడం నీతివంతమైన పాలన కోరుకునే వారిని నిరాశపరిచిందనే చెప్పాలి. ●

# భూ సంస్కరణలతోనే భూ పంపిణీ!

బొల్లిమంత సాంబశివరావు

భారతదేశ వ్యవసాయ ఉత్పత్తి అర్థభూస్వామ్య సంబంధమా, పెట్టుబడిదారీ సంబంధమా అన్న దానిపై వాదన ప్రతివాదనలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అర్థభూస్వామ్య ఉత్పత్తి విధానం ఏమిటన్నది, అది భారత దేశంలో కొనసాగుతున్నదా లేదా అన్నది పరిశీలిద్దాం! దేశ సామాజికవ్యవస్థ స్వభావంపై సరైన అంచనా ఉంటేనే వ్యవసాయరంగ ఉత్పత్తుల స్వభావాన్ని అర్థం చేసుకోగలుగుతాము. వలసపాలనలో గ్రామీణ స్వయం పోషక రైతాంగ వ్యవసాయం విచ్ఛిన్న ఫలితంగా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ విచ్ఛిన్నం కావటం, భూస్వామ్య విధానం, ధనిక రైతాంగం ఒక కొత్తవర్గంగా అభివృద్ధి చెందటం జరిగింది. ఈ పరిస్థితులు పెట్టుబడిదారీ వ్యవసాయం మొలకెత్తి వృద్ధి చెందకపోవటం, ఉత్పత్తి విధానం తగినంతగా మార్పు చెందకపోవటంతో పెట్టుబడిదారీవ్యవసాయానికి బదులు సంకర వ్యవసాయ రూపాలు ఏర్పడ్డాయి. వ్యవసాయంలో సామ్రాజ్యవాద చొరబాటును సులభతరం చేసేందుకు 1970లో భారత ప్రభుత్వం ప్రణాళికలు బ్యాంకింగ్ వ్యవస్థ ద్వారా వ్యవసాయ రంగానికి కొన్ని ప్రయోజనాలు కల్పించింది. బడాభూస్వామి వర్గానికి నష్టం జరగకుండా ఆ ప్రయోజనాలు కల్పించబడ్డాయి. ఆహార సంక్షోభాన్ని ఎదుర్కొనే పేరుతో బడాపెట్టుబడిదారులకు లబ్ధిచేకూర్చింది. ఈ ప్రక్రియ కొన్ని వాణిజ్యపంట ఉపఉత్పత్తిగా మాత్రమే వ్యవసాయంలో ప్రవేశించాయి. అయితే ఇది పెట్టుబడిదారీ వ్యవసాయాన్ని తీసుకుని రాలేకపోయింది. అనేకమంది వ్యవసాయ ఆర్థికవేత్తలు ఈ వాస్తవాన్ని గ్రహించలేకపోతు న్నారు. వ్యవ సాయంలో పెట్టుబడిదారీ సంబంధాల పరిమితులను వైఫల్యాలుగా గుర్తించటంలో విఫలమయ్యారు. భారత వ్యవసాయాన్ని సరిగా అధ్యయనం చేస్తే అందులో పెట్టుబడిదారీ అభివృద్ధి ప్రధాన ధోరణిగా గానీ,పెరుగుతున్న ధోరణిగాలేదు. ప్రస్తుత సామ్రాజ్యవాదం వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను నయా వలస పరివర్తన వైపుకి లాగుతూఉన్నది. భారత దేశంలోఉన్నదాని మిత్రవర్గాలతో కుమ్మక్కైన ఫైనాన్స్ పెట్టు బడి, ఆ మిత్రుల సహకారంతో వ్యవసాయఉత్పత్తులపై అంతకంతకూ ఎక్కువ ఆధిపత్యం చెలాయిస్తున్నది. హరిత విప్లవ ఆరాధకులు దీనిని చూడటంలో విఫలమౌతున్నారు. అధికార మార్పిడి జరిగి 77సంవత్సరాలైన అర్థభూస్వామ్య విధానంలోనూ, సంబంధాల్లోనూ ఇప్పటి వరకు మౌలి కమైన మార్పులు చోటు చేసుకోలేదు. భూకేంద్రీకరణలో తీవ్ర అసమానతలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. దేశంలో 13.8%గా ఉన్న భూ కామందుల వద్ద మొత్తం భూమిలో 47.3 భూమి ఉంది. 4.9%గా ఉన్న పెద్ద భూస్వాముల వద్ద మొత్తం భూమిలో 32%భూములు ఉన్నాయి. 84% గా ఉన్న చిన్న, సన్నకారు రైతులు 47% మాత్రమే కలిగి ఉన్నారు. వ్యవసాయ పరికరాలో కూడా తీవ్రవ్యత్యాసం ఉంది.25 ఎకరాలు ఆపైబడిన కమతాలు గత ప్రతి 100



కుటుంబాలకు 38ట్రాక్టర్లు ఉన్నాయి.10 నుండి25 ఎకరాల లోపు భూ కామందుల ప్రతి వందకుటుంబాలు 18 ట్రాక్టర్లు కలిగి ఉన్నాయి.ఒక ఎకరం నుంచి 5ఎకరాలు కలిగిన ప్రతి 100చిన్న,సన్నకారు రైతుల కుటుంబాలు ఒక ట్రాక్టర్‌మాత్రమే కలిగి ఉన్నాయి. కోతమిషన్లు, నాట్లయంత్రాలు సంపన్న భూకమతాల రైతులే కలిగి ఉన్నారు.బ్యాంకు రుణాలుకూడా వీరే అత్యధికంగా పొందుతున్నారు. చిన్న,సన్నకారు రైతులకు ట్రాక్టర్లు,యంత్రాలు పొందగలిగిన పరిస్థితి లేదు.బ్యాంక్ రుణాలు కూడా చాలా తక్కువమంది పొందగలుగుతున్నారు. పెట్టుబడిదారీ వ్యవసాయంలో భూమి కొద్దిమంది వద్ద పోగుబడి, వేలఎకరాల భూఎస్టేట్ దారులుగా మారతారు. చిన్న,సన్నకారు రైతులు భూములు కోల్పోయి భూ ఎస్టేట్లలో కూలీలుగా మారతారు. పంటలు ప్రజలు అవసరాల కోసం కాకుండా వ్యాపార సరళిలో పండిస్తారు. ఏపంట వలన ఎక్కువ లాభం వస్తుందో ఆ పంటనే పండిస్తారు. పంట అమ్మకాల ద్వారా వచ్చే మిగులును భూఎస్టేట్‌ను విస్తరించటానికి తిరిగి పెట్టుబడిగా మారుస్తారు. ఇదే పెట్టుబడిదారీ వ్యవసాయం. అమెరికా,యూరోపియన్ పెట్టుబడిదారీ దేశాల్లో ఉన్నది ఈపెట్టుబడిదారీ వ్యవసాయమే.భారత దేశంలో ఉన్నది అందుకు విరుద్ధమైన వ్యవసాయం.దేశంలో భూసంస్కరణలు పేదలకు భూమి పంచలేకపోయాయి. సేద్యంలో 84% చిన్న,సన్న కారు రైతులే ఉన్నారు. మీరందరూ కుటుంబ పోషణకోసం సేద్యంచేస్తున్నారు. వీరు వ్యవసాయం ద్వారావచ్చే ఆదాయాన్ని కుటుంబపోషణకు మాత్రమే ఉపయోగిస్తారు. ఆ వచ్చే ఆదాయం కుటుంబ పోషణకే సరిపోదు.మిగులు ఆదాయమే ఉండదు సేద్యంలో కుటుంబ శ్రమ ప్రధానమైంది.వ్యవసాయంతోపాటు వీరు కూలి పనులకు కూడాపోతారు. ఈ రైతులతోపాటు వ్యవసాయ కూలీలు కూడా సేద్యపుపనులు ద్వారా వచ్చేఆదాయంతో కుటుంబ పోషణ కొనసాగిస్తారు. మధ్యతరగతి రైతులకు పంట దిగుబడులు బాగా వచ్చి, కొనుగోలు ధర అనుకూలంగా ఉన్నప్పుడు కొద్దిగా మిగులు ఉన్నాదాన్ని కుటుంబ అవసరాలకే ఉపయోగిస్తారు. ధనిక రైతులకు కుటుంబ అవసరాలకు పోను మిగులు ఖచ్చితంగా ఉంటుంది. ఆ మిగులును చిన్నచిన్న వ్యాపారాలకు, పిల్లలచదువులకు వినియోగిస్తున్నారు. కొందరు సేద్య విస్తరణకు భూమి కొనుగోలు చేశారు. భూస్వాములు, కొత్త సంపన్న భూ కామందులకు పెద్ద మొత్తంలో మిగులు లభిస్తుంది.ఎటువంటి శ్రమ చేయకుండానే వీరు భూములు కౌలుకిచ్చి ఆదాయం పొందుతున్నారు. దాన్ని పట్టణాల్లో వ్యాపారాలకు, వ్యాపార భాగస్వామ్యాలకు ఉపయోగిస్తున్నారు తప్ప సేద్యంలో తిరిగి పెట్టుబడిగా మార్చటం లేదు. పత్తి, మిరప, పసుపు లాంటి వ్యాపార పంటలు కూడా కుటుంబ పోషణకోసమే రైతాంగం పండిస్తున్నారు తప్ప, వారువాటితో వ్యాపారం చేయటం లేదు. ఈ పంటల ధరలు బడా వ్యాపారుల నిర్ణయం ప్రకారం జరుగుతున్నాయి.వీరికి కొన్ని సందర్భాల్లో కొంత మిగులు కన్పించినా, ఎక్కువ నష్టపోతున్నారు. భారతదేశంలో సేద్యాన్ని రైతాంగం తల్లిలా భావిస్తారు.కష్టమెచ్చినా, నష్టమొచ్చినా నా భూమిని వదిలి పెట్టరు. ఇది భూస్వామ్య వ్యవస్థలో భూమిపై రైతాంగానికి ఉన్న అనుబంధం. ఈబంధం నేటికీ కొనసాగుతున్నది.భూసంస్కరణల ద్వారాపేదలకు భూపంపిణీ జరిగినప్పుడే, భూ కేంద్రీకరణ బద్ధలౌతుంది. ●

# ఆ డబ్బు ఎక్కడుందో కేజ్రీవాల్ కోర్టులోనే చెబుతారు

## -సునీతా కేజ్రీవాల్





**న్యూఢిల్లీ, మార్చి 27:** మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో తన అరెస్టును సవాల్ చేస్తూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరుగుతోంది. ఈ సమయంలో ఆయన సతీమణి సునీత సంచలన ప్రకటన చేశారు. లిక్కర్ స్కామ్‌లో నిజా నిజాలను తన భర్త గురువారం కోర్టులో బయటపెట్టనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు బుధవారం ఆమె వీడియో సందేశం విడుదల చేశారు. 'నా భర్తను అరెస్టు చేసి కస్టడీలోకి తీసుకున్నారు. ఆయనకు ఆరోగ్యం సరిగా లేదు. డయాబెటిస్‌తో బాధపడుతున్నారు. కస్టడీలోనూ ఆయన ప్రజల గురించే ఆలోచిస్తున్నారు. అక్కడి నుంచే నీటి సమస్యను నివారించాలని రెండు రోజుల క్రితం మంత్రి అతిశీకి లేఖ పంపారు. దీన్ని కూడా కేంద్ర ప్రభుత్వం సమస్యగా మారుస్తోంది. ఆయనపై కేసులు పెడుతోంది. ఢిల్లీని నాశనం చేయాలని వారు కోరుకుంటున్నారు. ఈ పరిణామాలతో ఆయన ఆందోళనకు గురవుతున్నారు' అని సునీత ఆవేదన వ్యక్తం చేశారు. 'మద్యం కేసుకు సంబంధించి ఈడీ ఇప్పటివరకు 250 సార్లకుపైగా సోదాలు జరిపింది. ఎందులోనూ వారికి ఏమీ దొరకలేదు. ఈ కేసుకు సంబంధించి మార్చి 28 గురువారం కోర్టులో అన్ని నిజాలు బయటపెడతానని అరవింద్ కేజ్రీవాల్ చెప్పారు. లిక్కర్ స్కామ్ డబ్బు ఎక్కడుందో ఆయన న్యాయస్థానంలో చెబుతారు. అందుకు తగిన ఆధారాలు కూడా ఇస్తారు' అని సిఎం సతీమణి వెల్లడించారు. కేజ్రీవాల్ నిజమైన దేశభక్తుడని, ధైర్యం గల నేత అని తెలిపారు. మరోవైపు కేజ్రీవాల్ అరెస్టును నిరసిస్తూ ఆప్ లీగల్ సెల్ కోర్టు ప్రాంగణాల్లో ఆందోళనకు పిలుపునిచ్చింది. దీనిపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ అంశంపై స్పందించిన ఉన్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. 'కోర్టుల్లో నిరసనలు చేపడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. న్యాయస్థానాల కార్యకలాపాలను ఆపకూడదు. అలా ఎవరైనా చేస్తే అది ప్రమాదకర చర్యే. ఈ అంశంపై గురువారం విచారణ చేపడుతాం' అని కోర్టు వెల్లడించింది. ఈ కేసులో మార్చి 21న కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన విషయం విదితమే. ఆయన కస్టడీ నేటితో ముగియనుంది.

**క్షీణించిన కేజ్రీవాల్ ఆరోగ్యం, ఆప్ ఆందోళన!**

కస్టడీలో ఉన్న అరవింద్ కేజ్రీవాల్ ఆరోగ్యంపై ఆమ్ ఆద్మీ పార్టీ ఆందోళన వ్యక్తం చేసింది. కస్టడీలో ఆప్ సుప్రీమో ఆరోగ్యం క్షీణించిందని ఆ పార్టీ బుధవారం తెలిపింది. మధుమేహంతో బాధపడుతున్న కేజ్రీవాల్ రక్తంలో చక్కెరస్థాయిలు హెచ్చుతగ్గులకు లోనవుతున్నట్లు పేర్కొంది. ఆయన బ్లడ్ షుగర్ లెవల్స్ ఒకానొక సమయంలో 46 ఎంజీకి పడిపోయినట్లు తెలిపింది. షుగర్ లెవల్స్ ఈ స్థాయికి పడిపోవడం చాలా ప్రమాదకరమనివైద్యులు చెప్పినట్లు ఆప్ వర్గాలు వెల్లడించాయి. మరోవైపు ఈడీ కస్టడీలో ఉన్న కేజ్రీవాల్ కేంద్ర దర్యాప్తు సంస్థ కస్టడీకి కోరే అవకాశం ఉన్నట్లు సమాచారం.

ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఢిల్లీ సీఎం, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అధికారులు ఈ నెల 21న అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. అరెస్టు అనంతరం ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో ప్రవేశ పెట్టగా ఏడు రోజుల పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కస్టడీకి అప్పగించింది. విచారణ నిమిత్తం కస్టడీకి ఇవ్వాలన్న ఇడి విజ్ఞాపనను పరిగణలోకి తీసుకొని ధర్మాసనం ఈ నెల 28 వరకు మాత్రమే కస్టడీకి అనుమతించింది. అయితే కోర్టు విధించి కేజ్రీ కస్టడీ రేపటితో ముగియనుంది. ఈ నేపథ్యంలో సిబిఐ తమ కస్టడిలోకి ఇవ్వాలని కోర్టు కోరే అవకాశం ఉందని సదరు వర్గాలు వెల్లడించాయి.



## థాకరే శివసేన 16 నియోజకవర్గాలకు

# అభ్యర్థుల వెల్లడి

**ముంబయి, మార్చి 27:** శివసేన ఉద్ధవ్‌బాలాథాకరే విభాగం తన మొదటి లిస్టులో 16 మంది అభ్యర్థులను ప్రకటించింది. కేంద్రమాజీ మంత్రులు అనంత్ గీతే, అరవింద్ వంత్‌లను లోక్‌సభ ఎన్నికలకు సిద్ధంచేసింది. రాయ్‌గఢ్ నుంచి ఒకరు దక్షిణ ముంబయినుంచి మరొకరు పోటీచేస్తున్నారు. థాణెనుంచి రాజన్ విచారే, ముంబయి వాయవ్య స్థానంనుంచి అమోల్ కిర్తికార్, ముంబయి ఈశాన్యం నుంచి సంజయ్ పాటిల్‌ను పోటీకి దించింది. మహావావికాస్ అగాధిలో కూటమి భాగస్వామిగా శివసేన థాకరే వర్గం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. మరో ఎంవిఎ భాగస్వామి ఎన్సీపీ పవార్ వర్గం తమ అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. ఏప్రిల్, మేనెలల్లో జరిగే లోక్‌సభ ఎన్నికలకుగాను మహారాష్ట్రలో కాంగ్రెస్; ఎన్సీపీ, థాకరే శివసేనలమధ్య సీట్ల పంపకాలు జరగాల్సి ఉంది. కొన్ని స్థానాల్లో ఎవరికి వారే అభ్యర్థులను కూడా ప్రకటించుకోవడంతో సీట్ల పంపకంలో ఏకాభిప్రాయం లేదన్నట్లుగానే వ్యవహరిస్తున్నారు. మహారాష్ట్రలో 48 లోక్‌సభ స్థానాలున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని 80స్థానాలు తర్వాత రెండో అతిపెద్దరాష్ట్రంగా నిలుస్తోంది. ఐదు దశల్లో ఎన్నికలు జరుగుతున్నాయి.

## ఎన్ఐఎ డైరెక్టర్ జనరల్‌గా సదానంద్ దాటే!



**న్యూఢిల్లీ, మార్చి 27:** నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఎజెన్సీ డైరెక్టర్ జనరల్‌గా సదానంద్ వసంత్ దాటేను కేంద్రం నియమించింది. ఆయన మహారాష్ట్ర కేడర్‌కు చెందిన 1990 బ్యాచ్ ఇండియాన్ పోలీస్ సర్వీస్ అధికారి. ఆయన ప్రస్తుతం మహారాష్ట్ర యాంటీ టెర్రరిజం స్క్వాడ్ చీఫ్‌గా సేవలందిస్తున్నారు. ప్రస్తుతం ఎన్ఐఎ డైరెక్టర్‌గా దినకర్ కొనసాగుతున్నారు. ఆయన పదవీకాలం ఈ నెల 31తో ముగియనుంది. ఈ క్రమంలో ఆయన స్థానంలో సదానంద్ వసంత్‌ను నియమిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన 2026 డిసెంబర్ 31 వరకు పదవిలో కొనసాగనున్నారు. అదే సమయంలో రాజస్థాన్ కేడర్‌కు చెందిన 1990 బ్యాచ్ ఐపిఎస్ అధికారి రాజీవ్‌కుమార్ శర్మను బ్యూరో ఆఫ్ డైరెక్టర్ జనరల్‌గా నియమించింది. ఆయన 2026 జూన్ 30న పదవీ విరమణ చేయనున్నారు. మహారాష్ట్ర కేడర్‌కు చెందిన 1990 బ్యాచ్ పోలీస్ సర్వీస్ అధికారి గత రెండు సంవత్సరాలుగా మహారాష్ట్ర చీఫ్‌గా పనిచేస్తున్నారు. ఐఎస్ఐతో సంబంధాలున్న పలువురు ఉగ్రవాదులను అరెస్టు చేశారు. గతంలో ముబయి క్రైమ్ బ్రాంచ్ చీఫ్‌గా పనిచేసిన సమయంలో రవిపూజారి గ్యాంగ్ నిర్మూలనలో కీలకపాత్ర పోషించారు. ఆయన సాధరణ జీవితం గడిపేందుకు ఇష్టపడుతుంటారు.

ఈయన సెంట్రల్ బ్యూరోఆఫ్ ఇన్వెస్టిగేషన్‌లో డీఐజీగా, సెంట్రల్ ఐజీగా కూడా పని చేశారు. ముంబయికి సమీపంలో ఈర్ భయందర్, వసాయి-విరార్ నగరాల్లో పోలీసు కమిషనర్‌గా సేవలందించారు. 26/ ముంబయి ఉగ్రదాడి సమయంలో అసమాన తెగువ ప్రదర్శించారు. పోలీసు సేవాపతకం దక్కింది. 26/11 దాడి తన కెరీర్‌లో సవాలుతో కూడుకున్నదని .. తాను ఉత్తమంగా చేయడానికి ప్రయత్నిస్తానన్నారు.

## మహువా ప్రత్యర్థి రాజమాతకు మోడీ ఫోన్



**కోల్‌కతా, మార్చి 27:** పశ్చిమ బెంగాల్‌లోని కృష్ణా నగర్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి అమృతారాయ్‌కు ప్రధాని మోడీ ఫోన్ చేసి మాట్లాడారు. అవినీతి నిర్మూలన అంశం వారి మధ్య చర్చకు వచ్చింది. బెంగాల్‌లో పేద ప్రజల నుంచి దోచుకున్న సొమ్ము, దర్యాప్తు సంస్థలు అటాచ్‌చేసిన ఆస్తుల్ని తిరిగి ఆ పేదలకే దక్కేలా కృషి చేస్తున్నామని ఆమెకు ప్రధాని వివరించారు. దేశంలో అవినీతిని రూపుమాపేందుకు బిజెపి కట్టుబడి ఉందన్నారు. ఈ ఎన్నికల్లో బెంగాల్ ప్రజలు మార్పును ఎంచుకుంటారని ధీమా వ్యక్తం చేశారు. తృణమూల్ కాంగ్రెస్ అధికారంలో ఉన్న పశ్చిమ బెంగాల్‌పై భారతీయ జనతా పార్టీ గట్టిగా దృష్టిపెట్టింది. 42 స్థానాలున్న ఈ రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల్లో వీలైనన్ని ఎక్కువ స్థానాలు గెలిచేందుకు పకడ్బందీగా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగానే టిఎంసి కీలక నేత మహువా మొయిత్రాకు పోటీగా స్థానిక రాజమాతను నిలబెట్టింది. దీంతో కృష్ణానగర్ పోరు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. స్థానికంగా ఈ రాజకుటుంబానికి ఉన్న ప్రాబల్యంతో విజయం సాధించాలని కాషాయ పార్టీ ఆశిస్తోంది. కృష్ణానగర్ స్థానంలో 2009 నుంచి టిఎంసినే విజయం సాధిస్తోంది. 2019లో ఆ స్థానం నుంచి మహువా మొయిత్రా, బిజెపి అభ్యర్థిపై 60వేలకుపైగా మెజార్టీతో గెలుపొందారు. ప్రశ్నలు అడిగేందుకు డబ్బులు తీసుకున్నారంటూ ఆరోపణలు రావడంతో గతేడాది ఆమెను లోక్‌సభ నుంచి బహిష్కరించిన విషయం విదితమే.

## కేరళ సిఎం కుమార్తెపై ఇడి కేసునమోదు



**న్యూఢిల్లీ, మార్చి 27:** కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కుమార్తె వీణా విజయన్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసులు నమోదుచేసారు. వీణా ఆమెకున్న ఐటి కంపెనీపై కేసులునమోదయ్యాయి. ఒక గనుల కంపెనీ వీణాకంపెనీకి అక్రమ చెల్లింపులు జరిపిందని ఈడీ ఆరోపించింది. తీవ్రస్థాయి నేరనిరోధక విభాగం అధికారులు చేసిన ఫిర్యాదుమేరకు ఇడి కేసులు నమోదుచేసింది. కోచి కేంద్రంగా ఉన్న కోచిన్ మినరల్స్ అండ్ రూటైల్‌లిమిటెండ్‌కంపెనీ 1.72 కోట్లరూపాయలు ఎగ్సాలాజిక్ సొల్యూషన్స్ అనే వీణా విజయన్ కంపెనీకి చెల్లింపులు చేసింది. 2017నుంచి 2018 సంవత్సరాల మధ్య ఎలాంటి సేవలందించకుండానే ఆమెకు చెల్లింపులు జరిపారు. సిఎంఆర్ఎల్‌కంపెనీ ఎక్సాలాజిక్ కంపెనీకి నెలవారీ చెల్లింపులు చేసినట్లు ఇడి గుర్తించింది. కేవలం ముఖ్యమంత్రిగా విజయన్‌కుమార్తె కావడం వల్లనే ఆమెకు చెల్లింపులుచేసినట్లు ఇడి అభియోగాలు నమోదుచేసింది. దీనిపై ఎక్సాలాజిక్ కర్ణాటక హైకోర్టులో పిటిషన్ దాఖలుచేసింది. తీవ్రస్థాయి నేరదర్యాప్తు విభాగంపై ఆమె ఆరోపణలుచేసారు. అయితే గతనెలలోనే కోర్టు ఆమె పిటిషన్‌ను డిస్మిస్‌చేసింది. గతజనవరిలో ముఖ్యమంత్రి విజయన్ కేరళ అసెంబ్లీలో మాట్లాడుతూ తనభార్య రిటైర్మెంట్‌నిధులను వినియోగించి కుమార్తె కంపెనీ ప్రారంభించిందని ఆరోపణలు అవాస్తవమని, తనపైనా తన కుటుంబంపైనా వచ్చిన ఆరోపణలు అర్థరహితమని స్పష్టంచేసిన సంగతి తెలిసిందే.

## యువత భవిష్యత్తును మోడీ ప్రభుత్వం నాశనం చేసింది: ఖర్గే

**న్యూఢిల్లీ, మార్చి 27:** దేశంలో నిరుద్యోగ సమస్య రానురాను పెరగడంతో కేంద్ర ప్రభుత్వంపై మండి పడ్డాయి. యువత భవిష్యత్తును మోడీ ప్రభుత్వం నాశనం చేసిందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే సహా పలువురు విపక్ష నేతలు మండిపడ్డారు భారత్‌లో నిరుద్యోగుల్లో 83శాతం మంది యువతేనని ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ రూపొందించిన'ఇండియా ఎంప్లాయ్‌మెంట్ రిపోర్ట్ 2024' పై స్పందించారు. నిరుద్యోగం వంటి అన్ని సామాజిక, ఆర్థిక సమస్యలను ప్రభుత్వం పరిష్కరించలేదని మోడీ ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారుడు చెబుతూ తమ ప్రియ నాయకుడ్ని రక్షిస్తుందని విమర్శించారు. 2012తో పోల్చితే మోడీ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ యువత శాతం మూడు రెట్లు పెరిగిందన్నారు.



## మీ వల్లే ఎన్నో ప్రాణాలు నిలిచాయి

### నౌకలోని భారత సిబ్బందికి బైడెన్ ప్రశంసలు

**వాషింగ్టన్, మార్చి 27:** నౌక ఢీకొనడంతో పటాప్‌స్కో నదిపై ఉన్న ఫ్రాన్సిస్ స్కాట్ కీ వంతెన కుప్పకూలిన విషయం విదితమే. ఈ ఘటనపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్పందించారు. సహాయక సిబ్బంది, నౌకలో ఉన్న భారత సిబ్బందిపై ప్రశంసలు కురిపించారు. 'షిప్ తమ నియంత్రణ కోల్పోయిందని గుర్తించిన సిబ్బంది తక్షణమే స్పందించి, మేరీలాండ్ ట్రాన్స్‌పోర్టేషన్ అథారిటీని అప్రమత్తం చేశారు. దాంతో స్థానిక అధికారులు వంతెనపై రాకపోకలను ఆపివేయగలిగారు. వారి అప్రమత్తత ఎన్నో ప్రాణాలను కాపాడింది' అని బైడెన్ వెల్లడించారు. ఘటనాస్థలిలో సహాయక చర్యల్లో పాల్గొన్న సిబ్బందికి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ అత్యవసర పరిస్థితిలో అన్ని వనరులను అందుబాటులో ఉంచామన్నారు. తమ ప్రభుత్వం వంతెన పునర్నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. అమెరికాలో బాల్టిమోర్‌లో ఈ భారీ ప్రమాదం జరిగింది. సింగపూర్ జెండాతో 'డాలీ' అనే నౌక బాల్టిమోర్ నుంచి శ్రీలంక రాజధాని కొలంబోకు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ నౌకను మెర్స్క్ షిప్పింగ్ కంపెనీ అద్దెకు తీసుకుంది. నౌకలోని మొత్తం 22 మంది సిబ్బంది భారతీయులేనని కంపెనీ వెల్లడించింది. వారెవరికీ గాయాలు కాలేదని తెలిపింది. ఈ ఘటనపై అమెరికాలోని భారత రాయబార కార్యాలయం ఎక్స్‌లో స్పందించింది. ఈ దుర్ఘటన వల్ల ప్రభావితమైన భారతీయ పౌరుల సహాయార్థం ప్రత్యేక హాట్‌లైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపింది.

### మహిళా ప్రయాణికురాలిపై

## కండక్టర్ దాడి

### మెట్రో బస్సులో దారుణం

**బెంగళూరు, మార్చి 27:** టిక్కెట్ విషయంలో ప్రయాణికురాలితో వాగ్వివాదం తర్వాత సహనం నశించి ఆమెపై దాడికి తెగబడిన బెంగళూరు మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (బిఎంటిసి) కండక్టర్ హోనప్ప నాగప్ప అగసర్ (35)ను పోలీసులు అరెస్టు చేశారు. అతడిని విధుల నుంచి తొలగించిన బిఎంటిసి ఘటనపై విచారణకు ఆదేశించింది. టిక్కెట్ విషయంలో మహిళా ప్రయాణికురాలు తంజుల (24)తో కండక్టర్ హోనప్పకు వాగ్వివాదం జరిగింది. బస్ టిక్కెట్ విషయంలో ఇద్దరూ గొడవపడుతున్న విడియోను బిఎంటిసి సోషల్ మీడియాలో షేర్ చేసింది. గొడవ కాస్తా ముదరడంతో ప్రయాణికురాలు తొలుత కండక్టర్ చెంపపై కొట్టింది. దీంతో రెచ్చిపోయిన కండక్టర్ ఆమెపైకి ఒక్కసారిగా దూకి దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనతో ఆమె కిందపడిపోయింది. తోటి ప్రయాణికులు వారిస్తున్నా వినిపించుకోకుండా కండక్టర్ ఆమెపై దాడి చేస్తూనే ఉన్నాడు. ఈ ఘటన తర్వాత బాధిత ప్రయాణికురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. టిక్కెట్ ఇవ్వాలని పలుమార్లు కోరినా అతడు టిక్కెట్ ఇచ్చేందుకు నిరాకరించాడని ఆమె తన ఫిర్యాదులో పేర్కొంది. ఈ విషయంలో కండక్టర్ తప్పిదం కనిపిస్తోందని బిఎంటిసి సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. వివాదం ఎలా ప్రారంభమైనప్పటికీ అతడు సహనం కోల్పోయి దాడిచేయకుండా ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. ఈ ఘటన తర్వాత అధికారులు హోనప్పను సస్పెండ్ చేశారు. సస్పెన్షన్‌లో ఉన్న కాలంలో వేతనంలో సగం కోల్పోనున్నాడు. అలాగే విచారణ అనంతరం అతడిపై చర్యలు ఉంటాయని అధికారులు తెలిపారు.

## ముగిసిన తొలిదశ నామినేషన్ల గడువు




**పాట్నా, మార్చి 27:** దేశవ్యాప్యంగా సార్వత్రిక ఎన్నికల కోలాహలం నెలకొంది. మొత్తం ఎన్నికల ప్రక్రియ ఏడు దశల్లో జరగనుంది. మొదటి దశలో 17రాష్ట్రాలు, నాలుగ కేంద్రపాలిత ప్రాంతాల్లోని 102 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. తొలి దశ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ బుధవారంతో ముగిసింది. బీహార్‌లో మాత్రం గురువారం ముగుస్తుంది. తమిళనాడులోని మొత్తం 39 పార్లమెంట్ నియోజక వర్గాల్లో మొదటి దశలోనే పోలింగ్ జరగనుంది రాజస్థాన్‌లో 12 సాట్లు, ఉత్తరప్రదేశ్‌లో 8, మధ్యప్రదేశ్‌లో 6, ఉత్తరాఖండ్‌లో 5, అసోంలో 5, లోక్‌సభ స్థానాల్లో ఈ రోజులో నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. బీహార్‌లో 4, పశ్చిమ బెంగాల్‌లో మూడు, అరుణాచల్ ప్రదేశ్‌లో 2, మణిపూర్‌లో 2, మేఘాలయలో 2, ఛత్తీస్‌గడ్, మిజోరాం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, అండ మాన్ నికోబార్ దీవులు, జమ్మూకాశ్మీర్, లక్షద్వీప్, పుదుచ్చేరిలలో ఒక్కోస్థానానికి తొలి దశలో పోలింగ్ జరగనుంది. బీహార్‌లో మాత్రం నామినేషన్లను రేపటి వరకు స్వీకరిస్తారు. బీహార్ మినహా మిగిలిన ప్రాంతాల్లో రేపు నామినేషన్లను పరిశీలిస్తారు. నామినేషన్ల ఉపసంహారణకు మార్చి 30 చివరితేదీ. ఏప్రిల్ 19న 102 స్థానాల్లో పోలింగ్ జరగనుంది. మొదటి దశ పోలింగ్ జరగనున్న నియోజకవర్గాల్లో ఎన్డీయే, ఇండియా కూటమిలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. బిజెపి అగ్రనేతలు ప్రధాని మోడీ, అమిత్‌షా, నడ్డాతో పాటు బిజెపి పాలిత రాష్ట్రాలలో ముఖ్య మంత్రులు ఎన్డీయే తరపున పోటీచేస్తున్న అభ్యర్థుల ప్రచారంలో పాల్గొంటున్నారు. కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, రాహుల్, ప్రియాంక గాంధీ ఇండియా కూటమి తరఫున ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొంటున్నారు. నామినేషన్ల ఉపసంహరణ తర్వాత ఈ 102 నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం మరింత హీటెక్కనుంది.

## కేజ్రీవాల్ అరెస్టుపై అమెరికా వ్యాఖ్యలకు భారత్ తీవ్ర అభ్యంతరం

**న్యూఢిల్లీ, మార్చి 27:** మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు వ్యవహారంలో ఇతర దేశాలు జోక్యం చేసుకోవడం చర్చనీయాంశంగా మారుతోంది. మొన్నామధ్య జర్మనీ దీనిపై ప్రకటన విడుదల చేయగా, తాజాగా అగ్రరాజ్యం అమెరికా కూడా స్పందించింది. ఈ పరిణామాలను తీవ్రంగా పరిగణించిన భారత్ చర్యలు చేపట్టింది. ఢిల్లీలోని యుఎస్ దౌత్యవేత్తకు సమన్లు జారీచేసింది. ఈ క్రమంలోనే అమెరికా రాయబార కార్యాలయం తాత్కాలిక డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ గ్లోరియా బెర్బెనా బుధవారం సౌత్ బ్లాక్‌లోని విదేశాంగ శాఖ కార్యాలయానికి వచ్చారు.

దాదాపు 30 నిమిషాల పాటు అధికారులతో ఆమె సమావేశమయ్యారు. ఆమె వద్ద భారత్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. 'దౌత్య సంబంధాల్లో ఆయా దేశాలు ఇతరుల సార్వభౌమాధికారం, అంతర్గత వ్యవహారాలను గౌరవించాలని మేం భావిస్తున్నాం. తోటి ప్రజాస్వామ్య దేశాల విషయంలో ఈ బాధ్యత మరింత ఎక్కువగా ఉంటుంది. లేదంటే సంబంధాలు దెబ్బతింటాయి. భారత న్యాయ ప్రక్రియలు స్వతంత్ర న్యాయవ్యవస్థపై ఆధారపడి ఉంటాయి. ఇందులో కచ్చితమైన, సమయానుకూల ఫలితాలు వస్తాయి. దీనిపై అంచనాలు వేయడం సరికాదు' అని అగ్రరాజ్యానికి విదేశాంగ శాఖ స్పష్టంగా చెప్పింది.

కేజ్రీవాల్ అరెస్టుపై ఇ-మెయిల్‌లో అడిగిన ఓ ప్రశ్నకు అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మంగళవారం బదులిచ్చారు. భారత్‌లోని ప్రతిపక్ష నేత అరెస్టుకు సంబంధించిన నివేదికలను నిశితంగా పరిశీలిస్తున్నామని, ఈ కేసులో పారదర్శక విచారణను ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. దీనిపై ఢిల్లీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. అంతకుముందు జర్మనీ విదేశాంగశాఖ కూడా ఇదే విధమైన అధికారిక ప్రకటన విడుదల చేసింది. 'భారత్ ప్రజాస్వామ్య దేశం. ఆరోపణలు ఎదుర్కొంటున్న కేజ్రీవాల్ న్యాయపరమైన, నిష్పాక్షికమైన విచారణకు అర్హులు. అందుబాటులో ఉన్న చట్టపరమైన మార్గాలను ఎలాంటి పరిమితులు లేకుండా ఆయన వినియోగించుకోవచ్చు' అని ఆ ప్రకటనలో పేర్కొంది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసిన భారత్ ఆ దేశ రాయబారికి సమన్లు ఇచ్చింది. ఇది తమ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడమేనని మండిపడింది.

# స్వామి స్మరణానంద కన్నుమూత



**న్యూఢిల్లీ, మార్చి 27:** రామకృష్ణ మిషన్ అధ్యక్షుడు స్వామి స్మరణానంద మంగళవారం రాత్రి కన్నుమూశారు. ఆయన వయసు 95 సంవత్సరాలు. 2017లో రామకృష్ణ మిషన్‌కు 16వ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. ఇన్ఫెక్షన్ కారణంగా జనవరి 29న రామకృష్ణ మిషన్ సేవా ప్రతిష్టాన్‌లో చేరారు. తర్వాత శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది మొదలైంది. ఆ తర్వాత మార్చి 3వ వెంటిలేటర్‌పై ఉంచారు. ఆసుపత్రిలో అత్యవసర చికిత్స పొందుతున్న ఆయన మార్చి 26 రాత్రి తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్' (ఆర్ఎస్ఎస్) సంతాపం వ్యక్తం చేసింది. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, సర్కార్యవా దత్తాత్రేయ హోసబాలే ఆయనకు నివాళులర్పించారు. ముక్తాత్మ స్వామీజీ స్ఫూర్తిదాయకమైన స్మృతికి సవినయంగా నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. 'రామకృష్ణ మఠం మిషన్ అధ్యక్షుడు శ్రీమత్ స్వామి స్మరణానంత జీ మహారాజ్ బ్రహ్మలోకాన్ని పొందారనే వార్త విన్న తర్వాత అసంఖ్యాకమైన రామకృష్ణ మఠం భక్తులు, శ్రీరామకృష్ణ, స్వామి వివేకా నంద అసంఖ్యాకమైన అనుచరులు దిగ్భ్రాంతికి లోనయ్యారు. శ్రీమత్ సంఘగురు, సేవ, ఆధ్యాత్మికతకు తన ఆదర్శప్రాయమైన అంకితభావంతో, రామకృష్ణ మిషన్ మఠానికి స్ఫూర్తిదాయకమైన సంప్రదాయంలో అద్భుతమైన నాయకత్వం అందించారని మోహన్ భగవత్ కొనియాడారు.

**ప్రధాని మోడీ, ఆర్ఎస్ఎస్ చీఫ్ సంతాపం**

**ప్రధాని మోడీ సంతాపం..**

శ్రీమత్ స్వామి స్మరణానంత మృతి పట్ల ప్రధాని నరేంద్రమోడీ సంతాపం తెలిపారు. ఆయన లెక్కలేనన్ని హృదయాలు, మనస్సులపై చెరగని ముద్ర వేశారు' అని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్విట్టర్ 'ఎక్స్' ద్వారా పోస్ట్‌లో ప్రధాని పేర్కొన్నారు. కొన్నేళ్లుగా ఆయనతో నాకు చాలా సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, 2020లో బేలూర్ మఠాన్ని సందర్శించినప్పుడు అతనితో సంభాషించినట్లు ప్రధాని పేర్కొన్నారు. కొన్ని వారాల క్రితం కోల్‌కతాలోని ఆసుపత్రికి కూడా వెళ్లిన ప్రధాని అతని ఆరోగ్యం గురించి ఆరా తీశారు.

## లోక్‌సభలో ఎక్కువ ప్రశ్నలు వేసిన ఎంపీలు వీరే



**న్యూఢిల్లీ, మార్చి 27:** 2019 సార్వత్రిక ఎన్నికల తర్వాత ఏర్పడిన 17వ లోక్‌సభ పదవీకాలం జూన్ 16, 2024తో ముగియనుంది. ఆ తర్వాత 18వ లోక్‌సభ కొలువుదీరనుంది. కేంద్ర ఎన్నికల సంఘం సార్వత్రిక ఎన్నికల తేదీలను కూడా రిలీజ్ చేసింది. ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు ఏడు విడతల్లో ఓటింగ్ ప్రక్రియ కొనసాగనుంది. జూన్ 4న ఫలితాలు వెల్లడించనుంది. దీంతో ఇప్పటికే అన్ని పార్టీలు ఎన్నికలకు సిద్ధమయ్యాయి. ఇక 17వ లోక్‌సభ 2019, 24 వరకు అయిదేళ్ల పదవీకాలంలో కొనసాగిన విషయం తెలిసిందే. కేంద్రంలోని ఎన్డీయే సర్కార్ ఈ అయిదేళ్లలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నేపథ్యంలో 17వ లోక్‌సభకు సంబంధించిన ఆసక్తికర సమాచారాన్ని అసోసియేషన్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ తాజాగా వెల్లడించింది. ఈ అయిదేళ్ల పదవీకాలంలో దిగువసభ మొత్తం 15 సమావేశాలను నిర్వహించినట్లు అసోసియేషన్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ తెలిపింది. ఏడాదికి 55 రోజులు ఈ సమావేశాలు జరిగినట్లు పేర్కొంది. ఈ అయిదేళ్లలో మొత్తం 505 మంది ఎంపిలు సుమారుగా 92,271 ప్రశ్నలు సంధించారు. ఒక్కో సభ్యుడు సగటున 315 ప్రశ్నలు సంధించినట్లు అసోసియేషన్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ తెలిపింది. ఇక ఈ అయిదేళ్లలో లోక్‌సభలో అధిక ప్రశ్నలు వేసిన ఎంపిల్లో బిజెపి నేతల్లో అగ్రస్థానంలో ఉన్నారు.

లోక్‌సభలో అత్యధిక ప్రశ్నలు అడిగిన టాప్ 10 పార్లమెంటేరియన్లు: సుకాంత మజుందార్ బిజెపి, బాలూర్‌ఘాట్ నియోజకవర్గం, 596 ప్రశ్నలు. సుధీర్‌గుప్తా బిజెపి, మందసార్ నియోజకవర్గం, 586 ప్రశ్నలు. బిద్యుత్ బరన్ మహతో బిజెపి, జంషెడ్‌పూర్ నియోజకవర్గం 580 ప్రశ్నలు. శ్రీరంగ్ అప్ప బర్నే, శివసేన, మావల్ నియోజకవర్గం, 576 ప్రశ్నలు. సుప్రియా సూలే నేషనల్ కాంగ్రెస్ పార్టీ, బారామతి నియోజకవర్గం, 577 ప్రశ్నలు. అమోల్‌రాంసింగ్ కోలేహ నేషనల్ కాంగ్రెస్ పార్టీ, షిరూర్ నియోజకవర్గం, 570 ప్రశ్నలు. సుభాష్ రాంరావ్ భామ్రే బిజెపి, ధూలే నియోజకవర్గం, 556 ప్రశ్నలు. కుల్దీప్‌రాయ్‌శర్మ కాంగ్రెస్ పార్టీ, అండమాన్, నికోబార్ దీవుల నియోజకవర్గం 555 ప్రశ్నలు. సంజయ్ సదాశివరావు మాండ్లిక్ శివసేన, కొల్హాపూర్ నియోజకవర్గం, 553 ప్రశ్నలు. గజానన్ చంద్రకాంత్ కీర్తికర్ శివసేన, ముంబై నార్త్ వెస్ట్ నియోజకవర్గం 531 ప్రశ్నలు.



మన్‌సాన్‌పల్లి వద్ద ట్రాక్టర్ బోల్తా పడగా, తీవ్రగాయాలైన వారిని సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

### పెళ్లికుమార్తెను తీసుకొచ్చేందుకు వెళ్తూ ట్రాక్టర్ బోల్తా

# ఇద్దరు మృతి, 20మందికి తీవ్ర గాయాలు

**జోగిపేట, మార్చి 27, ప్రభాతవార్త:** పెళ్లింట విషాదం నెలకొంది. పాపన్నపేట మండలం బాచారం గ్రామానికి చెందిన యువకుడికి అందోలు గ్రామానికి చెందిని యువతితో వివాహం కుదిరింది. ఈమేరకు ఈ నెల 28న బాచారంలో వివాహం ఉంది. కాగా బుధ వారం అందోలు నుంచి పెళ్లికూతురును తీసుకువచ్చేందుకని పెండ్లికొడుకు కుటుంబసభ్యులు ట్రాక్టర్‌లో అందోలుకు బయలుదేరారు. మార్గమధ్యంలో అందోలు శివారులోని మన్‌సాన్‌పల్లివద్ద అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తాకొట్టింది. ఈ సంఘటనలో ట్రాక్టర్ ట్రాలీలో ఉన్నవారంతా కిందపడ్డారు. దీంతో అందులో ఉన్న రావగారి బూదెమ్మ(52),జట్టుగారు సంగమ్మ(45)లు అక్కడికక్కడే మృతిచెందగా మిగతా ఇరవైతొమ్మిది మందికి తీవ్రగా యాలయ్యాయి. ఇందులో మహిళలతోపాటు చిన్నపిల్లలుకూడా ఉన్నారు. సంఘటనా స్థలానికి చేరుకున్న 108 అంబులెన్స్‌లో వారందరినీ జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా ఇందులో 29 మందికి గాయాలవగా తీవ్రగాయాలైనవారికి ప్రథమ చికిత్సచేసి సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మితగావారికి జోగిపేట ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అందించారు. ఈ సంఘటనకు సంబంధించి కేసునమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని జోగిపేట ఎస్ఐ అరున్ కుమార్ గౌడ్ తెలిపారు.

# ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కెసిఆర్,కెటిఆర్ జైలుకు వెళ్లాల్సిందే

### సిఎం ఆదేశాలమేరకు ఫోన్ ట్యాపింగ్ చేసిన ప్రభాకర్‌రావు

### జిల్లా కేంద్రంలో ప్రత్యేక ఫిర్యాదు సెల్ ఏర్పాటు చేయాలి

### గాంధీభవన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**హైదరాబాద్,మార్చి 27,ప్రభాతవార్త:** ప్రజల గోప్యతకు భంగం కలిగించి బ్లాక్‌మెయిల్ చేసి వందల కోట్ల రూపాయలను పిండారీల్లా బిఆర్ఎస్ పాలకులు దండుకున్నారని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కెసిఆర్ కెటిఆర్ జైలుకు వెళ్ళాల్సిందే అంటూ మహబూబ్‌నగర్ శాసనసభ్యుడు ఎన్నం శ్రీనివాసరెడ్డి జోస్యం చెప్పారు. సిఎం కెసిఆర్ ఆదేశాలమేరకు ఇంటిలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు ఫోన్‌ట్యాపింగ్ చేశారని ఆరోపించారు. మీ ప్రమేయంలేదని ఒక వేళ భావిస్తే లైడిక్టేటర్ తో పరీక్షకు వస్తారా అనిఆయన నిలదీశారు. నవీన్‌రావు, శ్రవణ్‌రావు సర్వేంట్‌లకు ఫోన్‌ట్యాపింగ్ అత్యాధునిక పరికరాలు కొనుగోలు చేసి ఇచ్చింది కెసిఆర్ కెటిఆర్‌లే అని ఆయన నిందమోపారు. ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారం బయటకు వచ్చినాక కెటిఆర్ మేకపోతు గాంభీర్యం ప్రకటిస్తున్నారని కెసిఆర్ ఫోన్ ట్యాపింగ్ విషయంలో ఎందుకు నోరుమెదపడంలేదన్నారు. పదేళ్ళ పాలనలో ప్రైవేట్ ట్యాంపరింగ్ యూనివర్సిటీలు పెట్టి శ్రవణ్,నవనీత్ రావులతో పాపాలు చేయించి పరిహారంగా ధరణి ద్వారా కొన్ని వందల ఎకరాల భూములు వారిపేరున బదలాయించారని ఆయన విమర్శించారు. సిట్ వేసి బాధితుల న్యాయం చేయాలని ఆయనడిమాండ్ చేశారు. నిఘా వ్యవస్థను దుర్వినియోగం చేశారని ఆయన అన్నారు. కవితజైలుకు వెళ్ళితే ఎమ్మెల్సీసీటు కోసం కెటిఆర్ గోవాలో చిందులు వేస్తున్నారని ఎద్దేవాచేశారు. కెటిఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని విమర్శించే అర్హత లేదని అన్నారు.అన్ని బాగున్నప్పుడు మీ ఫ్యామిలీ మెంబర్లు పోటీ చేయడం కాదు ఇప్పడు పోటీ చేయాలని అని సలహా ఇచ్చారు. ముగ్గురు కుటుంబ సభ్యులు మూడు చోట్ల పోటీ చేయండి అని సవాల్ విసిరారు.

ట్యాపింగ్ బాధితుల కోసం ప్రత్యేకంగా ప్రతిజిల్లాకు ఒక ఫిర్యాదుకేంద్రం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు దొంగలు దొంగలు ఊళ్ళుపంచుకున్నట్లు బిజెపి బిఆర్ఎస్ నేతలు గత పదేళ్ళుగా వ్యవహరించారని ఆయన ఆవేదనచెందారు. ఫోన్‌ట్యాపింగ్ వల్ల సర్వం కోల్పోయిన బాధితులు డిజిపి ఫిర్యాదు చేయాలని ఆయనకోరారు.

## 2013 వేతన సవరణ బకాయి బాండ్లను వెంటనే చెల్లించాలి

### ఎస్‌డబ్ల్యుజె, ఐఎన్‌టీయూసీ నేతల విజ్ఞప్తి

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త :** 2013కు సంబంధించిన వేతన సవరణ బకాయి 50 శాతం బాండు డబ్బులను వెంటనే చెల్లించాలని ఎస్‌డబ్ల్యుజె, ఐఎన్‌టీయూసీ డిమాండ్ చేశాయి. ఈమేరకు బుధవారం టీఎస్ఆర్టీసీ ఎండి విసి సజ్జనార్‌కు ఆ సంఘాల నేతలు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా హనుమంతు ముదిరాజ్, సయ్యద్ మహమూద్ మాట్లాడుతూ చాలా రోజుల నుంచి ఈ డబ్బుల గురించి ఆర్టీసీ ఉద్యోగులు నిరీక్షిస్తున్నారని చెప్పారు. ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి కూడా ఆదేశాలు ఇచ్చారని, అందువల్ల ఏమాత్రం జాప్యం చేయకుండా వెంటనే డబ్బులను ఆర్టీసీ ఉద్యోగులకు చెల్లించాలని కోరారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రభుత్వం రూ.250 కోట్లను చెల్లించిందనీ, ఆ డబ్బులను సర్దుబాటు చేసి ఉద్యోగులకు బాండు డబ్బులను చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎండి సజ్జనార్ స్పందిస్తూ రూ.30 కోట్లు మాత్రమే బాండ్ డబ్బులు వచ్చాయని, మిగతా డబ్బులు రావాల్సిఉందని తెలిపారు. ఈ డబ్బులు చెల్లించే విషయంలో ఇన్‌కమ్ టాక్స్ వస్తోందని, ఏప్రిల్‌లో తీసుకుంటే ఎలాంటి టాక్స్ ఉండదని జరుగుతున్న ప్రచారంలో వాస్తవంలేదని ఈ సందర్భంగా సజ్జనార్ స్పష్టంచేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ మహమూద్,వైస్‌ప్రెసిడెంట్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎవరినీ వదలం

### నిందితుడని తేలితే ఎర్రబెల్లిని జైలుకు పంపుతాం: మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త :** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులను వదిలిపెట్టే ప్రసక్తేలేదని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. తన భర్త కొండా మురళి ఫోన్‌ను కూడా ట్యాపింగ్ చేశారని ఆరోపించారు. బుధవారం ఆమె ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పతనం ప్రారంభమైందన్నారు. తన తండ్రి అధికారంలో ఉన్నప్పుడు కవిత మద్యం అక్రమ వ్యాపారం చేశారని ఆరోపించారు. అవినీతికి పాల్పడిన సొమ్ముతో కేసీఆర్ కుటుంబం కోట్లకు పడగలెత్తిందన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావుకు సైతం పాత్ర ఉందని ఆరోపణలు వస్తున్నాయనీ, ఒకవేళ విచారణలో ఆయన పాత్ర ఉందని తేలితే తప్పనిసరిగా ఎర్రబెల్లిని జైల్లో వేస్తామని స్పష్టం చేశారు. కాళేశ్వరం అవినీతిలో సైతం బీజేపీకి వాటా ఉందనీ, మేఘా కృష్ణారెడ్డి బీజేపీకి వెయ్యి కోట్ల రూపాయలను పార్టీ ఫండ్‌గా ఇచ్చారని ఆరోపించారు. అందుకే కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై ఆ పార్టీ నోరు మెదపడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కరువు వచ్చిందని బీఆర్ఎస్ నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారనీ, గత ప్రభుత్వంలో రైతులు తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధరలేక ఆత్మహత్యలకు పాల్పడితే కనీసం స్పందించలేదని విమర్శించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని, కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాని అయితే తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ పథకాలలో దూసుకుపోతుందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేననీ, ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తున్నదనీ, దీనికి తోడు ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను పార్లమెంటుకు ఎక్కువ సంఖ్యలో పంపితే మరింతగా అభివృద్ధి జరగుతుందని ఈ సందర్భంగా కొండా సురేఖ పేర్కొన్నారు.



బుధవారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

# కరవుకు ప్రకృతి వైపరీత్యాలే కారణం

### కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు కాదు: మంత్రి పొన్నం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** బిఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోగానే వర్షపాతాన్ని, కరువును సైతం రాజకీయం చేస్తున్నారని రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ మండిపడ్డారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే డా॥కవ్వంపల్లి సత్యనారాయణ, డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సా రెడ్డి, సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ, పట్టణపార్టీ అధ్యక్షులు ఎం.డి. ఇమామ్(అత్తు), నరకుల శివప్ప, మహేందర్‌రావులతో కలిసి అయన మాట్లా డారు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు వాస్తవాలకు విరుద్ధంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కరువు వచ్చిందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు వ్యాఖ్యాలు చేయడం సరికాదని కరువుపైన రాజకీయం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ప్రజలే గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. కరువుకు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు కారణం కాదని ప్రకృతి వైపరీత్యాలే కారణమన్నారు. డబుల్ బెడ్ రూంలు ఇచ్చిన వారిని రైతుబంధు రాని వారిని మీరు ఓట్లు అడగండని మేము ఇందిరమ్మ ఇండ్లు కట్టిన గ్రామాలలో రైతుబంధు ఇచ్చిన వారిని ఓట్లు అడుగుతామని సూచించారు. రాష్ట్రంలో తాగునీటి,సాగునీటికి ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా అర్‌డబ్ల్యుఎస్, ఇంజనీరింగ్, మున్సి పల్, పంచాయతీరాజ్‌శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షాలు నిర్వహి స్తున్నామన్నారు. మూత పడిన చెరుకు ఫ్యాక్టరీ లను తెరిపించడానికి ఆర్టీసిలో సంస్కరణలు తీసుకు రావడానికి కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 17 పార్లమెంటు స్థానాలకు కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని అశాభావం వ్యక్తం చేశారు.

కాగా విలేకరుల సమావేశానికి పిలిచి కనీసం జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా కూర్చోవ డానికి కుర్చీ కూడా ఇవ్వడం లేదని తనకు అవ మానం జరిగిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు లక్ష్మీ కన్నీరు పెట్టారు. సమావేశంలో పార్టీ నాయకులు డా. లక్కరసు సూర్యచంద్రవర్మ, పూజల గోపికృష్ణ, బొమ్మల యాదగిరి, గయాజుద్దీన్, షాబొద్దిన్, కలీం, సీతా బాలు తదితరులు పాల్గొన్నారు.

# టీజీ పేరుతో ఉన్న ఫ్యాన్సీ నెంబర్లకు క్రేజ్

### బహిరంగ వేలంలో రవాణా శాఖకు భారీ ఆదాయం

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త :** తెలంగాణ రవాణా శాఖకు ఫ్యాన్సీ నెంబర్లు భారీగా ఆదాయాన్ని తెచ్చిపెడుతున్నాయి. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత గత పదేళ్లుగా రవాణా శాఖ వాహనాల రిజిస్ట్రేషన్ టీఎస్ పేరుతో జరిగాయి. అయితే, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం మారి కొత్త ప్రభుత్వం ఏర్పడటంతో టీఎస్ పేరును టీజీగా మార్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు రాష్ట్ర మంత్రివర్గంలో ఆమోదం పొందిన తీర్మానాన్ని కేంద్ర రవాణా శాఖకు పంపింది. రాష్ట్ర క్యాబినెట్ ఆమోదానికి కేంద్ర రవాణా శాఖ గ్రీన్ సిగ్నల్ ఇస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడంతో టీఎస్ పేరును టీజీగా మార్చడానికి మార్గం సుగమమైంది. ఈ నేపథ్యంలో టీజీ పేరుతో రాష్ట్రంలో వాహనాల రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. దీంతో ఆదాయంపై కన్నేసిన రాష్ట్ర రవాణా శాఖ ఫ్యాన్సీ నంబర్లను వేలం వేయడం ద్వారా భారీగా ఆదాయాన్ని రాబట్టాలని నిర్ణయించింది. తాజాగా ఖైరతాబాద్‌లోని రవాణా శాఖ ప్రధాన కార్యాలయంలో మొట్టమొదటి టిజి 09 0001 నంబర్‌కు రవాణా శాఖ వేలం నిర్వహించగా, రూ.9.61 లక్షలకు ఓ వాహనదారుడు కొనుగోలు చేశాడు. అలాగే, టిజి 09 0909, టిజి 09 0005, టిజి 09 0369, టిజి 09 0007, వరుసగా రూ.2,30 లక్షలు, రూ.2.21 లక్షలు, రూ.1.2 లక్షలు, రూ.1.07 లక్షలకు అమ్ముడు పోయాయి. కాగా, ఫ్యాన్సీ నంబర్ల వేలం ద్వారా ఇప్పటి వరకు రూ.30,49,589 మేర ఆదాయం సమకూరినట్టు రవాణా శాఖ అధికారులు వెల్లడించారు.

ఇదిలా ఉండగా, ఇప్పటికే టీఎస్ పేరుతో రిజిస్ట్రేషన్ అయిన తమ వాహ నాలనంబర్ ప్లేట్లకు కొత్తగా మారిన టీజీ పేరుతో నెంబర్ ప్లేటు మార్పించుకోవాలా అని వాహ నదారులు అయోమయానికి గురయ్యాయి. అయితే, ప్రస్తుతం టీఎస్ పేరుతో రిజిస్ట్రేషన్ అయిన వాహనాలకు కొత్తగా మార్పు చేయాల్సిన అవసరంలేదని రవాణాశాఖ అధికారులు స్పష్టత ఇవ్వడంతో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు.

# ఒక్కటైన టాలీవుడ్ ప్రేమజంట

### శ్రీరంగనాయక స్వామి ఆలయంలో సినీ హీరో సిద్దార్థ్, హీరోయిన్ అదితి రావు హైదరి వివాహం



**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 27,ప్రభాతవార్త :** అవును వాళ్లిద్దరు ఒక్కటయ్యారు. ఇటీవల ఓ క్లబ్‌లో ఓ ప్రేమ జంట కలిసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే. అయితే ఆ జంట ఇప్పుడు ఒక్కటయ్యారు. పెద్దల సమక్షంలో పెళ్లి చేసుకున్నారు. కొంత కాలంగా ప్రేమలో ఉన్న సినీ హీరో సిద్దార్థ్, హీరోయిన్ అదితి రావు హైదరి ఎట్టకేలకు పెళ్లి చేసుకున్నారు. ఆ వివాహ వేడుకకు వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీరంగనాయకస్వామి ఆలయం వేదిక అయ్యింది. బుధవారం ప్రముఖ సినిమా నటుడు సిద్దార్థ్,నటి అదితి రావు హైదరి వివాహం రహస్యంగా జరిగింది. వీరిద్దరి పెళ్లికి ఇరు కుటుంబాల పెద్దలు, అత్యంత సన్నిహితులు,స్నేహితుల సమక్షంలో వారు పెళ్లి చేసుకుని ఏడడుగులు వేశారు. ఈ వివాహానికి తమిళనాడుకు చెందిన పురోహితులు సంప్రదాయబద్ధంగా వివాహం జరిపించారు. కాగా వివాహం పూర్తయ్యే వరకు ఆలయంలోకి మీడియాను,స్థానికులకు గాని ఎవరిని అనుమతించకుండా కట్టుదిట్టంగా ఏర్పాటు చేశారు. పెళ్లి ఫోటోలు బయటకు రాకుండా ఆలయ కమిటీ సభ్యుల సెల్ ఫోన్లను కూడా లోపలికి అనుమతించలేదు. వనపర్తి సంస్థానాధీశులు రాజా రామేశ్వరరావు స్వయాన మనుమరాలు అదితి రావు హైదరి. ప్రస్తుతం ఉన్న ఆలయ ధర్మకర్త శ్రీరాజా కృష్ణదేవరావు అక్క కూతరు.

కాగా దశాబ్దాల క్రితం వనపర్తి సంస్థానాధీశులు అంటే వాల వంశీయులు కట్టించిన రంగనాథ స్వామి ఆలయంలో వీరి పెళ్లి జరగడం విశేషం. సిద్దార్థ్,అదితి కలిసి మొదటగా మహాసముద్రం చిత్రంలో నటించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రీకరణలో ఏర్పడిన పరిచయమే ప్రేమగా మారిందని తెలుస్తోంది. వీరిద్దరికి కూడా ఇది రెండో వివాహం. ఈ వివాహనంతరం ఆలయంలో రంగనాథస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# చెల్లి తీహార్, అన్న చర్లపల్లి జైలుకు

### మతిభ్రమించి రేవంత్‌పై కెటిఆర్ వ్యాఖలు

### చెల్లెలు అరెస్టు అడ్డకోవడానికి ఢిల్లీవాళ్ల కాళ్ళుమొక్కిన కెటిఆర్

### కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పిడమర్తి రవి, గజ్జెల కాంతం

**హైదరాబాద్, మార్చి 27,ప్రభాతవార్త :** చెల్లె ఇప్పటికే తిహార్‌జైల్లో ఊచలు లెక్కిస్తున్నదని ఇక కెటిఆర్ నువ్వు చర్లపల్లి జైలుకు పోవడం ఖాయం మొత్తం మీ కుటుంబ సభ్యులు జైలు కూడు తింటారని కాంగ్రెస్ ఎస్సీసెల్ రాష్ట్రనాయకులు పిడమర్తి రవి, గజ్జెల కాంతం ఎకసెక్కాలు చేశారు. గాంధీ భవన్‌లో విలేఖరుల సమావేశంలో వారిరువురు సంయుక్తంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఢిల్లీకి డబ్బుల సంచులు మోసుకెళ్ళుతున్నాడని మతిభ్రమించి కెటిఆర్ వ్యాఖ్యలు చేశారని దుయ్యబట్టారు. పిడమర్తి రవి మాట్లాడుతూ ప్రజలకు మీపై ఎంత వ్యతిరేకత ఉందో అసెంబ్లీ ఎన్నికలలో రుజువైందని పార్లమెంట్ ఎన్నికలలో మరింత బలంగా వ్యతిరేకతను ప్రదర్శిస్తారని ఆయన జోస్యం చెప్పారు. కమీషన్లు దండుకొని అవినీతి పాల్పడి కేడిలు బేడిలు వేయకుండా డబ్బు సంచులు మోసింది మీరే అని ఆయన అన్నారు. గజ్జెల కాంతం మాట్లాడుతూ ఎన్నికల అనంతరం రేవంత్‌రెడ్డి బిజెపిలో చేరుతారని రాజకీయఅజ్ఞాని కెటిఆర్ దుష్ప్రచారం చేయడం మానుకోవాలని సలహా ఇచ్చారు. మా సిఎం కాదు మీ బావ బిజెపిలో చేరుడుఖాయమని కాంతం జోస్యం చెప్పారు. ఎన్నికలు కాగానే హరీష్‌రావు, కెటిఆర్ జైలుకు వెళ్ళడం ఖాయం మీ అన్ని అవినీతి బండారం బయపడబోయే రోజలు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. ఫోన్లు ట్యాప్‌చేసి బ్లాక్‌మెయిల్ చేసి దుర్మార్గమైన పనులు చేశారని అన్నారు. మూడు నెలలుగా మా ప్రభుత్వ పాలకులు రోజుకు 18గంటలు ప్రజలకోసం పని చేస్తున్నారని ఆయన అన్నారు. చెల్లి అరెస్టు చేయవద్దని ఢిల్లీలో బిజెపి నేత కాళ్ళుమొక్కింది నీవు కాదా అని కెటిఆర్‌ను ఆయన ఎద్దేవా చేశారు.



దాడిలో గాయపడిన మహిళను పరామర్శిస్తున్న బండి సంజయ్

# బాధితులను రక్షించి,బాధ్యులను శిక్షించాలి

### బండి సంజయ్ డిమాండ్

**హైదరాబాద్ (బోడుప్పల్), మార్చి 27 ప్రభాతవార్త :** బాధితులైన అమాయక హిందువులపై అకారణంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేసి దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, ఎంపి బండి సంజయ్ డిమాండ్ చేశారు. బాధిత హిందూ మహిళలపై దాడి చేసిన స్థానిక పోలీసు లపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. మేడ్చల్ జిల్లా చెంగిచెర్లలో దాడిలో గాయపడిన గిరిజనులను బుధవారం ఆయన పరామర్శించారు. బాధితులను వివ రాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ హిందూ సమాజం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో మైనార్టీ డిక్లరేషన్ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ హిందువులను గాలికి వదిలేసిందని ఆరోపించారు. దాడులు చేసిన రోహింగ్యాలను రక్షిస్తూ బాధితులపై కేసులు నమోదు చేసి వేధిస్తున్నారన్నారు. బండి సంజయ్‌తోపాటు మేడ్చల్ నియోజకవర్గ బిజెపి ఇంచార్జి ఏనుగు సుదర్శన్ రెడ్డి, బిజెపి బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, కార్యదర్శి ఏర్పుల మహేష్, కార్పోరేటర్ సామల పవన్‌రెడ్డి, పీర్జాదిగూడ అధ్యక్షుడు అనిల్‌రెడ్డి, కార్యదర్శి మహేందర్‌రెడ్డి, మిరుపటి జైపాల్‌రెడ్డి, రాంపల్లియాదగిరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**భారీ బందోబస్తు చేసిన పోలీసులు**

చెంగిచెర్లలో బాదితులను పరామర్శించడానికి ఎంపి బండి సంజయ్ వస్తున్నాడని తెలియడంతో స్థానికంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మేడిపల్లి సిఐ గోవింద్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు భద్రతను ఏర్పాటు చేశారు. అందరినీ బాధితుల వద్దకు పోలీసులు అనుమతించకపోవడంతో తోపులాట జరిగింది.

## వచ్చే యేడాది కీలక అంశాలలో శిక్షణ: ఇఎస్‌సిఐ డా.ఎం.చౌడేగౌడ

**హైదరాబాద్, మార్చి 27 ప్రభాతవార్త:** వచ్చే యేడాది కాలంలో సెంటర్ ఫర్ క్లైమెట్ చేంజ్, సివిల్ ట్రాన్స్‌పోర్టేషన్, పవర్ అండ్ ఎనర్జీ, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, మైనింగ్ తదితర అంశాలపై 318 శిక్షణ కార్యక్రమాలను రూపొందించామని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా కౌన్సిల్ సభ్యులు డా.ఎం.చౌడేగౌడ అన్నారు. బుధవారం 2024-25 సంవత్సరానికి సంబంధించిన శిక్షణ వార్షిక క్యాలెండర్‌ను విడుదల చేశారు. కాలేజ్ డైరక్టర్ డా.జి.రామేశ్వరరావు, కాలేజ్ చీఫ్ లక్ష్మికాంతరావుతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈఎస్‌సిఐ డైరక్టర్ రామేశ్వరరావు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విధానాల ఆవిష్కరణ, పురోగతిలో సాధికారత కల్పించడం, ప్రపంచంలోని సవాళ్లను పరిష్కరించడానికి అభ్యర్థులను సన్నద్ధం చేయడం, నిరంతరం అభివృద్ధి చెందుతున్న అధునాత ఇంజనీరింగ్, సాంకేతిక రంగాల్లో శిక్షణ కోసం వచ్చిన అభ్యర్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించంలో ఈఎస్‌సిఐ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. కీలకమైన మేనేజ్‌మెంట్ రంగంలో ప్రతిభావంతులైన కార్యక్రమాల నిర్వహణలో చొరవ తీసుకుని నాయకత్వం వహిస్తున్నామన్నారు. జాతీయ మిషన్ లక్ష్యాలను సాధించడంలో కేంద్ర ప్రభుత్వ పథకాలకు చురుకైన సహకారం అందిస్తున్నామన్నారు. స్వచ్ఛభారత్; గ్రామీణ నీటి సరఫరా, పునరుత్పాదక, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మానవరహితం వటి వాటిని అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను చురుకుగా అన్వేషిస్తూ నైపుణ్యాభివృద్ధిని పెపొందించుకుంటుందన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల తరువాత పిసిసి పగ్గాలు బిసిలకు

### బిఆర్ఎస్ ఆరిపోయే దీపం.. కెసిఆర్,కెటిఆర్ భవిష్యత్ అంధకారం

### ఏఐసిసి అధికార ప్రతినిధి టిపిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధుయాష్కీ

**హైదరాబాద్, మార్చి 27,ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల అనంతరం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పగ్గాలు వెనుకబడిన తరగతుల వ్యక్తికి అందించే అవకాశాలు ఉన్నాయని ఏఐసిసి అధికార ప్రతినిధి, టిపిసిసి ప్రచారకమిటి చైర్మన్ మధు యాష్కీ ఆకాంక్షను వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి పదవికి అగ్రవర్ణ కులమైన రెడ్డి సామజిక వర్గం ప్రాతినిధ్యం వహిస్తుండగా ఉప ముఖ్యమంత్రి పదవి అణగారిన వర్గమైన ఎస్సీ సామాజిక వర్గంకు ప్రాతినిధ్యం కల్పించారని ఇక టిపిసిసి పదవి వెనుకబడిన తరగతులవారికి దక్కే అవకాశం ఉందని తన అంచనాను వ్యక్తీకరించారు. అత్యంత కీలకమైన లా అండ్ ఆర్డర్ కూడా ముఖ్యమంత్రి చేతిలో ఉందని గుర్తు చేశారు. భువనగరి నుంచి ఎంపిగా పోటీ చేయాలని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి కోరినట్లు మధు యాష్కీ ప్రకటించుకున్నారు. తనను గెలిపించుకునే బాధ్యతను కూడా కొమటిరెడ్డి స్వీకరిస్తానని చెప్పారని కానీ పోటీ చేయడానికి ఇష్టం లేక ఆయన ప్రతిపాదనను సున్నితంగా తిరస్కరించానని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ ఆరిపోయే దీపమని ఆయన విమర్శించారు. వంద రోజుల పాలన చూసి కెటిఆర్ బయపడిపోతున్నారని ఆయనకు ముందుంది ముసళ్ళ పండుగ అని చెప్పారు. కెసిఆర్, కెటిఆర్ రాజకీయ భవిష్యత్ అంధకారంగా మరనున్నదని అని అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ఒక్క మాట అంటే ఎగిరెగిరి పడ్డ నేతలు ఇప్పుడు కెటిఆర్ భాషకు ఏం సమాధనం చెబుతారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్‌లో ఏ1,ఏ2,గా కెసిఆర్, కెటిఆర్ ఉంటారని మధుయాష్కీ అన్నారు. వారిని విచారించే అవకాశం ఉందని యాష్కీ జోస్యం చెప్పారు. కవిత లిక్కర్ స్కామ్ ఎంతసేపు ఫేక్ కేసు అంటుంది కానీ నేరంచేయలేదని చెప్పడంలేదని అన్నారు. తెలంగాణలో అన్నిశాఖలలో బిఆర్ఎస్ ఉద్యోగులు అధికారులు ఉన్నారని పార్లమెంట్ ఎన్నికల తరువాత వారి భరతం పడుతామని అన్నారు.తెలంగాణ కాంగ్రెస్ బిఆర్ఎస్ అక్ర మాలపై అవినీతిదోపిడి దందాలపై పోరాటం చేస్తున్నదని ఆయన స్వోత్కర్షలు చెప్పుకున్నారు.

# కెసిఆర్ ప్రమేయం లేకుండా ఫోన్ ట్యాపింగ్ చేయలేదు

### డిజిపి రవిగుప్తాను కలిసి ఫిర్యాదు చేసిన రఘునందన్‌రావు

**హైదరాబాద్, మార్చి 27 ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం గతంలో తాను చెప్పిందే నిజమైందని మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. దుబ్బాక, మునుగోడు, హుజురాబాద్ ఉప ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నేతల ఫోన్‌లను ట్యాపింగ్ చేసినట్లు ప్రణీత్‌రావు ఒప్పుకున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రమేయం లేకుండా పోలీసు అధికారులు ఫోన్ ట్యాపింగ్ చేయలేదన్నారు. బుధవారం ఈ వ్యవహారంపై డిజిపి రవిగుప్తాకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కేసులో మాజీ సిఎం కెసిఆర్‌ను ఏ1గా, హరీష్‌రావును ఏ2గా, అప్పటి సిద్దిపేట కలెక్టర్ వెంకటరామిరెడ్డిని ఏ3 చేర్చాలని కోరినట్లు తెలిపారు. దుబ్బాక ఉప ఎన్నిక సమయంలో తన ఫోన్ టాపింగ్ చేశారని, 2020 నవంబరులో చెప్పినప్పుడు, ప్రతిపక్ష నాయకుల ఆరోపణలు సహజమేనని అప్పటి పాలకుల కొట్టిపారేశారన్నారు. తన ఫిర్యాదుపై ప్రత్యేకంగా కేసు నమోదు చేసి, నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని డిజిపిని కోరినట్లు తెలిపారు. ఫోన్ ట్యాపింగ్‌తో ఏపిలో జగన్‌మోహన్‌రెడ్డికి, కర్ణాటకలో కుమారస్వామికి లబ్ది చేకూర్చేలా చేశారని ఆరోపించారు. మహేశ్వరం నియోజకవర్గం నుంచి పోటీ చేసిన బిజెపి నేత అందెల శ్రీరాములు ఫోన్ సైత ట్యాపింగ్ చేశారన్నారు. అదేవిధంగా హైకోర్టు న్యాయమూర్తుల ఫోన్‌లు కూడా ట్యాప్ చేశారని, హైదరాబాద్‌కు వస్తున్న సిజెఐ చంద్రచూడ్‌కు ఈ విషయాన్ని తెలియజేయాలని న్యాయమూర్తులను కోరారు. మునుగోడు ఉప ఎన్నికల్లో కూడా ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్నారు. ఎమ్మెల్యేరాజగోపాల్‌రెడ్డి కూడా ఫిర్యాదు చేశారని, ఫోన్ ట్యాపింగ్‌తో సిని పరిశ్రమ, స్థిరాస్తి వ్యాపారులను బ్లాక్ మెయిల్ చేశారన్నారు. ఒక్కో ఫిర్యాదుపై ఒక్కో ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్నారు. ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోతే కోర్టును ఆశ్రయించనున్నట్లు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రమేయం లేకుండా ట్యాపింగ్ చేయలేదన్నారు. ఉపఎన్నికల సమయంలో నా ఫోన్‌ట్యాపింగ్ చేశారని ప్రణీత్‌రావు ఒప్పుకున్నారని, ఈ వ్యవహారంపై విచారణ జరపాలని డిజిపి రవిగుప్తాకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# కవితలాగానే ఫోన్ ట్యాపింగ్‌లో కెసిఆర్ జైలుకు వెళ్తారు

### బిజెపి అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి

**హైదరాబాద్, మార్చి 27 ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిపై మాజీ మంత్రి కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ పార్టీ అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణకు కిషన్‌రెడ్డి ఏం చేశారని అడుగుతున్న కెటిఆర్‌కు దమ్ముంటే చర్చకు రావాలని సవాల్ విసిరారు. లిక్కర్ దందా కేసులో జైలుకు వెళ్లిన కవిత మాదిరిగానే రేపో మాపో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కెసిఆర్, డ్రగ్స్ దందాలు, భూకబ్జాలలో కెటిఆర్, కాళేశ్వరం అవినీతి బయటకు వస్తే హరీష్‌రావుకు జైలుకు తప్పదన్నారు. నరేంద్రమోడి పాలనపై విమర్శలు గుప్పించిన సిఎం రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. గత ప్రభుత్వంలో షాడో సిఎంగా వ్యవహరించిన కెటిఆర్ సికింద్రాబాద్‌కు వచ్చి ఇష్టానుసారంగా మాట్లాడారన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి మరోసారి అధికారంలోకి వస్తే సిఎం అవుతానని కెటిఆర్ అనుకున్నాడు. ప్రజలు కుటుంబ పాలన వద్దని బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఒడగొట్టేసరికి మతి భ్రమించి మాట్లాడుతున్నారు.

## తెలంగాణలో రూఫ్‌టాప్స్ సోలార్‌కు భారీ డిమాండ్

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** తెలంగాణలో సౌర విద్యుత్‌పై వినియోగదారుల్లో రోజు రోజుకూ ఆసక్తి పెరుగుతోంది. ఇటీవల కేంద్రం పిఎం సూర్యఘర్ మఫ్త్ మజిలీ పథకాన్ని అందుబాటులోకి తీసుకురావడంతో వాటి కోసం దరఖాస్తులు చేసుకునే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. 30 శాతా నికి పైగా దరఖాస్తుల్లో పెరుగుదల చోటు చేసుకున్నట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు. ఒక్క నెలలోనే రాష్ట్రంలో దాదాపు 3 వేలకు పైగా దరఖాస్తులు సోలార్ విద్యుత్ నిమిత్తం వచ్చాయి. ఈ పథకం కింద కేంద్రం కిలో వాట్‌కు 30 వేల రూపాయలు, 2 కిలో వాట్లకు 60 వేల రూపాయలు, 3 కిలో వాట్ల నుండి 10 కిలో వాట్ల వరకూ 78 వేల రూపాయలను సబ్సిడీకి సమకూర్చుతోంది. ఈ నేపథ్యంలో ఈ సోలార్ యూనిట్ల ఏర్పాటుకు వినియోగదారులు ముందుకు వస్తున్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి.

# ఐపిఎల్ చరిత్రలో సన్‌రైజర్స్ రికార్డు స్కోరు

## 31 పరుగుల తేడాతో ముంబయి ఇండియన్స్ ఓటమి

**హైదరాబాద్, మార్చి 27:** ఇండియన్‌ప్రీమియర్‌లీగ్ చరిత్రలో రికార్డుస్కోరు నమోదుచేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ముంబయి ఇండియన్స్‌తోజరిగిన పోరులో 31 పరుగుల తేడాతో విజయం సాధించింది. 277 పరుగుల స్కోరుచేసినప్పటికీ సన్‌రైజర్స్ జట్టుకు విజయం అంత సులువుగా ఏమీ రాలేదు. భారీ లక్ష్యంతో దిగిన ముంబయి ఇండియన్స్ చివరివరకూ పోరాడింది. వచ్చిన బ్యాటర్ వచ్చినట్లేచెలరేగడంతో మ్యాచ్‌ను ఉత్కంఠభరితంగా మార్చేసింది. చివరిలో పుంజుకున్న సన్‌రైజర్స్ బౌలర్లు ముంబైను 246/5 పరుగులకు కట్టడిచేసారు. దీనితో హైదరాబాద్ 31పరుగుల తేడాతో గెలిచింది. 278 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ముంబయి ముందు నుంచే బాదుడు షురూచేసింది. భువనేశ్వర్ కుమార్‌వేసిన తొలి ఓవర్‌లో 9 పరుగులురాగా రెండోఓవర్‌నుంచి అసలు కథ ప్రారంభించారు. ఉనద్కత్ వేసిన ఈ ఓవర్‌లో 18 పరుగులు వచ్చాయి. ఆ తర్వాత భువనేశ్వర్‌కుమార్‌వేసిన ఇన్నింగ్స్ మూడో ఓవర్‌లో మూడు సిక్సర్లు, ఒక ఫోర్‌సహా 23 పరుగులు వచ్చాయి. దీనితోమూడు



ఓవర్లు ముగిసేసరికే ముంబయి స్కోరు 50 పరుగుల మార్కును చేరింది. తర్వాత ఓవర్‌లో షాబాజ్ అహ్మద్ ఇషాన్‌కిషన్‌ను ఔట్‌చేసాడు. ఎనిమిది ఓవర్లకు జట్టు స్కోరు 100 పరుగులు దాటింది. ఒకదశలో 11 ఓవర్లకే 150 మార్కు దాటడంతో మ్యాచ్ రసవత్తరంగా మారింది. 12 ఓవర్లు ముగిసేసరికి ముంబయి 165/3తో నిలిచింది. చివరి 48 బంతుల్లో ఆజట్టు విజయానికి 113 పరుగులు అవసరం అయ్యాయి. తిలక్‌వర్మ, హార్థిక్‌పాండ్యాలుక్రీజులో ఉండటం, టిమ్‌డేవిడ్ బ్యాటింగ్ రావాల్సి ఉండటంతో ముంబయి శిబిరంలో ఆశలు పెరిగాయి. 13వ ఓవర్‌నుంచి సన్‌రైజర్స్ బౌలర్లు ఫామ్‌లోకి వచ్చారు. కట్టుదిట్టంగా బంతులేసి పరుగులు నియంత్రించారు. దీనితో ఆశించినంతవేగంగా ముంబయి పరుగులు రాబట్టలేకపోయింది. చివరకు నిర్ణీత 20 ఓవర్లఓ 246/5 పరుగులకు ఆ జట్టుపరిమితం అయింది. ముంబయి బ్యాటర్లలో రోహిత్‌శర్మ 12 బంతుల్లో 26, ఇషాన్‌కిషన్ 13 బంతుల్లో 34, నమన్‌ధీర్ 14 బంతుల్లో 30, తిలక్‌వర్మ 34 బంతుల్లో 64, టిమ్‌డేవిడ్ 22 బంతుల్లో 42 పరుగులుచేసాడు. అంతకుముందు బ్యాటింగ్‌చేసిన సన్‌రైజర్స్ ఐపిఎల్‌చరిత్రలోనే అత్యధికంగా 277/3 పరుగులుచేసింది. ఇప్పటివరకూ లీగ్‌చరిత్రలో అత్యధిక స్కోరుగా 263/5గా ఉంది. 2013లో పూణె వారియర్స్ ఇండియాతోజరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ ఈ ఫీట్‌సాధించింది. తిరిగి 11 ఏళ్ల తర్వాత ఆ రికార్డును ఎస్‌ఆర్‌హెచ్ బద్దలు కొట్టింది ఎస్ ఆర్‌హెచ్ బ్యాటర్లలో ట్రావిస్ హెడ్ 24 బంతుల్లో 62 పరుగులు, అభిషేకర్‌శర్మ 23 బంతుల్లో 63, హెన్రిచ్ క్లాసెన్ 34 బంతుల్లోనే 80పరుగులు స్కోరుచేసారు. ఈ మ్యాచ్ విజయంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ టోర్నీలో బోణీ కొట్టింది. పాయింట్ల పట్టికలో ఖాతా తెరిచింది.

### గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు భారీ జరిమానా

#### స్లో ఓవర్ రేట్ కారణంగా రూ.12 లక్షల ఫైన్



**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** గుజరాత్ టైటాన్స్ జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు భారీగా జరిమానా విధించారు. బుధవారం చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా 12 లక్షల రూపాయల మేర జరిమానా విధించినట్లు ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ఒక ప్రకటనలో పేర్కొంది. మినిమమ్ ఓవర్ రేటుకు సంబంధించిన ఐపీఎల్ ప్రవర్తనా నియమావళి ప్రకారం గుజరాత్ టైటాన్స్ జట్టుకు నాయకత్వం వహిస్తున్న గిల్‌కు జరిమానా విధించినట్లు తెలిపింది. అయితే సీజన్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా జరిమానా ఎదుర్కొన్న తొలి కెప్టెన్‌గా గిల్ నిలిచాడు. కాగా ఐపీఎల్ 2024లో శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని గుజరాత్ టైటాన్స్ జట్టు మంగళవారం చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో ఓటమిపాలైంది.

### మహిళల ఆసియా కప్ షెడ్యూల్ విడుదల

#### జూలై 21న పాకిస్థాన్‌తో తలపడనున్న భారత్

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** మహిళల ఆసియా కప్ షెడ్యూల్ విడుదలైంది. ఈ ఏడాది మహిళల ఆసియా కప్ టీ 20కు శ్రీలంక ఆతిథ్యం ఇవ్వనుంది. జూలై 19వ తేదీ నుండి 28వ తేదీ వరకూ జరగాల్సి ఉన్న ఈ టోర్నీలో ఎనిమిది దేశాలు పాల్గొననున్నాయి. మొత్తం 8 జట్లను రెండు గ్రూపులుగా విభజించగా



డిఫెండింగ్ చాంపియన్ భారత్ గ్రూప్ ఎలో యూఏఈ, నేపాల్, పాకిస్థాన్‌లతో కలిసి డ్రా చేసుకుంది.

బంగ్లాదేశ్, శ్రీలంక, మలేషియా, థాయ్‌లాండ్ గ్రూప్ బీలో ఉన్నాయి. జూలై 19వ తేదీ నుండి 21వ తేదీ వరకూ లీగ్ దశ మ్యాచ్‌లు ఉండగా, 26వ తేదీన సెమీస్, 28వ తేదీన ఫైనల్ నిర్వహించనున్నట్లు ఆసియన్ క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) ఒక ప్రకటనలో తెలిపింది. జూలై 19న ఇండియా-యుఎఇ మధ్య, పాకిస్థాన్- నేపాల్ మధ్య, జూలై 20న మలేషియా- థాయ్‌లాండ్ మధ్య, శ్రీలంక-బంగ్లాదేశ్ మధ్య, జూలై 21న దంబుల్లాలో పాకిస్థాన్-భారత్ మధ్య, నేపాల్-యుఎఇ మధ్య, 22న శ్రీలంక- మలేషియా మధ్య, బం గ్లాదేశ్-థాయ్‌లాండ్ మధ్య, 23న పాకిస్థాన్- యుఎఇ మధ్య, ఇండియా- నేపాల్ మధ్య, 24న బంగ్లాదేశ్- మలేషియా మధ్య, శ్రీలంక-థాయ్ లాండ్ మధ్య పోటీ జరగ నుంది. కాగా కోవిడ్-19 మహమ్మారి కారణంగా వాయిదా పడిన తర్వాత జరిగిన టోర్నమెంట్ యొక్క 2022 ఎడిషన్‌లో కేవలం 7 జట్లు మాత్రమే ఉన్నాయి. ఆసియా కప్‌లో 7 సార్లు ఛాంపియన్‌గా నిలిచిన భారత్, జూలై 19న యుఎఇతో తమ ప్రచారాన్ని ప్రారం భించి జూలై 23న నేపాల్‌తో తలపడే ముందు పాకిస్థాన్‌తో పోటీ పడనుంది.

### క్వార్టర్స్‌లోకి బొపన్న జోడీ

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** ఇండియా వెటరన్ ప్లేయర్ రోహన్ బోపన్న-మాథ్యూ ఎబ్డెన్ (ఆస్ట్రేలియా) జోడీ మియామీ ఓపెన్‌లో క్వార్టర్ ఫైనల్‌లోకి ప్రవేశించింది. మెన్స్ డబుల్ ప్రిక్వార్టర్స్‌లో టాప్ సీడ్ బోపన్న-ఎబ్డెన్ 7-5, 7-6 (3)తో మెన్‌గాస్కో హుగో నైస్ (ఫ్రాన్స్)-జాన్ జెలెన్‌స్కీ (పోలెండ్) పై గెలిచారు. హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్‌లో ఇండో-ఆసిస్ ద్వయం నాలుగు ఏస్‌లు కొట్టింది. తమ సర్వీసులో తొలిసారిగా 84 శాతం పాయింట్లు గెలిచింది. తొలి గేమ్, 11వ గేమ్‌లో రెండు బ్రేక్‌పాయింట్లు కాసుకుని సెట్‌ను సాధించారు. రెండో సెట్‌లోనూ ఇరు జట్లు సర్వీస్‌లు కాపాడుకోవడంతో స్కోరు 6-6తో సమమైంది. అయితే టై బ్రేక్‌లో ఇండో-ఆసిస్ జోడీ వరుసపాయింట్లు నెగ్గి విన్నర్‌గా నిలిచారు.

### ఐటీటీఎఫ్ వరల్డ్ ర్యాంకింగ్స్ మెరుగుపర్చుకున్న శ్రీజ

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** తెలంగాణ స్టార్ ప్లేయర్ ఆకుల శ్రీజ ఇంటర్నేషనల్ టేబుల్ టెన్నిస్ ఫెడరేషన్ (ఐటీటీఎఫ్) ప్రపంచ ర్యాంకింగ్స్‌ను మెరుగుపర్చుకుంది. టేబుల్ టెన్నిస్ ఫెడరేషన్ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో శ్రీజ 40వ ర్యాంక్‌లో నిలిచింది. ఆమె కెరీర్‌లో ఇదే అత్యుత్తమ ర్యాంక్ కావడం విశేషం. కాగా పారిస్ ఒలింపిక్స్ నేపథ్యంలో శ్రీజ ట్రెనింగ్ కోసం చైనీస్‌తైపీ వెళ్లనుంది.

# 'దానం'పై హైకోర్టులో పిటీషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి27:** లోక్‌సభ ఎన్నికల వేళ ఖైరతాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు ఎదురుదెబ్బ తగిలే అవకాశం ఉంది. దానం కాంగ్రెస్ చేరడం, సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థిగా బరిలో దిగడంపై హైకోర్టులో పిటీషన్ దాఖలైంది. దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని రాజు యాదవ్ అనే వ్యక్తి పిటీషన్ దాఖలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీపై గెలుపొందిన దానం ప్రస్తుతం ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. గత కొద్ది రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీలో ఆయన చేరినట్లు పిటీషన్‌లో పేర్కొన్నారు. ఇక, సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరఫున దానం నాగేందర్ బరిలో ఉన్నారు. అయితే, ఒక పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి రాజీనామా చేయకుండా మరో పార్టీ నుంచి ఎంపీగా దానం నాగేందర్ పోటీ చేయడం చట్ట విరుద్ధమని, ఇది రాజ్యాంగవిరుద్ధమని రాజుయాదవ్ పేర్కొన్నారు. వెంటనే దానం నాగేందర్‌పై స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ చర్యలు తీసుకోవాలని కోరుతూ పిటీషన్ దాఖలు చేశారు. దానంపై అనర్హత వేటు వేయాల్సిందిగా స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టును కోరారు. దీనిపై గురువారం హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది.

# రైతు నెత్తిన రుణ భారం, వడ్డీలపై వడ్డీ బాదుడు

## మాఫీ కాని పంట రుణాలు, రూ.13 వేల కోట్ల అదనపు మోత, అన్నదాతకు పెరిగిపోతున్న అప్పులు

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. రుణ మాఫీ కాకపోవడంతో అన్నదాతలకు అప్పుల భారం పెరిగిపోతోంది. వడ్డీలపై వడ్డీలు, చక్రవడ్డీలు వేస్తూ బ్యాంకులు, సహకార సంఘాలు దోచుకుంటున్నాయి. పంట రుణాలకు సంబంధించిన బకాయిల ముక్కుపిండి మరీ వడ్డీలపై వడ్డీలు వసూలు చేస్తున్నాయి. అంతేకాకుండా వాయిదా మీరిని బకాయిలు ఉన్నాయనే పేరుతో వానాకాలం, యాసంగి సీజన్లలో బ్యాంకులు రైతులు కొత్త రుణాలు ఇవ్వడం లేదనే ఆందోళన వ్యక్తమవుతోంది. మరో పక్క రుణాల వసూళ్ల నిమిత్తం బ్యాంకుల వత్తిళ్ల మధ్య రైతులు నలిగిపోతున్నారు. రుణాల మాఫీ అమలు కాకపోవడంతో పంట రుణాల బకాయిల వసూళ్ల కోసం పలు వాణిజ్య బ్యాంకులు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు రైతుల పరువు తీస్తున్నాయి. వడ్డీలు కట్టకపోయినట్లయితే భూములు వేలం వేస్తామని, ఇంట్లో చెంబు, గిన్నెలు బయట పడేస్తామని బెదిరింపులకు సైతం పాల్పడుతూ రైతులను ఆగమాగం చేస్తున్నాయి. తీసుకున్న పంటలను సకాలంలో చెల్లిస్తే వడ్డీలో సగం సబ్సిడీ రూపంలో కేంద్రం భరిస్తోంది. ఈ నేపథ్యంలో పంట రుణాలు మంజూరు చేసే సమయంలో 100 రూపాయలకు నెలకు 60 పైసల చొప్పున వడ్డీ చొప్పున వసూలు చేస్తామని రైతులకు బ్యాంకులు చెబుతున్నాయి. అయితే లక్ష రూపాయల వరకూ రుణా మాఫీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన పరిస్థితుల్లో రైతులు వాటిని సకాలంలో చెల్లించ లేదు. రుణాలను మాఫీ చేస్తామని చెప్పి నాలుగేళ్ల అయినా ఇప్పటి వరకూ పూర్తి స్థాయిలో అమలు కాలేదు. 50 వేల రూపాయల లోపు రైతుల పంట రుణాలు మాఫీ చేయాల్సి ఉండగా, 1,027 కోట్ల రూపాయలను విడుదల చేయకపోవడంతో 37 వేల రూపాయలలోపు ఉన్న పంట రుణాలు మాత్రమే మాఫీ అయ్యాయి. ఈ నిధుల విడుదలకు సంబంధించి వ్యవసాయ శాఖ అధికారులు బిల్లులు సమర్పించినా ఆర్థిక శాఖ వాటిని పక్కన పెట్టింది. ఈ విధంగానే రైతు రుణ మాఫీ నిమిత్తం బడ్జెట్‌లో మూడేళ్లలో 17 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తే కేవలం 3 వేల కోట్ల రూపాయలను మాత్రమే ఆర్థిక శాఖ విడుదల చేసినట్లు అధికారులు చెబుతున్నారు. దీంతో అనుకున్న సమయంలో, ఏక కాలంలో వ్యవసాయ రుణాలు మాఫీ చేయకపోవడంతో చక్రవడ్డీలు, అపరాధ వడ్డీ, లీగల్ ఫీజుల రూపంలో అన్నదాతలపై దాదాపు 13 వేల కోట్ల రూపాయల మేర అదనపు భారం పడుతోందని అంచనా. రాష్ట్ర వ్యాప్తంగా 40.66 లక్షల మంది రైతులుకు రుణ మాఫీ కావాల్సి ఉండగా, 25 వేల రూపాయల లోపు 2.96 లక్షల మంది, 50 వేల రూపాయల లోపు దాదాపు 4.50 లక్షల మందికి మాత్రమే మాఫీ అయ్యాయి. ఇంకా 34 లక్షల మంది రైతులు రుణ మాఫీక అసలు కంటే వడ్డీలు రెట్టింపు అవుతున్నాయి. ఈ విధంగా తెలంగాణ వ్యాప్తంగా దాదాపు 34 లక్షల మంది రైతులు పంట రుణాలు ఏళ్ల తరబడి వాయిదా మీరిన బకాయిలుగా మిగిలిపోయాయి. దీంతో ఏడాది దాటిన పంట రుణాలకు లక్ష రూపాయలకు నెలకు 1,500 రూపాయలు చొప్పున వడ్డీని వసూలు చేస్తున్నాయి. ఇది కాకుండా అదనంగా అపరాధ వడ్డీ కింద మరో 3 శాతం మేర వసూలు చేస్తుండగా, సహకార సంఘాలు అయితే 3.5 శాతం నుండి 6 శాతం వరకూ ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నాయి. మరికొన్ని బ్యాంకులు, సహకార సంఘాలు వడ్డీలు కట్టించుకుని పాత రుణాలను చెల్లించినట్లుగా రెన్యువల్ చేసి తిరిగి కొత్త రుణాలు మంజూరు చేసినట్లు రికార్డులను తారుమారు చేస్తున్నాయి. ఇందుకు వడ్డీలు, చక్రవడ్డీలు, అపరాధ వడ్డీలే కాకుండా రెన్యువల్ చేసినందుకుగాను అదనంగా మరో 3 శాతం ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నాయి. వీటితోపాటు, దావా చార్జీలు వంటి వాటిని అదనంగా కలెక్షన్ చేస్తున్నాయి. రాష్ట్రంలోని కొత్తగూడెం జిల్లాలో 1.14 లక్షల రైతుల ఖాతాలు ఉండగా, 268 కోట్ల రూపాయల మేర రుణాలు తీసుకున్నారు. వారిలో 25 వేల రూపాయల లోపు ఉన్న రుణాలను మాఫీ చేసింది. 50 వేల రూపాయల లోపు ఉన్న రుణాల్లో కొంత వరకూ మాఫీ అయ్యాయి. మిగిలిన రైతులకు మాఫీ ప్రక్రియ పూర్తికాకపోవడంతో అప్పులు రెట్టింపు అవుతున్నాయి. 50 వేల రూపాయల రుణం ఇప్పటి వరకూ మాఫీ కాకపోవడంతో వాయిదా మీరిపోయి అసలు, వడ్డీలు, అపరాధపు పడ్డీలు, చక్రవడ్డీలు, దావా చార్జీలు ఇవన్నీ కలిపి 1.40 లక్షల రూపాయలకు రుణం చేరుకుంది. ఈ విధంగా వడ్డీల భారం తడిసిమోపెడు అవుతోందని రైతాగం వాపోతోంది.

# వాణిజ్యం

## మారుతి టర్నోవర్ రూ.4లక్షల కోట్లకు పైమాటే..

**ముంబై, మార్చి 27:** దిగ్గజ ఆటోమొబైల్ కంపెనీ మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ కీలక మైలురాయికి చేరుకుంది. మార్చి 27న కంపెనీ షేర్లు 23 శాతానికిపైగా పుంజుకోవడంతో దాని మార్కెట్ కేపిటలైజేషన్ రూ.4 లక్షల కోట్లను అధిగమించింది. దీంతో ఈ ఘనత సాధించిన భారత లిస్టెడ్ కంపెనీల జాబితాలో మారుతి సుజుకి 19వ స్థానంలో నిలిచింది. బిఎస్ఇలో ఈ స్టాక్ రికార్డు గరిష్టస్థాయి రూ.12,725కు చేరింది. ఇప్పటికే ఆర్ఐఎల్, టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఇన్ఫోసిస్, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, ఎస్‌బిఐ,



ఎల్ఐసి, హిందుస్థాన్ యూనిలీవర్, ఐటిసి,ఎల్అండ్‌టి, బజాజ్ ఫైనాన్స్, అదానీ ఎనర్జీ, అదానీ గ్రీన్, హెచ్‌సిఎల్ టెక్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, కోటక్ మహీంద్రాబ్యాంకు, అదానీ టోటల్ గ్యాస్ సంస్థలు ఈ మైలురాయిని అధిగమించాయి. మారుతి సుజుకి మూడవ త్రైమాసికంలో అంచనాలను మించిపోయింది. ప్రధానంగా ప్రీమియం యుటిలిటీ వెహికల్ విభాగంలో 60 శాతం వృద్ధి, బలమైన ఎగుమతి పనితీరును కనబరిచింది. అయితే పెరుగుతున్న ముడిసరుకు వ్యయాలు, పోటీ వాతా వరణం మధ్య 2025 ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తి అనిశ్చితి కారణంగా భవిష్యత్ మార్జిన్ స్థిరత్వం గురించి ఆందోళనలు కొన సాగుతున్నాయి. కొన్ని నివేదికల ప్రకారం రాబోయే 2-3 యేళ్లలో బలమైన హైబ్రిడ్ మోడల్ లాంచ్ చేసే అవకాశం ఉంది. ఎస్‌యువి సెగ్మెంట్‌లో కొత్త బ్రెజ్జా, గ్రాండ్ విటారా, ఫ్రాంక్స్ వంటి మోడల్స్ అభివృద్ధి చెందుతున్న ఎస్‌యువి మార్కెట్లో మార్కెట్ వాటాను పొందేందుకు మారుతికి సహాయ పడుతున్నాయని విశ్లేషకులు తెలిపారు.

### ఉద్యోగులను తొలగిస్తున్న సంస్థలివే..

**ముంబై, మార్చి 27:** గత రెండేళ్లుగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న పలు దిగ్గజ కంపెనీలు మొదలు స్టార్టప్స్ వరకు ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించి షాక్ ఇస్తూనే ఉన్నాయి. అయితే ట్విట్టర్ టేకోవర్ సమయంలో ఎలాన్ మస్క్ విడియో కాల్‌లోనే సిబ్బందికి ఉద్వాసన పలికినట్లు తెలిసింది. అప్పటి నుంచి నిమిషాల వ్యవధిలో కాల్‌లోనే అకస్మాత్తుగా లేఆఫ్స్ ఇవ్వడం సాధారణమైపోయింది. ఇటీవల 7 నిమిషాల కాల్‌లో ప్రముఖ టెక్‌దిగ్గజం ఐబిఎం ఉద్యోగులపై వేటు వేసింది. తాజాగా కెనడాకు చెందిన టెలికమ్యూనికేషన్స్ దిగ్గజం బెల్ కూడా ఇదే పద్ధతిని అనుసరించింది. వర్చువల్ గ్రూప్ సమావేశాలలో 400 మందికిపైగా కార్మికులను తొలగించింది. దీంతో ఆ ఉద్యోగులకు ప్రాతినిధ్యం వహిస్తున్న యూనియన్ ఇది అవమానకర చర్య అంటూ కంపెనీ తీరును ఖండించింది. 10నిమిషాల విడియో కాల్‌లలో తొలగించబడిన ఉద్యోగులను 'మిగులు'గా ప్రకటించబడనట్లు తెలిసింది. ఎవరినీ ప్రశ్నలు అడగటానికి అనుమతించకుండా మేనేజర్ లేఆఫ్ నోటీసును చదివినట్లు బాధితులు పేర్కొన్నారు. యేళ్ల తరబడి కంపెనీకి తమ సభ్యులు చేసిన సేవకు




రివార్డుగా పింక్ స్లిప్‌లు ఇచ్చి తొలగిస్తున్నారని యునిఫోర్ క్యూబెక్ డైరెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. సంస్థ నిర్వహణ సులభతరంతో పాటు పరివర్తనను వేగవంతం చేయడానికి చర్యలు తీసుకోనున్నట్లు బెల్ సిఇఒ మిర్కో బిబిక్ ఫిబ్రవరిలోనే స్పష్టం చేశారు. అవసరమైన మేర కోతలు విధించేందుకు 4,800 ఉద్యోగులను అంటే కంపెనీ శ్రామికశక్తిలో దాదాపు 9శాతంమందికి ఉద్వాసనపలికేందుకు ముందుగానే ప్రణాళికలు ప్రకటించింది. అయితే అదే సమయలో వాటాదారులకు డివిడెండ్ చెల్లింపును పెంచడంతో విమర్శలు వెల్లువెత్తాయి.

### ఫేస్‌బుక్‌పై స్నూపింగ్ ఆరోపణలు

**వాషింగ్టన్, మార్చి 27:** మార్క్ జుకర్‌బర్గ్ నేతృత్వంలోని ఫేస్‌బుక్‌పై సంచలన ఆరోపణలకు సంబంధించిన పత్రాలు బయటకొచ్చాయి. స్నాప్‌చాట్, యూట్యూబ్, అమెజాన్ వంటి ప్రత్యర్థి ప్లాట్‌ఫామ్‌ల యూజర్లపై ఫేస్‌బుక్ స్నూపింగ్ చేసినట్లు ఆరోపిస్తూ కాలిఫోర్నియాలోని ఫెడరల్ కోర్టు కొత్త పత్రాలను విడుదల చేసింది. ఒక కథనం ప్రకారం స్నాప్‌చాట్ యాప్‌కి, తమ సర్వర్‌లకు మధ్య నెట్‌వర్క్ ట్రాఫిక్‌ను అడ్డగించడానికి, డీక్రిప్ట్ చేయడానికి ఫేస్‌బుక్ 2016లో 'ప్రాజెక్ట్ ఘోస్ట్‌బస్టర్స్' అనే రహస్య కార్యక్రమాన్ని ప్రారంభించింది. కోర్టు పత్రాల ప్రకారం, యూజర్ బిహేవియర్‌ను అర్థం చేసుకోవడానికి, స్నాప్‌చాట్‌పై ప్రయోజనాన్ని పొందేందుకు ఫేస్‌బుక్ ఈ చొరవను రూపొందించింది. ఈ పత్రాల్లో రహస్య ప్రాజెక్ట్ గురించి ప్రస్తావించిన ఫేస్‌బుక్ అంతర్గత ఇ-మెయిల్‌లు కూడా ఉన్నాయి. 2016 జూన్ 9 నాటి అంతర్గత ఇ-మెయిల్‌లో ఫేస్‌బుక్ సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్ స్నాప్‌చాట్‌లో ఎన్‌క్రిప్టెడ్ ట్రాఫిక్ ఉన్నప్పటికీ దానిలో విశ్లేషణలను పొందాలని ఉద్యోగులను ఆదేశించినట్లుగా ఉంది. దీంతో నిర్దిష్ట సబ్‌డొమైన్‌ల ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడానికి 2013లో ఫేస్‌బుక్ ద్వారా పొందిన వర్చువల్ ప్రైవేట్ నెట్‌వర్క్ 'ఒనావో'ను ఉపయోగించాలని ఫేస్‌బుక్ ఇంజినీర్లు ప్రతిపాదించారు. ఒకనెల




తర్వాత వారు ఐఒఎస్, ఆండ్రాయిడ్ ప్లాట్‌ఫారమ్‌లలో ఇన్‌స్టాల్ చేయగల ప్రతిపాదన కిట్‌లను అందించారు. ఈ ప్రాజెక్ట్‌ను అమెజాన్, యూట్యూబ్ యూజర్ల డేటా కోసం విస్తరించారు. సీనియర్ ఎగ్జిక్యూటివ్‌ల బృందంతో పాటు దాదాపు 41 మంది న్యాయవాదులు ప్రాజెక్ట్ ఘోస్ట్‌బస్టర్స్‌లో పనిచేశారు. ఒనావోను ఉపయోగించడానికి ఫేస్‌బుక్ టీనేజర్‌లకు రహస్యంగా డబ్బు చెల్లిస్తోందని దర్యాప్తులో వెల్లడైన తర్వాత ఫేస్‌బుక్ 2019లో ఒనావోను మూసివేసింది.

### లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ లాభాల్లో ముగిసాయి. ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ గోల్డ్‌మాన్ శాక్స్ రిలయన్స్ ఇండస్ట్రీస్ కంపెనీ షేర్లకు బై రేటింగ్ ఇస్తూ టార్గెట్ ధరను 54శాతం పెంచడం తో స్టాక్ పరుగులు తీసింది. చివరికి సెన్సెక్స్ 526 పాయింట్లు పెరిగి 72,996.31 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 119 పాయింట్లు పెరిగి 143.25 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచి మాత్రం 30 పాయింట్ల మేర లాభపడింది. ఈ క్రమంలో రియాల్టీ, ఆటో, కేపిటల్ గూడ్స్ రంగాల షేర్లలో కొనసాగిన కొనుగోళ్ల జోరు మార్కెట్లను లాభాల బాట పట్టించింది. ఎన్‌ఎస్‌ఇలో రిలయన్స్ ఇండస్ట్రీస్, మారుతి సుజుకి, బజాజ్ ఆటో, బజాజ్ ఫైనాన్స్, టైటాన్, అదానీ పోర్ట్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంకు, భారతీ




ఎయిర్‌టెల్, ఎల్అండ్‌టి, సన్‌ఫార్మా, ఏసియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎన్‌టిపిసి, ఐటిసి, టాటా స్టీల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇదే క్రమంలో యుపిఎల్, హీరోమోటార్స్, విప్రో, అపోలో హాస్పిటల్స్, డాక్టర్ రెడ్డీస్, టాటా కన్స్యూమర్, గ్రాసిమ్ ఇండియా, ఎల్‌టిఐఎమ్, కోల్ ఇండియా, హెచ్‌సిఎల్ టెక్నాల జీస్, బ్రిటానియా, దివీస్ ల్యాబ్, టాటా మోటార్స్, నెస్లే ఇండియా, టిసిఎస్, బజాజ్ ఫిన్ సర్వ్, బిపిసిఎల్, ఎస్‌బిఐ, ఇన్ఫోసిస్, జెఎస్ డబ్ల్యూ స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

### కోర్టుకు భారత్ ఫోర్జ్ చైర్మన్ కుటుంబం


**పుణె, మార్చి 27:** భారత్ ఫోర్జ్ చైర్మన్ బాబా కళ్యాణి కుటుంబానికి చెందిన ఆస్తి వివాదం కోర్టుకు చేరింది. కుటుంబ ఆస్తి వివాదంలో నీలకంఠ కళ్యాణి మనవడు సమీర్ హిరేమత్, పల్లవి స్వాది తమ మామ బాబా కళ్యాణిపై పుణె సివిల్ కోర్టును ఆశ్రయించారు. భారత్ ఫోర్జ్, కళ్యాణి స్టీల్‌లో వాటాలతో సహా కుటుంబ ఆస్తుల్లో తొమ్మిదో వాటాను కోరారు. దేశంలోని అత్యంతసంపన్నుల జాబితాలో బాబా కళ్యాణి కూడా ఉన్నారు. ఫోర్బ్స్ ప్రకారం నికర విలువ 4 బిలియన్ డాలర్లు. సమీర్ హిరేమత్, పల్లవి స్వాది వారి తల్లి సుంగధ హిరేమత్, సోదరుడు గౌరీ శంకర్ కళ్యాణి, వారి కుమా రుడు శీతల్ కళ్యాణి, విరాజ్ కళ్యాణి, బాబా కళ్యాణి కుమారుడు అమిత్ కళ్యాణితో సహా మరో ఐదుగురు కుటుంబ సభ్యులపై కూడా కేసు పెట్టారు. ఈ కుటుంబానికి మహారాష్ట్ర లోని పుణె, మహాబలేశ్వర్ సహా ఇతర ప్రాంతాల్లో భూమి ఉంది. ప్రస్తుతం కళ్యాణి గ్రూప్ కంపెనీల మార్కెట్ విలువ దాదాపు రూ.62,834 కోట్లుగా ఉంది. 2023 ఫిబ్రవరిలో నీలకంఠ కళ్యాణి భార్య మరణిం చిన తర్వాత బాబా ఎప్పటికప్పుడు వివిధ వీలునామాలు, కథనాలను అమలు చేసేందుకు నికారించారని సమీర్(50), పల్లవి(48) తమ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కళ్యాణి కుటుంబానికి చెందిన ఆస్తులన్నీ బాబాయ్ కళ్యాణి స్వాధీనం చేసుకుంటారని, తమ వాటాలు కూడా తీసేస్తారేమోనని భయంగా ఉందన్నారు. కేసు వివరాలను పరిశీలిస్తే, దరఖాస్తుదారుల తాత అన్నప్ప కళ్యాణి రైతుతో పాటు వ్యాపారవేత్త. అన్నప్ప భారీ ఆస్తిని కలిగి ఉన్నారు. అది తర్వాత అతని ఏకైక కుమారుడు నీలకంఠకు వారసత్వంగా వచ్చింది. ఫిబ్రవరి 1954లో నీలకంఠుడు హిందూ అవిభక్త కుటుంబ (హెచ్‌యుఎఫ్) చట్టం కింద మొత్తం ఆస్తిని తీసుకువచ్చాడు. 2011లో అతడి ఆరోగ్యం



క్షీణించడం ప్రారంభించినప్పుడు, అతని పెద్ద కుమారుడు బాబా కళ్యాణి హెచ్‌యుఎఫ్ వ్యవహారాలను చేపట్టారు. నీలకంఠ 2013లో మరణించారు. నీలకంఠ మరణానంతరం బాబా బృందాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లారు.

### జిఎం ఫౌండర్ డైరెక్టర్ కన్నుమూత..

**వాషింగ్టన్, మార్చి 27:** ప్రపంచ స్థాయిలో భారత్ ఖ్యాతిని అందనంత ఎత్తుకు తీసుకెళ్లిన వారు ఎందరో ఉన్నారు. అటువంటి ఓ మేరు పర్వతం ఒకటి నేలవాలింది. 76యేళ్ల వయస్సులో ఆయన తనువు చాలించారు. భారతీయ సంతతికి చెందిన ప్రముఖ గణిత శాస్త్రజ్ఞులు, అమెరికన్ ఆటో దిగ్గజం జనరల్ మోటార్స్ వ్యవస్థాపకులు అయిన టిఎస్ సుబ్రమణ్యం మంగళవారం కన్నుమూశారు. కంపెనీ డైరెక్టరగా కొంతకాలం పాటు సేవలందించారు. 1979లో అమెరికాకు వలస వెళ్లి, ఇండియాతో పాటు అమెరికాలోనూ విద్యా




రంగాలలో ప్రసిద్ధి చెందారు. గణిత ప్రపంచం కోసం ఆయన అందించిన సేవలు ఎనలేనివి. మాథమేటికల్ మోడల్స్, సిద్ధాంతాల గొప్ప వారసత్వాన్ని తర్వాతి తరానికి అందించారు. తమ కార్ల కోసం గణిత నమూనాలను రూపొందించడానికి జనరల్ మోటార్స్ ఆయన్ను నియమించుకుంది. తర్వాత అదే కంపెనీ కోసం రూట్ వన్ అనే సంస్థను స్థాపించారు. ఇది అన్ని జిఎం కార్లు, జిపిఎస్ సిస్టమ్‌లకు ఆటోఫైనాన్సింగ్‌ను నిర్వహిస్తుంది. మిచిగాన్‌లోని ట్రాయ్‌లో జనరల్ మోటార్స్ సైట్‌కి సుబ్రమణ్యమే సర్వర్ ఆర్కిటెక్ట్. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ కూడా ఓ పర్యటనలో ఆయన్ను వ్యక్తి గతంగా కలుసుకుని వినూత్నంగా ఆలోచనలతో, దేశం గర్వించదగ్గ పనులు చేయాలని ప్రోత్సహించారు. కాగా ఆయన భార్య మేరీల్యాండ్ రాష్ట్రంలో బైడెన్ అడ్మినిస్ట్రేషన్ పని చేస్తున్నారు. ఓ కుమార్తె, అల్లుడు ఉన్నారు. సోదరుడు టిఎన్ అశోక్ ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా మాజీ ఎడిటర్‌లో సేవలందిస్తున్నారు.

# గోపీచంద్ క్రేజీ ప్రాజెక్టు విశేషాలు

మాచో స్టార్ గోపీచంద్, దర్శకుడు శ్రీను వైట్ల హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ గోపీచంద్ 32. ప్రముఖ డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్ వేణు దోనేపూడి తొలి ప్రొడక్షన్ వెంచర్... చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్‌పై అత్యున్నత స్థాయి ప్రొడక్షన్ , సాంకేతిక ప్రమాణాలతో భారీస్థాయిలో ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు., టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈసినిమా కోసం చిత్రాలయం స్టూడియోస్‌తో కలిసి పనిచేస్తుంది.. టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రానికి



నిర్మాణ భాగస్వామిగా చేరారు.. ఈసినిమా కొత్త షూటింగ్ షెడ్యూల్ ప్రారంభమైంది... ఈ షెడ్యూల్‌లో ప్రధాన తారాగణంతో కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. దీంతో టాకీ పార్ట్ మొత్తం పూర్తవుతుంది.. నిర్మాత వేణు దోనేపూడి మాట్లాడారు.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ లాంటి పెద్ద బ్యానర్‌తో కలిసి పనిచేయటం ఆనందంగా ఉందన్నారు.. విశ్వప్రసాద్ గారికి ధన్యవాదాలు అన్నారు.. సినిమా చలా అద్భుతంగా వస్తోంది... 27 నుంచికొత్త షెడ్యూల్ ప్రారంభమైందని తెలిపారు.. శ్రీను వైట్ల మార్క్ ఎంటర్‌టైనర్‌తోపాటు ఈసినిమాకు ఒకయూనిక్ పాయింట్ ఉందన్నారు.. ఈసినిమాతో శ్రీను వైట్ల స్ట్రాంగ్ కమ్ బ్యాక్ ఇస్తున్నారు. గోపీచంద్ , శ్రీను వైట్ల కాంబోలో సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోందని అన్నారు.. ఈసినిమాలో గోపీచంద్‌ను కొత్త అవతార్‌లో శ్రీను వైట్ల ప్రెజెంట్ చేస్తున్నారు.. చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు. ఈసినిమా హీరోయిన్, ఇతర వివరాలను త్వరలో ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు.

# 'ఇన్‌స్పెక్టర్ రిషి' స్పెషల్ వెబ్‌సిరీస్ అవుతుంది...


నవీన్ చంద్ర లీడ్‌రోల్‌లో నటిస్తున్న ఇంట్రెస్టింగ్ వెబ్‌సిరీస్ ఇన్‌స్పెక్టర్ రిషి... సునైన, కన్నా రవి, శ్రీకృష్ణ యాదవ్ ,మాలినీ జీవరత్నం..కుమార్ వేల్ నటిస్తున్నారు. హారర్ క్రైమ్ కథతో ఈ వెబ్‌సిరీస్‌ను రూపొందిస్తున్నారు దర్శకుడు నందిని జెఎస్... మేక్ బిలీవ్ ప్రొడక్షన్స్‌పై సుఖ్‌దేవ్ లాహిరి నిర్మించారు.. అమెజాన్ ఒరిజినల్‌గా ఇన్‌స్పెక్టర్ రిషి ఈనెల 29 నుంచి తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీలో స్ట్రీమింగ్ కానుంది.. బుధవారం హైదరాబాద్‌లో వెబ్‌సిరీస్ టీం మీడియాతోమాట్లాడింది. నటుడు శ్రీకృష్ణయాదవ్ మాట్లాడుతూ, ఈ వెబ్‌సిరీస్‌లోన తాను తస్య



అనే ఫారెస్ట్ రేంజర్ క్యారెక్టర్ చేశానని తెలిపారు. తప్పకుండా అందరికీ నచ్చేలా ఉంటుందన్నారు. నటుడు కన్నా రవి మాట్లాడుతూ, ఈసిరీస్‌లో తాను అయ్యనార్ అనే ఇన్‌స్పెక్టర్ రోల్‌లో నటించినట్టు తెలిపారు. డైరెక్టర్ నందిని జెఎస్ మాట్లాడుతూ, తెలుగు ప్రేక్షకులు భాషలకు అతీతంగా వైవిధ్యమైన కంటెంట్‌ను ఆదరిస్తారని తెలిపారు.. బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్ వంటి చిత్రాల తర్వాత తెలుగు సినిమా వరల్డ్ సినిమా అయ్యిందన్నారు.. మొత్తం అయిదు భాషల్లో రిలీజ్ చేస్తున్నామని తెలిపారు.. నవీన్ చంద్ర , సునైన తెలుగులో చాలా పాపులర్ అని, నవీన్‌చంద్ర టైటిల్ రోల్ చేస్తున్నారని తెలిపారు.. తెలుగులో మంచి రీచింగ్ ఉంటుందని ఆశిస్తున్నామని పేర్కొన్నారు... కార్యక్రమంలో హీరోయిన్ సునైన మాట్లాడుతూ,పాండమిక్ తరుణంలోన రాజ రాజ చోర సినిమా చేస్తున్నపుడు ఈ వెబ్‌సిరీస్ స్క్రిప్టు విన్నానని, ఈసిరీస్ తప్పకుండా చేయాలని ఫిక్స్ అయినట్టు తెలిపారు. హీరో నవీన్ చంద్రమాట్లాడుతూ, ఇంతపెద్ద ప్రాజెక్టును మా డైరెక్టర్ నందినిగారిపై నమ్మకంతో ఇచ్చిన ప్రొడక్షన్ హౌస్ మేక్ బిలీవ్‌కు థాంక్స్ అని తెలిపారు. మా సిరీస్ ట్రైలర్‌ను కాజల్ చూశారని, చాలా బాగుంది నేను షేర్ చేస్తా అని సోషల్‌మీడియా ద్వారా షేర్ చేశారని గుర్తుచేశారు.. ఈనెల 29న ఇన్‌స్పెక్టర్ రిషి వెబ్‌సిరీస్ ప్రైమ్ వీడియోలో చూస్తారని కోరుకుంటున్నానని తెలిపారు.

# యూత్‌ఫుల్ కల్ట్ క్లాసిక్ హ్యాపీడేస్.. రీరిలీజ్ విశేషాలు

జాతీయ అవార్డు విన్నింగ్ డైరెక్టర్... శేఖర్ కమ్ముల దర్శకత్వంలో 2007లో విడుదలైన హ్యాపీ డేస్. యూత్‌ఫుల్ కల్ట్ క్లాసిక్‌గా ప్రేక్షకులను అందించింది.. ప్రేక్షకులు., విమర్శకుల ప్రశంసలతో పాటు అద్భుతమైన కలెక్షన్స్‌తో బాక్సాఫీసు వద్ద సంచలన విజయం సాధించింది.. యూత్‌ఫుల్ చిత్రాల్లో ట్రెండ్ సెట్టర్‌గా నిలిచిన హ్యాపీడేస్... మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..



సమ్మర్ స్పెషల్‌గా ఏప్రిల్ 12న ఈచిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారు. గ్లోబల్ సినిమాస్ ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో చాలా గ్రాండ్‌గా రీరిలీజ్ చేస్తున్నారు.. వరుణ్ సందేశ్, తమన్నా భాటియా, నిఖిల్ సిద్ధార్థ్ లాంటి న్యూ కమ్మర్స్‌తో దర్శకుడు శేఖర్ కమ్ముల వెండితెరపై మ్యాజిక్ చేశారు.. శేఖర్ కమ్ముల తన అమిగోస్ క్రియేషన్స్ ప్రై.లి. బ్యానర్‌పై చిత్రాన్ని చాలా రిచ్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మించారు.. యూత్‌ఫుల్ కల్ట్ క్లాసిక్‌గా అలరించిన ఈ చిత్రం మరోసారి థియేటర్లలోన మెస్మరైజింగ్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించనుంది.




# 'కలియుగం పట్టణంలో' పెద్ద విజయం సాధించాలి: హీరో సుమన్

నాని మూవీ వర్క్సన్స్, రామా క్రియేషన్స్ ఆధ్వర్యంలో విశ్వకార్తికేయ, అయూషి పటేల్ జంటగా నటించిన చిత్రం కలియుగం.. పట్టణంలో.. కొత్త కాన్సెప్ట్‌తో రాబోతున్న ఈమూవీకి కథ, డైలాగులు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం రమాకాంత్‌రెడ్డి వహించారు.. డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి, జి..మహేశ్వర్‌రెడ్డి , కాటం రమేష్ నిర్మించారు. ఈచిత్రం మార్చి 29న విడుదల కానుంది.. ఈ క్రమంలో తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.. హీరో సుమన్, నిర్మాత ఏఎం రత్నం వంటివారు హాజరయ్యారు.. నిర్మాత డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ, నేను



విద్యావేత్తగా, ఇంజనీరింగ్ కాలేజీనలు స్థాపించానని తెలిపారు.. పిల్లల్లో ఉన్న ప్యాషన్‌కు ఓ ఫ్లాట్‌ఫామ్ కల్పించాలనే ఉద్దేశ్యంతోనే నాని మూవీ వర్క్స్‌ను స్థాపించానని తెలిపారు. నేను ఉన్న, పెరిగిన ఊరుని తెరపై చూపించాలనే కోరిక ఉండేదని తెలిపారు.. రమాకాంత్‌రెడ్డి చెప్పిన కథ నాకు చాలా నచ్చిందని అనాననరు. అయితే బడ్జెట్ మాత్రం ఎక్కువ అవుతుందని డైరెక్టర్ గారు చెప్పారన్నారు.. అయినా పర్లేదని ముందుకు వచ్చామని అనాననరు. సినిమాలు వద్దు అన్నవాళ్లు కూడా మా టీజర్, ట్రైలర్ చూసి ఆశ్యర్యపోయారని అన్నారు. ఈమూవీ తర్వాత రమాకాంత్‌రెడ్డికి, అలాంటి కొత్తవాళ్లకి చాలా మంది నిర్మాతలు అవకాశం ఇస్తారని తెలిపారు.. విశ్వకార్తికేయ ఎపుడూ సినిమా గురించి ఆలోచిస్తుంటాడని, ఆయుషి పటేల్‌కు ఇది మొదటి సినిమా అని అన్నారు. చూడానే ఈ పాత్రకు సెట్ అవుతుందని చెప్పానని, కలియుగం పట్టణంలో ..సినిమా టీంకు ఆల్‌ది బెస్ట్ అని అన్నారు. కార్యక్రమంలో మహేశ్వర్‌రెడ్డి, కాటం రమేష్, నిర్మాత ఏఎం రత్నం, సుమన్, దర్శకుడు రవికాంత్‌రెడ్డి, విశ్వ కార్తికేయ, ఆయూషి పటేల్, సంగీత దరర్శకుడు అజయ్ అరసాధ, రైటర్, డైరెక్టర్ రాజా, ఆదిత్య మ్యూజిక్ మాధవ్, ప్రముఖ దర్శకుడు నీలకంఠ తదితరులు మాట్లాడారు.


# అందాల సొగసు



వరుణ్ తేజ్‌తో కలిసి లోఫర్ మూవీలో నటించిన అందాల భామ దిశా పటానీ... ఈ భామ తెలుగులో మొదటి సినిమాతో తనేంటే నిరూపించుకుంది.. బాలీవుడ్‌లోనూ ఈ భామ ప్రయత్నాలు చేసి విజయం అందుకుంది. అంతేకాదు ఇపుడు బాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా పేరొందింది.. వరుస సినిమాల్లో నటిస్తోంది.. అంతేకాకుండా తెలుగులో కూడా ఈ భామ ప్రభాస్‌కు జోడీగా కల్కి సినిమాలో నటించింది... సౌత్‌లో చాలా కాలం తర్వాత నటిస్తున్న ఈ అందాల భామ ముందు మరిన్ని దక్షిణాది భాషాచిత్రాల్లో నటించేందుకు ఒకే చెప్పినట్టు తెలిసింది. ఒకవైపు సినిమాల్లో ఎంత బిజీగా ఉన్నా.. సోషల్‌మీడియాలో అందాల ఆరబోత ఫొటోలు షేర్ చేస్తూనే ఉంటుందనే సంగతి తెలిసిందే.. తాజాగా మరోసారి తెల్లటి డ్రెస్‌లో అందాల పాలరాతి శిల్పం మాదిరిగా కెమెరాకు ఫోజులిచ్చింది. ఈ ఫొటోలు ఇపుడు అంతర్జాలంలో వైరల్ అయ్యాయి..

# గేమ్ ఛేంజర్.. సాంగ్ రిలీజ్

'జరగండి.. జరగండి.. జాబిలమ్మ తాకట్టును కొచ్చేనంది.. జరగండి.. జరగండి.. పారడైసు పాపడేసు కొచ్చేయండి.. అంటూ మనసుకు నచ్చిన హీరోయిన్ కియారా అద్వానీని చూసి హీరో రామ్‌చరణ్ , పాట పాడితే.. వినటానికి మనసుకి ఉత్సాహకరంగా ఉంటుందన్నారు.. మరి దాన్ని వెండి తెరపై శంకర్ లాంటి స్టార్ డైరెరక్టర్ తెరకెక్కిస్తే చూడటానికి రెండు కళ్లు చాలవనేంత గొప్పగా ఉంటుందనటంలో సందేహం లేదు.. రామ్ చరణ్, కియారా ఆటా పాట తమన్ సంగీతం ఆకట్టుకోనున్నాయి.. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా స్టార్‌డైరెక్టర్ శంకర్ దర్శత్వంలో రూపొందుతున్న భారీ చిత్రం గేమ్ ఛేంజర్.. శ్రీమతి అనిత సమర్పిస్తున్నారు.. శ్రీ వెంకటేశ్వర



క్రియేషన్స్ బ్యానర్‌పై జీ స్టూడియాఎస్ అసోసియేషన్‌లో ఈసినిమాను దిల్ రాజు, శిరీష్ లాంటి బడ్జెట్‌తో అన్ కాంప్రమైజ్డ్‌గా నిర్మిస్తున్నారు. మార్చి 27న రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా, గేమ్ ఛేంజర్ సినిమా నుంచి జరగండి.. అనే లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు.. 150కి పైగా థియేటర్లల ప్రదర్శించటం విశేషమన్నారు.. మార్చి 27న రామ్‌చరణ్ పుట్టిన రోజు సందరర్భంగా ఈసినిమాను విడుదల చేస్తున్నారు. ఆర్‌ఆర్‌ఆర్ వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత రామ్‌చరణ్ హీరోగా వస్తున్న ఈచిత్రంలో హీరో శ్రీకాంత్‌న, ఎస్‌జె సూర్య, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ విలువలను తెలియజేసేలా 'ఫ్యామిలీ స్టార్' గుర్తుచేస్తుంది:

**ఇండియన్ టాప్ సినిమాటోగ్రాఫర్స్‌లో ఒకరిగా గుర్తింపు పొందారు కేయూ మోహనన్.. డాన్, తలాష్,, అందధూన్ వంటి బాలీవుడ్ సూపర్‌హిట్స్‌తోపాటు తెలుగులో మహేష్ బాబు 'మహర్షి' సినిమాకు సినిమాటోగ్రాఫర్‌గా పనిచేశారు.. కేయూ మోహనన్ తెలుగులో వర్క్ చేసిన తాజా మూవీ హీరో విజయ్ దేవరకొండ ఫ్యామిలీ స్టార్.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ నిర్మించిన ఈచిత్రానికి పరశురామ్ పెట్ల దర్శకత్వం వహించారు.. ఈసినిమాకు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించింది.ఫ్యామిలీ స్టార్ ఏప్రిల్ 5న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో సినిమా అనుభవాలను సినిమాటోగ్రాఫర్ కేయూ మోహనన్ పంచుకున్నారు..**

సినిమాటోగ్రఫీ నుంచి నేను ఫిలిం స్కూల్‌లో నేర్చుకున్నాను.,. కెమెరా విషయంలో నాదంతా ఫార్మల్ అభ్యాసమే.. వరల్డ్ సినిమా చూడటం ద్వారా మరికొన్ని విషయాలు తెలుసుకున్నాను. ఎన్నో ఏళ్లుగా తెలుగు సినిమాలుచూస్తున్నాను.. అప్పట్లో కృష్ణగారి సినిమాలు ,పౌరాణిక చిత్రాలు చూసేవాడిని.. మనవన్నీ బేసిక్‌గా కమర్షియల్.. సినిమాటోగ్రఫీ విషయంలోనూ న్యాచురాలిటీకి కొంత ఎక్కువగానే విజువల్స్ ఉండాలని కోరుకుంటాం.. సినిమాటోగ్రఫీ ఒక స్కిల్ కాబట్టి అందులోని ఒక ఈస్తటిక్ సెన్స్ ఉంటుంది.. విజవల్ సెన్స్ ఉంటుంది.. ఆది ప్రాజెక్టు ను బట్టి సినిమాను బట్టి అప్లై చేస్తూ ఉం టాం... సినిమాలకు కొత్త ఎక్విప్‌మెంట్ వాడటం అనేది అవసరం ఉంటేనే చేస్తాను..ఈ కొత్త లెన్స్ వాడాను.. ఈ కొత్త కెమెరా తెచ్చాం అని చెప్పుకు నేందుకు ఎపుడూ ప్రయత్నించను. ఫ్యామిలీ స్టార్ అనే సినిమా ఒక బ్యూటిఫుల్ మూవీ.. ఒక మిడిల్ క్లాస్ మ్యాన్ కథ... అతను ఫ్యామిలీ కోసం ఏం చేశాడు? అనేది గుడ్ మెసేజ్‌తో ఉంటుంది.. కాలనీ సెట్‌లో షూటింగ్ చేశాం.. కథ, క్యారెక్టర్లు ఎంత నాచురల్‌గా ఉన్నాయో దాన్నే రిఫ్లెక్ట్ చేసేలా విజువల్స్ తెరకెక్కించాను.. డ్రోన్ షాట్స్ ఉండవు..అవసరం లేని విజువల్ షాట్స్ ఏవీ ఇందులో తీయలేదు.. లైటింగ్ కూడాసహజంగానే ఉంటుంది. కానీ సినిమా చూస్తున్న పుడు విజువల్స్ ఎంత అందంగా ఉండాలో అంతే బ్యూటిఫుల్‌గా కన్పిస్తాయి... ఒక మిడిల్ క్లాస్ ఇల్లు తెరపై చూస్తుంటే... ఇది మన ఇంటిలా ఉంది.. అన్పిస్తుంది.. దర్శకుడు ఈసినిమా నేపథ్యాన్ని సింపుల్ సెటప్‌లో క్రియేట్ చేశారు.. విజయ్, మృణాల్ నాకు ఎంతో సపోర్ట్ చేశారు.. సినిమా అనేది ఒక టీం వర్క్..



కాబట్టి ఆర్టిస్టులు, ఇతర క్రూ అంతా ఒకరినొకారు సపోర్ట్ చేసుకుంటాం.. మనం నిర్లక్ష్యం చేస్తున్న ఫ్యామిలీ వాల్యూస్ గురించి చెప్పే సినిమా ఇది.. ఫ్యామిలీస్టార్ ఇండియా మొత్తం న్యూక్లియర్ ఫ్యామలీస్‌గా మారిపోతాయి. కుటుంబ సభ్యులంతా కలిసి ఉండటం అనేది జరగటం లేదు.. ఇలాంటి టైమ్‌లో మన ఓల్డ్ ఫ్యామిలీ వాల్యూస్ గురించి డిస్కస్ చేసే సినిమా ఇది.. ఇండియన్ ఫ్యామిలీ స్టోరీ అనుకోవచ్చు. దాంతోపాటు మంచి ప్రేమ కథ కూడాఉంటుంది.దర్శకుడు పరశురామ్ స్పష్టమైన ఆలోచనలతో ఈసినిమాను రూపొందించారు.. కొత్తగా ప్రయత్నించారు.. ఇందులో కమర్షియల్ ఎలిమెంట్స్ కూడా చూపించారు.. నా వర్కింగ్ స్టైల్‌తో పరశురామ్ హ్యాపీగా ఫీలయ్యారు.. ఈసినిమా పెద్ద సక్సెస్ అవుతుంది. ఎస్వీసీ సంస్థలోన గతంలో పనిచేశాను.. దిల్‌రాజుగారి ప్రొడక్షన్ మంచి ప్రొడక్షన్ హౌస్‌అని తెలుసు.. ఈ సంస్థలో పనిచేయటం హ్యాపీగా ఉంది.. విజయ్ దేవరకొండ నాచురల్ యాక్టర్... ఆయన నటనలో పెద్ద డ్రామా ఉండదు. నాకు విజయ్ నటన అంటే అంత ఇష్టం... నా కూతురు మాళవిక మోహనన్ తనకు తాను గుర్తింపు తెచ్చుకుంది.. ఆమెపేరు నేను ఏ సినిమాకూ రికమెండ్ చేయలేదు.. అలా చేయటం కరెక్ట్ కాదని భావిస్తా... నటిగా ఆమె తన టాలెంట్ ప్రూవ్ చేసుకోవాలి.. విక్రమ్‌తో షా రంజిత్ రూపొందింఇచన తంగలాన్ మూవీ మాళవికకు మంచి పేరు తీసుకొస్తుంది.. ది గోట్ లైఫ్ (ఆడు జీవితం) సినిమాకు నేను పనిచేశాను.. అయితే ఆసినిమా షూటింగ్ ఎక్కువకాలం సాగటం వల్ల ఆ ప్రాజెక్టు నుంచి బయటకు వచ్చాను.

# సవాళ్లు ఎన్నైనా ముందుకే పయనం



వన్నెహ్సాంగీ,

**విజయానికి తొలి మెట్టు కల కనడం, కల కనడం ఎంత తేలికో ఆ కలను నిజం చేసుకోవడం అంత కష్టం. అయితే లక్ష్య సాధన వైపు బలంగా అడుగులు వేసే వారికి కలను నెరవేర్చుకోవడం కష్టం కాదని ఈ ఇద్దరు నిరూపించారు. మిజోరం నేపథ్యంగా చరిత్ర సృష్టించి వార్తల్లో వ్యక్తులుగా నిలిచారు వన్నెహ్సాంగీ, మనీషా పధి..**

మిజోరం శాసనసభ ఎన్నికల్లో జోరం పీపుల్స్ మూమెంట్ ఘనవిజయం సాధించడమనేది రాత్రికి రాత్రే జరిగిన అద్భుతం కాదు. అదృష్టం కాదు. మిజోనేషనల్ ఫ్రంట్ (ఎంఎన్ఎఫ్), కాంగ్రెస్‌లను దాటుకొని అధికారంలోకి రావడం అంత తేలిక కాదు. అయితే 'జోరం పీపుల్స్ మూమెంట్' ఎప్పుడూ ధైర్యాన్ని కోల్పోలేదు. మనకంటూ ఒక రోజు తప్పకుండా వస్తుంది. అని గట్టిగా అనుకుంది. సరిగ్గా ఇదే స్ఫూర్తి వన్నెహ్సాంగిలో కనిపిస్తుంది. చలాకీగా, నవ్వుతూ, నవ్విస్తూ కనిపించే వన్నెహ్సాంగి రాజకీయ, సామాజిక సంబంధిత విషయాలను మాట్లాడుతున్నప్పుడు మాత్రం ఈ అమ్మాయి ఆ అమ్మాయి ఒకరేనా అన్నట్లుగా ఉంటుంది. బలమైన రాజకీయ అభిప్రాయలు ఉన్నవారికి సైద్ధాంతిక పునాది కూడా ముఖ్యం. కాలేజీ రోజుల నుంచే రాజకీయ దిగ్గజాలతో మాట్లాడడం, ఎన్నో పుస్తకాలు చదవడం ద్వారా ఎన్నో విషయాలపై సాధికారత సాధించగలిగింది వన్నెహ్సాంగి. హైస్కూల్ రోజుల నుంచి మొదలు మేఘాలయా రాజధాని షిల్లాంగ్ లోని నార్త్ ఈస్ట్ హిల్ యూనివర్సిటీలో మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ డిగ్రీ చేసిన సమయం వరకు వన్నెహ్సాంగి ఎప్పుడూ విన్న మాట, బాధ పెట్టినమాట.. రాజకీయాలు మహిళలకు తగనివి. రాజకీయాల్లోకి వచ్చినా రాణించలేరు. ఈ భావన తప్పు అని నిరూపించడానికి క్రియాశీల రాజకీయాల్లోకి రావాలనే కోరిక ఆమె మనసులో బలంగా పడింది. రేడియో జాకీగా, టివి ప్రెజెంటర్‌గా పని చేసిన వన్నెహ్సాంగి ఆ తరువాత రాజకీయాల్లోకి అడుగు పెట్టింది.

రాజకీయాలు అంటే టివి మైక్ ముందు మాట్లాడినంత తేలిక కాదు అని ముఖం మీదే అన్నారు చాలామంది. వారి మాటలతో డీలా పడలేదు వన్నెహ్సాంగి, తమ మీద తమకు నమ్మకం ఉన్న వారి దగ్గర ఢీ అంటే ఢీ అనే ధైర్యం ఉంటుంది. ఆ ధైర్యంతోనే తొలిసారిగా మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేసి కార్పోరేటర్‌గా గెలిచింది. విశాల రాజకీయ ప్రపంచంలో కార్పొరేటర్‌గా గెలవడం చిన్న విజయమే కావచ్చుగానీ ఆ విజయం తనకు అపారమైన ధైర్యం ఇచ్చి - యస్.నేను సాధించగలను అని ముందుకు నడిపించింది. మిజోరంలోని బజ్వాల్ సౌత్-3 నియోజక వర్గం నుంచి 1,414 ఓట్ల మెజార్టీతో గెలిచిన బారల్ వన్నెహ్సాంగి సంకల్పబలం ఉండాలే గానీ మన కలల సాధనకు జెండర్ అనేది ఎప్పుడూ అవరోధం కాదు అంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌తో ఎంతోమందికి చేరువ అయింది మన్నెహ్సాంగి, ఇన్‌స్టాగ్రామ్ అనేది ఆమె ఇంటి పేరుగా మారింది ఇన్‌స్టాలో ఆమెకు మూడు లక్షల వరకు ఫాలోవర్‌లు ఉన్నారు.

**ఎడిసి మనీషా ..**



మనీషా పధి..

చిన్నప్పుడు తండ్రి యూనిఫాంను పోలిన డ్రెస్ ధరించి ఎయిర్ ఫోర్స్ ఆఫీసర్‌గా తెగ హడావిడి చేసింది మనీషా. అద్దంలో తనను తాను చూసుకుంటూ మురిసి పోయింది. తండ్రి నడకను అనుకరించింది. ఆ రోజు తమ ముద్దుల బిడ్డను చూస్తూ తెగ నవ్వుకున్న మనీషా తల్లిదండ్రులు, ఇప్పుడు కుమార్తె ఉన్నతిని చూసి గర్విస్తున్నారు. స్క్వాడ్రన్ లీడర్ మనీషా సాధి మిజోరం గవర్నర్ సహాయకురాలి (ఎడిసి)గా నియామకం అయింది. మన దేశంలో గవర్నర్‌కు ఎయిడ్-డి-క్యాంప్ (ఎడిసి)గా నియామకం అయిన ఫస్ ఉమన్ ఇండియన్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ఆఫీసర్‌గా చరిత్ర సృష్టించింది..

మనీషా పది స్వస్థలం ఒడిషా రాష్ట్రంలోని బెర్హంపూర్, తల్లి గృహిణి, తండ్రి మనోరంజన్ పధి ఎయిర్ ఫోర్స్ ఆఫీసర్‌గా పనిచేసి రిటైర్ అయ్యాడు. చిన్నప్పటి నుంచే చదువులో ముందుండేది మనీషా. చదువుకు తగ్గ ధైర్యం ఉండేది. తండ్రిలాగే 'ఎయిర్‌ఫోర్స్ ఆఫీసర్' కావాలని చిన్నప్పటి నుంచే కలలు కననది. చిన్నప్పుడు తండ్రి యూనిఫామ్‌ను పోలిన డ్రెస్‌ను ధరించి సందడి చేసేది. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అకాడమీలో గ్రాడ్యుయేషన్ చేసిన మనీషా ఆ తరువాత ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో చేరింది. గతంలో ఎయిర్ ఫోర్స్ స్టేషన్-బీదర్, ఎయిర్ ఫోర్స్ స్టేషన్-పుణె చివరగా భటిండాలోని ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో పనిచేస్తుంది. ఎడిసిగా మనీషా పధి నియామకం ఒక మైలురాయి మాత్రమే కాదు. లింగ వివక్షతను కాలదన్ని వివిధ రంగాల్లో అద్భుత విజయాలు సాధిస్తున్న మహిళా శక్తికి నిదర్శనం. ఈ అద్భుత విజయాన్ని సెలబ్రేట్ చేసుకుందాం. అన్ని రంగాల్లో మహిళా సాధికారతను కొనసాగిద్దాం అని వ్యాఖ్యానించారు మిజోరం గవర్నర్.


'ఎయిడ్-డి-క్యాంప్ అనేది సాయుధ దళాల్లో ఉన్నత స్థాయి అధికారిణి సహాయపడే అధికారి హోదాను సూచిస్తుంది. మన దేశంలో ఎయిడ్-డి-క్యాంప్ గౌరవప్రదమైన హోదా. ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్.. మొదలైన వాటిలో సర్వీస్ చీఫ్‌లకు సాధారణంగా ముగ్గురు ఎయిడ్-డి-క్యాంప్‌లు ఉంటాయి. రాష్ట్రపతి ఆర్మీ నుంచి ముగ్గురు, నేవీ, ఎయిర్ ఫోర్స్ నుంచి ఒక్కొక్కరు చొప్పున మొత్తం అయిదుగురు ఉంటారు. ఇక రాష్ట్ర గమర్నర్‌లకు ఇద్దరిని నియమిస్తారు.

**.. మా కూతురు మా శక్తి...**

మనిషా పధి తల్లిదండ్రులు ఒడిషాలోని భువనేశ్వర్‌లో నివాసం ఉంటున్నారు. తమ కుమార్తె మిజోరం గవర్నర్ ఎడిసిగా నియామకం కావడంపై ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 2015లో ఫస్ట్ పోస్టింగ్ నుంచి ఇప్పటి వరకు విధి నిర్వహణకు సంబంధించి ఎంతో అనుభవాన్ని సొంతం చేసుకుంది. ఆ అనుభవమే మనీషాను ఎడిసిగా నియామకం అయ్యేలా చేసింది. మనిషా తల్లిదండ్రులుగా ఈ నియామకం విషయంలో సంతోషిస్తున్నాం. గర్విస్తున్నాం అంటున్నాడు మనీషా తండ్రి మనోరంజన్ పధి.

చదువు విషయంలో, వృత్తి విషయంలో మనీషా మమ్మల్ని సంతోషానికి గురి చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అయితే ఇప్పుడు మాత్రం నా సంతోషాన్ని వ్యక్తీకరించడానికి మాటలు రావడం లేదు. మా అమ్మాయి చిన్నప్పటి నుంచి క్రమశిక్షణతో పెరిగింది అంటుంది మనీషా తల్లి. తన కలను నిజం చేసుకోవడానికి సొంత ఊరు దాటి బయటి ప్రపంచంలోకి అడుగు పెట్టినప్పుడు మాతో పాటు మనీషాకు ఎంతో మంది నిరుత్సాహపరిచే మాటలెన్నో చెప్పారు. మనీషా ఒక్క నిమిషం కూడా అధైర్యపడింది లేదు. అలాంటి మాటలను పట్టించుకోవద్దని మేము గట్టిగా చెప్పే వాళ్లం, అమ్మాయిల కెరీర్ డ్రీమ్స్‌కు తల్లిదండ్రులు అండగా నిలబడితే వారు అద్భుత విజయాలు సాధిస్తారు. తల్లిదండ్రులు గర్వపడేలా చేస్తారు అంటున్నాడు మనోరంజన్ పధి. మనీషా పధి తల్లి దండ్రులకు ఎన్నో ఫోన్ కాల్స్ వసేనతన్నాయి వాటి సారాంశం మీ అమ్మాయి బంగారం.

# మెరుపునిచ్చే సహజ స్క్రబ్



**పెళ్లిళ్ల సీజన్ కావడంతో.. కాబోయే వధువులు షాపింగ్‌లూ, స్నేహితులతో పార్టీలూ అంటూ తరచూ బయటే తిరగాల్సి వస్తుంది. దీంతో తీరా వివాహ సమయానికి ముఖం కళావిహీనంగా మారుతుంది. ఇలాంటప్పుడు చర్మం పునరుత్తేజం పొందడానికి ఈ సహజ స్క్రబ్‌లు మేలు చేస్తాయి.**

✦. ఎండ ప్రభావానికి చర్మం నిర్జీవంగా మారిందా? కప్పు అరటిపండు గుజ్జుకి చెంచా చక్కెర కలిపి ముఖానికి రాసి రుద్దండి. ఇలా పది నిమిషాలు చేసి శుభ్రం చేస్తే చాలు. ఇందులో ఉండే విటమిన్ ఎ,బి,ఇ పొటాషియం వంటి పోషకాలు చర్మంపై మృతకణాలను తొలగించి మృదువుగా మారుస్తుంది.

✦. రెండు చెంచాల కాఫీ పొడిలో కాస్త తేనె కలిపి ఓ పదినిమిషాల పాటు ముఖాన్ని రుద్దండి. కాఫీ స్క్రబ్ ముఖంపై ఉన్న దుమ్మై డ్రై మృతకణాలను సులువుగా తొలగిస్తుంది. చర్మాన్ని బిగుతుగా చేసి, ప్రకాశవంతంగా మారుస్తుంది.

✦. రెండు టేబుల్ స్పూన్ల ఓట్స్‌లో కాసిని పాలు, తేనె, గులాబీనీళ్ల కలిపి ముఖానికి రాయాలి. మునివేళ్లతో కనీసం పది నిమిషాలైనా రుద్దిచల్లటి నీటితో కడగాలి. ఇలా చేయడంవల్ల మొటిమలు, మచ్చలు తగ్గ చర్మం కాంతిమంతంగా మెరుస్తుంది.

✦. కప్పు కలబందలో రెండు చెంచాల చక్కెర, నిమ్మను కలిపి ముఖానికి స్క్రబ్ చేయాలి. ఇది కంటికింద నల్లటి వలయాలను దూరంచేసి, చర్మాన్ని తేమగా ఉంచుతాయి.

# గిన్నె మాడిందా..



**వంటచేసేటప్పుడు కొన్నిసార్లు పాత్రలు మాడిపోవడం సహజం. ఇవి ఓ పట్టాన వదలవు కూడా. ఈ చిట్కాలతో వాటిని మెరిసేలా చేసేయొచ్చిలా..**

❖ నిమ్మలోని ఆమ్లాలకు మరకల్ని తొలగించే గుణం ఉంది. నిమ్మచెక్కను ఉప్పులో అది.. నానబెట్టిన పాత్రలను రుద్దాలి. మూడు నిమిషాల తరవాత శుభ్రం చేస్తే మరకలు వదులుతాయి.

❖మాడిన గిన్నెను స్టౌవ్ మీద పెట్టి అందులో నీళ్లు, కొద్దిగా ఉప్పు వేసి అది కరిగే వరకూ మరిగించాలి. తరువాత స్క్రబ్బర్‌తో రుద్దితే మాడిన మరకలు కనిపించవు.

మరకలు సులభంగా వదిలిపోతాయి.

❖బేకింగ్ సోడాను నీటిలో కలిపి పేస్టులా చేసుకోవాలి. దాన్ని మాడిన గిన్నెలకు పట్టించి పది

అరటికాయ ముక్కలుగా కోసేటప్పుడు తోలుతీసిన అరటికాయలను మజ్జిక కలిపిన నీళ్లలోముంచండి. ఆ తర్వాత కోస్తే ముక్కలు నల్లబడవు.

చెలి చిట్కా

# డ్యాన్స్ నగల సింగారాలు





ఈ కాలపు అమ్మాయిల అభిరుచుల్ని ఆకళింపు చేసుకొని విభిన్న రకాలైన నగలు రూపొందిస్తున్నారు డిజైనర్లు. ఇలా ప్రత్యేకమైన థీమ్స్‌తో రూపొందించిన ఆయా నగలు కూడా అతివల మనసు దోచుకుంటున్నాయి. ఈ క్రమంలోనే డ్యాన్సింగ్ థీమ్‌తో రూపొందించిన ఆభరణాలూ మగువల్ని నలుగురిలో ప్రత్యేక ఆకర్షణగా కనిపించేలా చేస్తున్నాయి. బుట్టబొమ్మలా డ్యాన్స్ చేస్తున్నట్లుగా రూపొందించిన చెవిదిద్దులు, పెండెంట్స్, బ్రూచ్ పిన్స్, ఉంగరాలు, బ్రేస్‌లెట్ బ్యాంగిల్స్. వంటివెనోనన ఆకర్షణీయంగా తయారుచేస్తున్నారు డిజైనర్లు. వీటిలోనూ రోజ్‌గోల్డ్‌తో పూత పూసినవి, రంగురంగుల రాళ్ల/ముత్యాలు/నవరత్నాలు.. వంటివి పొదిగినవి, క్లాత్ జ్యుయలరీ తరహావి.ఇలా విభినన డిజైన్లలో రూపొందించిన ఈ నగలు అమ్మాయిల అందాన్ని రెట్టింపు చేస్తున్నాయి. అటు సంప్రదాయ దుస్తుల పైనే కాదు..ఇటు ట్రెండీ అవుట్‌ఫిట్స్ పైనా ఇట్టే నప్పుతోన్న ఈ నగల్ని ఇష్టపడని అమ్మాయి ఉండరంటే అతిశయోక్తి కాదు. అలాంటి కొనినన స్టైలిష్ డ్యాన్సింగ్ జ్యుయలరీ పీసెస్‌పై మీరూ ఓ లుక్కేసేయండి.

















# వెంటనే చికిత్స చేయించండి..



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు



ప్రశ్న : మా అమ్మాయి వింతగా ప్రవర్తిస్తోంది. ఎవరో తనను గూర్చి మాట్లాకుంటున్నారు అంటుంది. చుట్టూ ఎవరూ కనిపించకపోయినా వారి మాటలు వినిపిస్తున్నాయని చెపుతున్నది. ఎక్కడో దాక్కొని ఉన్నారు అని వాదిస్తుంది. అలాగే తనను ఎవరో రహస్యంగా ఫోటోలు, వీడియోలు తీయడానికి ప్రయత్నిస్తున్నారని భయపడుతున్నది. తన సెల్ ఫోన్‌లోనే మైక్రో కెమెరాలు అమర్చి ఉంటారని అపోహపడుతున్నది. తన సెల్ ఫోన్ కెమెరాకు స్టిక్కర్ అంటించింది. వంటగది, స్నానాల గదిలో కిటికీలు, వెంటిలేటర్లను మూసివేస్తుంది. స్నానం గదిలో లైట్లు ఆర్పేసి చీకటిలో స్నానం చేస్తుంది. ఇవన్నీ అర్థం లేని మాటలు అంటే నమ్మడం లేదు. తనకు వినిపిస్తున్నాయని అంటోంది. ఆమెను ఎలా మార్చాలో అర్థంకావడం లేదు. ఆమె వయస్సు 18 యేళ్లు, ఇంటర్ మీడియట్‌లో చాలాబాగా చదివి మంచి మార్కులు తెచ్చుకున్నది. ఐఐటిలో సీటు తెచ్చుకోవాలన్న లక్ష్యంతో చాల కష్టపడింది. అయితే అక్కడ సీటు రాకపోవడంతో పేరున్న ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్‌లో తన సామర్థ్యం నిరూపించుకుని ఎంటెక్ అయినా ఐఐటిలో చదవాలన్న పట్టుదలతో చదువుతున్నది. అయితే గత ఆరునెలల నుంచి ఈ సమస్యతో బాధపడుతున్నది. ఈ ఆరునెలల్లో ఆమె పదికిలోల బరువు తగ్గింది. దిగులుగా ఉంటోంది అందరితో కలవడానికి సంకోచిస్తోంది. ఈ పరిస్థితులలో ఆమెను మార్చడం ఎలాగో తెలపండి.

**- ఒక సోదరి, విశాఖ పట్నం**

జవాబు : అమ్మా మీ అమ్మాయి భ్రమలు, భ్రాంతులకు గురవుతున్నది ప్రధానంగా శ్రవణ భ్రాంతి సమస్యతో బాధపడుతున్నది ఇది ఒక మానసిక రుగ్మతగా గుర్తించాలి. అలాగే ఇతర మానసిక రుగ్మతల్లో ఒక లక్షణంగా భావించాలి. క్లినికల్ సైకాలజిస్టు లేదా సైకియాట్రిస్టు పూర్తి పరీక్షలు చేస్తే తప్ప ఖచ్చితమైన రుగ్మత ఏది అన్నది చెప్పడం కష్టం. అయితే అవగాహన కోసం ఈ రుగ్మతలను గూర్చి వివరించే ప్రయత్నం చేస్తాను. వాస్తవంగా లేనివి వినిపించడం అనిపించడం, కనిపించడం లాంటి సమస్యలను భ్రమలు, భ్రాంతులు అంటారు. కొందరిలో ఈ సమస్యలు మాత్రమే ఉంటాయి. ఇతర రుగ్మతలు ఉండక పోవచ్చు. మరి కొందరిలో స్కిజోఫ్రెనియా, బైపోలార్ డిజార్డర్ లాంటి సమస్యలు ఉండే అవకాశం ఉంది. కొందరిలో వినికిడి సమస్య వల్ల కూడా ఇలాంటి శబ్దాలు వినిపించవచ్చు. అమెరికలో ఐదు శాతం మందికి పైగా శ్రవణ భ్రాంతులతో బాధపడుతున్నట్టు అంచనా వేస్తున్నారు. భారతదేశంలో కూడ ఒక శాతం మంది ఉండవచ్చని భావిస్తున్నారు. అతి కొద్ది మంది డిప్రెషన్ బాధితుల్లో కూడ భ్రమలు, భ్రాంతులు తలెత్తే అవకాశం ఉంది. విపరీతంగా తాగే వారిలోను భ్రమలు, భ్రాతులు కలుగుతుంటాయి. సహజంగా దీర్ఘకాలిక నిద్రలేమి మానసిక ఒత్తిడి, డిప్రెషన్ లాంటి సమస్యలు భ్రాంతులకు మూలంగా ఉంటాయి. అలాగే హార్మోన్లు లోపం వల్ల సంభవించవచ్చు. బాగా వృద్ధులు అయిన వారిలోను భ్రవాలు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. కొన్ని రకాల మందులు వాడటం వల్ల సైడ్ ఎఫెక్ట్‌గా ఇవి సంభవించవచ్చు. అయితే మీ అమ్మాయి కేవలం శ్రవణ భ్రాంతులకు గురవుతున్నదని భావించవలసి ఉంది. ఆమె ఐఐటిలో సీటు సంపాదించాలన్న లక్ష్యంతో రాత్రి పగలు విరామం విశ్రాంతి లేకుండా చదివి ఉంటుంది. రాత్రుల్లో కూడ ఎక్కువ సమయం మేల్కొని చదివి ఉంటుంది. ఆఖరికి ఆమె అనుకున్న లక్ష్యం సాధించలేక పోయింది. నిద్రలేమి వల్ల ఒత్తిడి పెరిగి నాడీవ్యవస్థ దెబ్బతిన్నదని భావించాలి. చాలా రుగ్మతలకు నిద్రలేమి కారణం అవుతుంది.

వ్యధ

# 'రసబలీ' మిఠాయి



ఒడియా ప్రసిద్ధ పిండివంటల్లో 'రసబలీ' మిఠాయి ఒకటి. దీన్నెలా చేయాలంటే.. అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో రెండు కప్పుల పాటు పోసి, కాస్త కుంకుమ పువ్వు వేయాలి. సన్న సెగ మీద పాలు సగం అయ్యేవరకూ మరిగించాలి. అందులో అర కప్పు పంచదార వేసి.. అది కరిగాక, పావు చెంచా యాలకుల పొడి వేసి.. కలియ తిప్పి దించేయాలి. మరో పాత్రలో కప్పు పంచదార వేసి.. అది కరిగాక, పావు చెంచా యాలకుల పొడి వేసి.. కలియ తిప్పి దించేయాలి. మరోపాత్రలో కప్పు తురిమిన పనీర్. చెంచా చొప్పున ఉప్మా రవ్వ, గోధుమ పిండి వేసి బాగా కలిపితే.. మెత్తటి పిండిలా తయారవుతుంది. దాన్ని నిమ్మకాయంత భాగాలుగా చేసి, టిక్కీలుగా ఒత్తుకవోఆలి. సైజు, మందం అన్నీ సమానంగా ఉండేట్లు చేసి, కాగుతున్న నూనెలో బంగారు రంగు వచ్చేవరకూ వేయించాలి. వీటిని టిష్యూ పేపర్ మీదికి తీస్తే.. అదనంగా ఉన్న నూనె పీల్చేసుకుంటాయి. ఈ టిక్కీస్‌ను మరిగించిన పాలలో వేయాలి. అరగంట నానితే సరి. తియ్యటి రసబలీ మిఠాయి సిద్ధమైపోతుంది. సులువైన ఈ స్వీటు సూపర్ టేస్టీగా ఉంటుంది. తిని ఆనందించడమే తరువాయి.

# వైద్యులకే వైద్యుడు..

మానవులు చేయలేని పనిని మహనీయులు చేస్తారు. చేస్తామని చాటింపు వేయించుకోరు. అంతా దైవలీల అంటారు సాయివంటి సద్గురువు. సాయి భక్తులకు సాయి సన్నిధియే పెన్నిది. రవి కాంచనిచోట, కవి గాంచును కదా! అని అంటారు. ఈ యాంత్రిక యుగంలో డాక్టర్లు కూడా నయం చేయలేక చేతులు ఎత్తివేస్తారు. ఆ సమయంలో సాయి తన కరుణ కిరణాన్ని ప్రసరింపచేయవచ్చును.

ఒక డాక్టరుకు, అందునా పిల్లల ప్రత్యేక నిపుణుడైన అతనికి వివాహం అయింది. పిల్లవాడు జన్మించాడు. పుట్టిన రెండు నెలల నుండిరాత్రులందు ఏడ్చేవాడు. ఆ డాక్టరు కారణాన్ని తెలుసుకోలేకపోయాడు. తోటి డాక్టర్లు కూడా కారణాన్ని తెలుసుకోలేకపోవటమే కాదు, ఆ పసిబాలుని రోదనను (రాత్రులందు) ఆపలేకపోయారు. డాక్టరుగారికి, ఆయన భార్యకు రాత్రులందు నిద్ర కరువైంది. భద్రావతిలో ఉండే ఆయన సోదరుడు షిరిడీ వెళ్లి ఊదిని తాయిత్తులో వేసి పట్టుకు వచ్చాడు. ఆ పసిబిడ్డకు ఆ తాయత్తును కట్టారు. అంతే, ఆబిడ్డడు ఏడుపుమానాడు, రాత్రులందు సుఖంగా నిద్రించసాగాడు. ఇది ఊదీ మహిమ. షిరిడీలోనే మురళీధర్ భికా ఉండేవాడు. ఆయనకు రెండున్నర సంవత్సరములున్న బిడ్డ ఉన్నది. ఒకసారి ఆ బిడ్డ అనారోగ్యం పాలైంది. సాయినాథుని ఆసుపత్రిలో చేర్చారు. పరీక్షలన్నీ చేసారు. వ్యాధిని నిర్ధారించ లేకపోయారు. బిడ్డను ఇంటికి పంపివేసినారు. బిడ్డను ఇంటికి తెచ్చినా వైద్యుడేడి? వైద్యం ఏది? షిరిడీలో ఉన్న ప్రముఖ డాక్టర్ గోండ్కరుకు



ఆధ్యాత్మికం



చూపించారు. సాయిబాబా ఇచ్ఛపైనే ఆ బిడ్డ బ్రతికి బట్ట కట్టేది అని చెప్పాడు ఆ డాక్టరు. అది మే నెల. ఇక వైద్యులకే వైద్యుడైన సాయి సన్నిధి ద్వారామాయికి వెళ్ళారు. బాబా ఆసీనుడైన బండ వద్ద బిడ్డనుంచి, ధునికి ఎదురుగా గల సాయి ఫొటోను ప్రార్థించసాగారు. కన్నీటికి దైవం కరుగుతాడో లేదో తెలియదు గాని సాయి కరిగిపోయాడు. వారు సాయిని ప్రార్థించి బిడ్డ వద్దకు వెళ్ళారు. ఆ బిడ్డ అక్కడ లేదు. వారు గాబరాపడ్డారు. చుట్టూ చూడగా అక్కడికి దగ్గరలోనే ఇతర చిన్న పిల్లలతో ఆడుకుంటోంది వారి పసి బిడ్డ. ఆ తల్లిదండ్రుల కృతజ్ఞతా పూర్వక ఆనంద భాష్పాలు సాయినాథుని పాదయుగళిని కడిగివేస్తాయని అనిపించింది చూచు వారలకు !

**- యం.పి.సాయినాథ్**




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot No. 12213A, Industrial Estate, JedcherlaMandal, Mahaboobnagar-509301 Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. RNI No. APTE/2002/09201